ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 279 పేజీలు: 12 వెల: 6.50

అమెరికా 'సెకండ్ లేడీ' తెలుగింటి ఆడపడుచు

సెనెట్‌కు తొలిసారి ట్రాన్స్‌జెండర్ ఎన్నిక 9

## ట్రంప్. 2.0



2

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయభేరి!

మళ్లీ శ్వేతసౌధంలోకి అడుగిడుతున్న ట్రంప్

ఆయనకు మేజిక్ ఫిగర్ 270 దాటిన ఎలక్టోరల్ ఓట్లు

224 మాత్రమే సాధించిన కమలా హ్యారిస్

స్వింగ్‌స్టేట్లలో రిపబ్లికన్ పార్టీకే ఆధిక్యత

మరో 30 ఓట్లు కూడా ట్రంప్‌కే వచ్చే అవకాశం

**ట్రంప్‌కు..**
టెక్సాస్ - 40, ఫ్లోరిడా - 30, పెన్సిల్వేనియా - 19, ఒహాయో - 17, నార్త్ కరోలినా - 16, జార్జియా - 16, టెన్నిసి - 11, ఇండియానా - 11, విస్కాన్సిన్ - 10, మిస్సోరి - 10, అలబామా - 9, సౌత్ కరోనినా - 9, కెంటకి - 8, ఒక్లహామా - 7, అర్కాన్సాస్ - 6, అయోలా - 6, కన్సాస్ 6, మిసిసిపి -6, యుటా - 6, వెస్ట్‌వర్జీనియా - 4, మోంటానా - 4, ఐడహో - 4, నార్త్ డకోటా - 3, సౌత్ డకోటా - 3

**హ్యారిస్‌కు..**
కాలిఫోర్నియా - 54, న్యూయార్క్ - 28, ఇల్లినాయిస్ - 19, న్యూజెర్సీ -14, వర్జీనియా - 13, వాషింగ్టన్ - 12, మసాచుసెట్స్ - 11, మేరీలాండ్ - 10, కొలరాడో - 10, మిన్నెసోటా - 10, ఒరెగాన్ - 8, కనెక్టికట్ - 7, న్యూమెక్సికో - 5, హవాయి - 4, న్యూహ్యాంప్‌షైర్ - 4, రోజ్‌ఐలాండ్ - 4, డెలవేర్ - 3, అరిజోనా - 11, మిషిగన్ - 15

## 'పిఎం విద్యాలక్ష్మి'కి కేంద్ర కేబినెట్ ఆమోదం

### వివరాలు వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, నవంబరు 6:** విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

పిఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిస్తూ ఎఫ్‌సిఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు కేబి నెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా యేటా 22 లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. రూ.8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపచేయనున్నారు. రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3 శాతం వడ్డీరాయితీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్దిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పిఎం విద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

# కొత్త 'ల్యాండ్ గ్రాబింగ్'చట్టం అమలు


### కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

### జిఎస్టీ చట్ట సవరణ, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ఆమోదం

### సిఆర్‌డిఎ పరిధి అదనంగా 8,352 చ.కిమీ విస్తరణ

### పిఠాపురం, కుప్పం ప్రాంతాల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు

### జ్యుడీషియల్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61కి పెంపు



**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం కచ్చితంగా ప్రజాభ్యున్నతిని దృష్టిలో ఉంచుకునే తీసుకుంటామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ప్రభుత్వంలో అప్పటి అధికార పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులకుపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. ల్యాండ్ గ్రాంబింగ్ చట్టాన్ని నూతనంగా అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఎపి జిఎస్టీ 2004 చట్ట సవరణ, 2014-18 మధ్య నీరుచెట్టు, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఆ దిశలో మంత్రి మండలి సమావేశంలో కీలకంగా నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఉదయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్యారంగం తదితర అంశాలపై సమావేశం చర్చించింది,ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10 అజెండా అంశాలు ఆధారంగా మంత్రి వర్గంలో చర్చ సాగింది. సమావేశంలో ప్రతిపాదిత అంశాలన్నింటికి ఏకగ్రీవ ఆమోదం లభించింది. పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి శాఖలో పనులకు బిల్లులు చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. 2014-15 నుంచి 2018-19 సంవత్సరాల మధ్య పూర్తయిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పనుల బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎపి లాండ్ గ్రాబింగ్ ప్రొటెక్షన్ బిల్లు 2024లో కొత్త ముసాయిదా బిల్‌ను ప్రవేశపెట్టడం కేబినెట్ ఆమోదించింది.ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982బిల్లు ప్రతిపాదనపై కేబినేట్ కీలకంగా చర్చించింది.దీనిపై సమగ్రంగా ఆలోచన చేసిన తరువాత నూతన ల్యాండ్ గ్రాబియింగ్ చట్టాన్ని తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ అక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయినట్లు ప్రభుత్వం గుర్తించింది, ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల్లో భూ అక్రమణలకు సంబంధించినవే ఎక్కువ ఉన్నాయని సిఎం చంద్రబాబు నాయుడు సమావేశంలో ప్రస్తావించారు. ఆ స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది,కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిభిషన్ బిల్లు-2024 తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం ముసాయిదాను రూపొందించింది. మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి ఆమోదించింది. ఎపి పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1984 సవరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. జ్యూడిషియల్ ఆఫీసర్లు రిటైర్మెంట్ వయసు 60 నుండి 61 సంవత్సరాలకు పెంచేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ఈ సవరణ 2024 నవంబరు 1నుండి అమలులోకి రానుంది, ఎపి గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లు 2024కు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎపి ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్2024 కేబినెట్ ఆమోదించిన మరో కీలక నిర్ణయాన్ని మంత్రి మండలి తీసుకుంది. దీనిలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024 కూడా ఆమోదం ఇచ్చారు. కుప్పం, పిఠాపురం ప్రాంతాల్లో ఏరియా డెవలప్మెంట్ అథారిటీలను ఏర్పాటుచేసేందుకు కేబినెట్ ఆమోదించింది. కుప్పం డెవలప్మెంట్ అథారిటీ నాలుగు మండలాలను, ఒకమున్సిపాలిటీని కవర్ >>2

## డ్రోన్ పాలసీకి మంత్రి మండలి ఆమోదం

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో డ్రోన్ పాలసీకి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఆ వెంటనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. రూ.1000 కోట్లు పెటుబడుల సాధనే లక్ష్యంగా ఈ పాలసీ రూపొందించబడింది. మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంస్థ ఐదేళ్లలో చేపట్టాల్సిన లక్ష్యాలతో రూపొందించిన డ్రోన్ పాలసీ 2024-2029 ముసాయిదా పాలసీపై ఆయన పలు అంశాలను వివరించారు.

రాష్ట్రపెట్టుబడులు, మౌలిక సుదాపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్‌లు ఈ పాలసీ గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రం రూపొందిస్తున్న డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీగాఉండాలని సూచించారు దేశంలో డ్రోన్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ కేంద్రంగా ఉండేలా చూడాలన్నారు. డ్రోన్ తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే సంస్థలకు మంచి ప్రోత్సహకాలు ఇచ్చి ఈ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని చెప్పారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లును డ్రోన్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి >>2

# అమిత్‌షాతో పవన్ భేటీ



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న డిప్యూటీ సిఎం పవన్

### రాష్ట్రంలోని తాజా పరిస్థితిపై చర్చలు

### సున్నిత అంశాలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయాలని డిప్యూటీ సిఎంకు అమిత్‌షా సూచించినట్లు సమాచారం

### మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారానికి రావాలని కోరిన అమిత్‌షా

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం పవన్ విజయవాడ (గన్నవరం) విమానాశ్రయం నుంచి ప్రత్యేక ఫ్లైయిట్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.అనంతరం ఆయన ముందుగా తీసుకున్న అప్పాయింట్‌మెంట్‌ను అనుసరించి కేంద్రమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.ఈ సమావేశంలో పవన్ కేంద్రమంత్రి అమిత్ షాతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, సహకార శాఖ నుంచి నిధుల కేటాయింపుపైతో మాట్లాడినట్లు సమాచారం.కీలకంగా అమరావతికి, పోలవరానికి నిధుల కేటాయింపు ధన్యవాదాలు తెలిపి, వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలని కోరినట్లు చెబుతున్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల అంశాలు,సామాజిక మాధ్యమాల్లో అనుచిత రాతలు వంటి అంశాల్లో చట్టాల సాకుతో పోలీసులు వారిపై స్పందించని తీరును వివరించినట్లు చెబుతున్నారు.కేంద్రం బాలికలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలపై కఠినమైన చట్టాలు తీసుకుని రావాలని కోరినట్లు తెలిపారు. >>2

## మెగా డిఎస్సీ ప్రకటన వాయిదా

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటన వాయిదా పడింది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం బుధవారం నోటిఫికేషన్స్ ఇవ్వాల్సి ఉంది.అయితే ఈ నోటిఫికేషన్‌ను ఈ రోజు విడుదల కాలేదు. అనివార్యకారణాలతో అధికారులు ఈ ప్రకటనను వాయిదా వేసారు.

మరో నాలుగైదు రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను విడుదల చేసారు.ఈ ఫలితాలు విడుదల సందర్భంలో విద్యామంత్రి నారా లోకేష్ త్వరలోనే డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. 16,423 వరకు ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా నిర్వహిస్తామని సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే వెల్లడిచేసారు.



నూతన టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడుకి స్వామివారి చిత్రపటం బహుకరిస్తున్న ఆలయ అధికారులు

## భక్తులకు చేసే సేవ పూర్వజన్మ సుకృతం

### టిటిడి కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు

### బాధ్యతల స్వీకరణ అనంతరం తిరుమలేశుని దర్శనం

**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నప్పటినుండే కాలినడకన తిరుమలకు వచ్చి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేవాడినని, ఇప్పుడు లక్షలాదిమంది భక్తులకు సేవచేసుకునే అరుదైన అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతమని టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్)అన్నారు. భక్తులకుసేవచేసేందుకు మీడియాతో సహా >>2

## నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** నెల రోజుల్లో పోలీసు వ్యవస్థను గాడిన పెడదామని సిఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైకాంగ్రెస్ పార్టీ చేస్తున్న సోషల్ మీడియా ప్రచారంపైన సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రభుత్వాన్ని కించపరిచే పోస్టులపై ఉదాసీనత తగదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మొదటిగా ప్రస్తావించినట్లు తెలిసింది. అసభ్య, అవాస్తవ పోస్టులపై ఫిర్యాదులు వస్తున్నా, కొందరు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పవన్‌కల్యాణ్ అన్నట్లు సమాచారం. అంతే కాకుండా సామాజిక మాధ్యమాల్లో తమ కుటుంబసభ్యులపైన చేస్తున్న అసభ్యకర పోస్టింగ్‌లు తట్టుకోలేని పరిస్థితి అన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు స్పందిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.

జగన్ ప్రభుత్వంలో క్రియాశీలంగా వ్యవహరించిన కొందరు అధికారులే ఇప్పుడు కీలక పదవుల్లో ఉన్నారనే అంశం చర్చకు వచ్చింది, అందువలనే తాను ఈ విషయంపై స్పందించవలసి వచ్చిందని పవన్ కల్యాణ్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు. గత ప్రభుత్వం నుంచే పోలీసులు ఇలా తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత సైతం పోలీసు ఉన్నతాధికారుల వైఖరిని తప్పుబట్టారు. ఈ వ్యవహారంలో కీలకంగా >>2

## కుటుంబంలో భిన్నాభిప్రాయాలు సహజమే: వైఎస్ విజయమ్మ

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ పూర్వపు గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ మరో పర్యాయం తమ కుటుంబ వివాదాలపై స్పందించారు.కుటుంబాల్లో ఇటువంటి సమస్యలు సహజమేనని ఆమె స్పందించారు. కుటుంబంలో భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. అయితే ఆ తల్లికి కుమారుడు కాకుండా పోతాడా? కొడుక్కి అమ్మ కాకుండా పోతుందా? ఓ అన్నకు చెల్లి కాకుండా పోతుందా? చెల్లికి అన్న కాకుండా పోతాడా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. మంగళవారం ఆమె ఈ మేరకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

మా పిల్లల్ని చాలా సంస్కారవంతంగా పెంచాం. మమ్మల్ని అడ్డం పెట్టుకుని రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతగా దిగజారతారా? మా కుటుంబంపై సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారం బాధ కలిగిస్తోంది. రెండేళ్ల క్రితం జరిగిన నా కారు ప్రమాదానికి నా కుమారుడు >>2



ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో బుధవారం లిబరల్ పార్టీ నేత పీటర్ డట్టాన్‌తో చర్చలు జరుపుతున్న విదేశాంగ మంత్రి జయశంకర్

# అమిత్‌షాతో పవన్ భేటీ

>> ఎపిలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగ్‌లపై పవన్ కల్యాణ్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర స్థాయిలో ఓ పరిష్కారం ఉండాలని పవన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా దాదాపు ప్రజా సమస్యలపై ఒక చిత్తశుద్ధి కలిగిన పవన్ స్పందిస్తున్న తీరుపై అమిత్‌షా డిప్యూటీ సిఎం పవన్‌కు పలు సూచనలు చేసినట్లు సమాచారం. పవన్ కొన్ని సున్నిత అంశాలను అంతర్గత సమావేశాలకే పరిమితం చేయాలని, దీని వలన ప్రభుత్వ చిత్తశుద్ధిపై విపక్షాలు వ్యతిరేకంగా ప్రచారాస్త్రాలు సంధించే అవకాశాలున్నాయని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఇదే సందర్భంగా మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారానికి పవన్ రావాల్సిందిగా అమిత్‌షా ఆహ్వానించినట్లు సమాచారం. మహారాష్ట్రాల్లో పవన్ కల్యాణ్‌కు మంచి ఫాలోయింగ్ ఉంది. దీనికి తోడు తెలుగువారు అధికంగా ఉండే మహారాష్ట్ర ప్రాంతాల్లో పవన్‌ను ఎన్డీఏ కూటమికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేయాలని అమిత్‌షా పవన్‌ను ఆహ్వానించారు. పుణే, షోలాపూర్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో పవన్ ఎన్నికల ప్రచారం చేయాలని అమిత్‌షా పవన్‌ను కోరినట్లు చెబుతున్నారు. పవన్ కల్యాణ్‌కు అందుకు అంగీకరించారంటున్నారు. ఎపి లో జలజీవన్ మిషన్ అమలు, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీతో సహా పలు అంశాలను పవన్ అమిత్‌షాతో ప్రస్తావించారంటున్నారు. అమిత్‌ను కలుసుకున్న వెంటనే పవన్ ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి, చిరు సత్కారం చేసారు. జ్ఞాపికను అందించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ పాలనావ్యవహారాలు, నిధుల కేటాయింపు అంశాలపై చర్చించేందుకు అమిత్‌షాను ఢిల్లీ వెళ్లి కలుసుకోవడం ఇదే మొదటి సారి అంటున్నారు.



బుధవారం నాగ్‌పూర్‌లోని దీక్షా భూమిని సందర్శించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# ట్రంప్.. 2.0

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయభేరి

**వాషింగ్టన్ నవంబర్ 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనవిజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మేజిక్ ఫిగర్ (270)ని దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో జయకేతనం ఎగురవేశారు. దీనితో దేశమంతా రిపబ్లికన్ల సంబరాలు మొదలయ్యాయి. హోరాహోరీగా సాగిన ఉత్కంఠపోరులో ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ గట్టి పోటీ ఇచ్చినా, కొద్ది తేడాతో వెనుకబడ్డారు. గెలుపుకు కారణమయ్యే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌కు గణనీయంగా ఓట్లు రావడంతో ఆయన విజయపథంవైపు దూసుకుపోయారు. తుది ఫలితాలు తెలియడానికి మరికొంత వ్యవధి అవసరమైనా, ఎలక్టోరల్ కాలేజి ఓట్ల ప్రకారం ట్రంప్‌కే భారీ మెజారిటీ లభించినట్లయింది. కీలకమైన ఏడు స్వింగ్ స్టేట్స్‌లో నాలుగింటిని ట్రంప్ కైవసం చేసుకోగా, మూడుచోట్ల హ్యారిస్‌కు ఆధిక్యత లభించింది. ప్రపంచ ప్రజలందరు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్లు విజయఢంకా మోగించడంతో ట్రంప్ రెండో పర్యాయం అధికారపీఠం అధిరోహించనున్నారు. తనకు మెజారిటీ రానున్నదని తెలియగానే అమెరికా స్వర్ణయుగంలోకి ప్రవేశించబోతున్న దని ట్రంప్ వ్యాఖ్యానించడం విశేషం. ఇప్పటికి 277 ఎలక్టోరల్ ఓట్లు దక్కించుకున్న ట్రంప్‌కు మరో 30 ఓట్లు లభించే అవకాశాలున్నాయి. రిపబ్లికన్ పార్టీ 315 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకొంటుందని డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ధీమా వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష పీఠం దక్కించుకొనేందుకు కీలక స్వింగ్ స్టేట్స్‌లో జార్జియా, నార్త్‌కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఇప్పటికే ట్రంప్ ఖాతాలో పడ్డాయి. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అయిన కమలాహారిస్ 224 ఓట్లు మాత్రమే సాధించగలిగారు. కాలిఫోర్నియా, ఒరెగాన్, వాషింగ్టన్, న్యూమెక్సికో, వర్జీనియా, న్యూజెర్సీ తదితర రాష్ట్రాలలో ఆమె ఆధిక్యత సాధించారు.

సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలాహారిస్ వెనుకంజలో ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమొక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలాహారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరోవైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిరు. ఈ విషయాన్ని ఎపి ఓట్‌కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తరఅమెరికాలో అక్రమవలసదారులు పెద్దసమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే వారికి మరణదండన విధిస్తారు. మాడిసన్ స్క్వేర్ గార్డెన్ ర్యాలీలో కూడా ఇదే హామీ ఇచ్చారు. అక్రమ వలసల నిరోధంపైనే రిపబ్లికన్లు ఏకంగా 243 మిలియన్ డాలర్లు వెచ్చించారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయ పడ్డారంటే పరిస్థితి అర్థమవుతుంది. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌కు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలాకాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమొక్రాట్ల విధానాలను హేళనచేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీలకారణంగా తాము అవస్థలుపడ్డామని చాలామంది ఓటర్లు వెల్లడించారు.

తెలంగాణలో ప్రారంభమైన

# సమగ్ర కుటుంబ సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు6:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికివెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లుఅతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని తెలుపుతూ సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేస్తున్నారు. 87 వేల 900 మంది సిబ్బంది సమగ్ర ఇంటింటికి సర్వేలో పాల్గొంటు న్నారు. తొలుత కుటుంబాల గుర్తింపు పూర్తైన తర్వాత ఈనెల 9 నుంచి 75 ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరిస్తారు.

కుటుంబాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులవివరాలను నమోదు చేస్తారు. ప్రధాన ప్రశ్నలు 56, ఉప ప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేస్తారు. ఏంచదువుకున్నారు? ఏం ఉద్యోగం చేస్తున్నారు? ఎంత సంపాదిస్తున్నారు? మీ కులంఏంటీ? తదితరమైనప్రశ్నలు ఉంటాయి. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి మొబైల్ నంబరు సేకరిస్తారు. కులంతో పాటు ఆ కులాన్ని ఇతర పేర్లతో పిలిస్తే వాటిని కూడా రాసుకుం టారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, చదివిన మాధ్యమం, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం తెలుసుకుంటారు. కుటుంబానికి ఉన్న భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తుల వివరాలు సేకరిస్తారు. ఈ నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రబీ సాగుకు రైతులు సిద్ధం

# జోరుగా వరినాట్లు

## మరోవైపు గంగ నిండా నీరు, మళ్లీ మొదలైన వర్షం

**తొట్టంబేడు, నవంబరు 6 ప్రభాతవార్త:** మండలంలో అన్నదాతలు రబీ సాగుకు సిద్ధమవుతున్నారు. తూర్పుమండలాల్లో ప్రధాన కేంద్రాలుగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోనే వరి పంటను సాగుచేస్తారు. గత ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు బాగానే సాగువచ్చినా గిట్టుబాటు ధర మాత్రం అంతంత మాత్రమే. ప్రస్తుతం రబీ సీజన్ గతనెల అక్టోబర్ 5 నుంచి ప్రారంభమైంది. మండలంలో వరి పంట 4425 హెక్టార్లులో ప్రస్తుతం 600 హెక్టార్లలో సాగుచేయగా, వేరుశనగ 81 హెక్టార్లుగా ఉంది. అయితే వేరుశనగ పంట మాత్రం బోనుపల్లి, చిట్టత్తూరు, కొన్ని ప్రాంతాల్లోనే సాగుచేస్తారు. ఇక మండలంలో మొత్తం అన్ని పంటలు కలిపి 4653 హెక్టార్లలోసాగుచేస్తున్నారని వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి తెలిపారు. ప్రస్తుతం కెఎన్ఎం 1638, బిపిటి 5204, ఆర్ఎన్ఆర్‌లు 15408 రకాలు పండించాలని కోరగా, వేరుశనగ పట మాత్రం ట్యాగ్ 25 విత్తనాలు మాత్రమే సాగుచేస్తారు. గత ఖరీఫ్‌లో అన్నదాతలు 1010, 1770 హెక్టార్లలో పండించగా ధరలు మాత్రం బాగానే వచ్చాయని పెట్టుబడులు ఎక్కువవుతుండగా తొట్టంబేడు మండలంలో సాధారణ వర్షపాతం 264.6 మి.మీ కాగా నవంబరు 5వతేదీ వరకు 7.1మి.మీ పడింది. ఈఏడాది సాధారణ వర్షపాతం కంటే మొత్తం 661.3 మి.మీ వర్షపాతం నమోదైంది. అన్నదాతలు సేంద్రీయ వ్యవసాయం చేస్తేనే బాగుంటుందని ఏవైనా అనుమానాలు ఉంటే వ్యవసాయశాఖ కార్యాలయంలో తెలుసుకోవచ్చని ఎఓ వివరించారు.

**గంగ కాలువ నిండా నీరు..**

గంగ కాలువ నిండా నీరు ప్రవహిస్తోంది. మండలంలో మొత్తం 104 చెరువులు ఉండగా వీటిలో 93 మైనర్ చెరువులు, 11 మీడియం చెరువులు ఉన్నాయి. 32 చెరువులు తెలుగుగంగ కాలువ పరిధిలోఉన్నాయి. ఈ చెరువుల కింద సుమారు 6వేల ఎకరాలు సాగునీరు అందుతోంది. ఇక చెరువులకుకూడా గంగకాలువగేట్లద్వారా అన్నదాతలు నింపుకుంటున్నారు. ప్రస్తుతం కార్తీక మాసంకావడంలో ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉంది. దీంతో గంగ కాలువలో నీరు తగ్గిస్తే చెరువులు తెగకుండా ఉంటాయి. చెరువుల కింద మొత్తం 9,100 ఎకరాలకు సాగు నీరు అందుతోంది. ఇవి కాకుండా పెద్దకన్నలి, చియ్యవరం, రాంబట్లపల్లి, చేమూరు, మల్లిగుంట, మామిడిగుంట చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు ఇక ఎంఎల్‌ఏ బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాలతో గంగ కాలువ 6వ బ్రాంచి కెనాల్ ద్వారా కొండ్రాజుపల్లి చెరువుకు నీరందిస్తున్నారు.

# గాడిన పెడదాం

>> స్పందించాలని సిఎం చంద్రబాబును కోరారు. మరి కొంత మంది మంత్రులుసైతం సామాజిక మాధ్యమాలో పోస్టింగ్‌గురించి సిఎం వివరించారు. ఈసమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెలరోజుల్లో వ్యవస్థను గాడిన పెడదామని సిఎంస్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులకు ఇకపై ఉపేక్షించేది లేదన్నారు.

# సహజమే

>> జగన్‌కు ముడిపెడుతున్నారు. షర్మిల నా కూతురే కాదంటున్నారు. నా మనవల దగ్గరకు వెళితే అదోకథ. ఇంతగా వ్యక్తిత్వహననానికి పాల్పడతారా? అని విజయమ్మ పేర్కొన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలను మానుకోవాలని కోరారు.

# పూర్వజన్మ సుకృతం

>> ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని ఆయన కోరారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు సేవచేసుకునే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. సామాన్యభక్తులకు దర్శనం మరింత సౌలభ్యంగా కల్పించేలా, రానున్న రోజుల్లో ఏలాంటి కార్యాచరణ అమలుచేస్తే బావుంటుందనే ఆలోచన చేస్తామన్నారు. స్వామివారి వైభవాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిపోయేలా ఆధ్యాత్మిక వెలుగులు నింపుతామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి 54వ ఛైర్మన్‌గా నియమితులైన బిఆర్‌నాయుడు బుధవారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుమలకు వచ్చారు.

తొలుత క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ వరాహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి ఆలయ మహా ద్వారం వద్దకు వచ్చారు. ఇక్కడ టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఛైర్మన్ ఆనందనిలయంలోనికి వెళ్లారు. అక్కడ శ్రీవేంకటేశ్వరస్వామిమూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్ శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహుకరించారు. 2025 నూతన సంవత్సరం క్యాలండర్, డైరీలను అందించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుమలలో గతనెలలో జరిగిన దేవదేవుని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించి భక్తుల నుండి అభినందనలు అందుకున్న టిటిడి అధికారులను ప్రత్యేకంగా నూతన ఛైర్మన్ నాయుడు అభినందించారు.

# మంత్రి మండలి ఆమోదం

>> తగిన పరిశ్రమలు నెలకొల్పడానికి అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల రంగంలో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేలా పాలసీలో విధాన రూపకల్పనలుండాలన్నారు. డ్రోన్ తయారీ సేవల రంగానికి సంబంధించి ఎపిలో ఒక మంచి వాతావరణం ఉండేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వీలైనన్ని చోట్ల వీలైనంత మేర డ్రోన్ సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో డ్రోన్లు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై ఆయా శాఖల్లో అవగాహన కల్పించాలని తద్వారా ఆ శాఖలు కూడా డ్రోన్ల వినియోగాన్ని పెంచుకోవడానికి దోహదపడాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ల రంగానికి సంబంధించి రీసెర్చి అండ్ డెవలప్‌మెంటు పరంగా కూడా ఏపీలో తగిన అనుకూల వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు. ఒక మంచి అనుకూల వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా డ్రోన్ తయారీ పరిశ్రమలన్నీ కూడా ఎపి వైపు చూసేలా చేయొచ్చునని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దేశంలోనే డ్రోన్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చేయాలని ఆ దిశగా కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. డ్రోన్ పాలసీ 2024-29 వరకు అమలులో ఉండే విధంగా రూపొందించబడింది. ఈ రంగంలో 40వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఎపి ఉంటుంది. డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లు ఉంటుంది. 25వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తారు. రాష్ట్రంలో 20రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసారు

# చట్టం అమలు

>> చేస్తూ స్థాపించబడింది. సిఆర్డీఎ పరిధి విస్తరణను మంత్రి మండలి చేసింది. సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలో మీటర్లు విస్తీర్ణం, పల్నాడు జిల్లాలకు చెందిన 92 గ్రామాలు, బాపట్ల జిల్లా 62 గ్రామాలను తిరిగి సిఆర్డీఎ పరిధిలోకి చేర్చేలా కేబినెట్ నిర్ణయించింది. మంత్రి మండలి తాజా నిర్ణయంతో సిఆర్డీఎ (క్రీడా) పరిధి అదనంగా 8,352 చదరపు కిలో మీటర్లుకు పెంచినట్లు అయింది. సిఆర్డీఎ పరిధిలో పల్నాడు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి 154 గ్రామాలు కలుస్తాయి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ను విద్యార్థుల కళాశాల బ్యాంకు అకౌంట్లో నేరుగా జమ చేయాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయడం సాధ్యం అవుతుంది. 2024 జూన్ 24 నుండి అక్టోబరు 23 వరకు తీసుకున్న మంత్రివర్గ నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులపై కేబినెట్‌లో చర్చ జరి గింది. మంత్రి మండలిలో చర్చించిన ప్రతి అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుంటున్నామన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 06/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 698179
2nd Prize Rs.7000/- 45831
3rd Prize Rs.3500/-
05160 08344 14603 15007 32800
55294 65207 69453 80991 96929
4th Prize Rs.200/-
0577 0831 1310 2851 6233
6950 6961 7180 7252 8149
5th Prize Rs.100/-
0055 0445 2064 2463 3060
4017 4232 5629 6625 6644
6th Prize Rs.50/-
0035 1435 2599 5297 7189 8565
0135 1486 2647 5352 7290 8575
0151 1646 2650 5402 7577 8611
0228 1678 2658 5407 7662 8658
0336 1684 2662 5574 7728 8903
0488 1735 2771 5579 7735 8990
0600 1758 2943 5632 7845 9050
0813 1762 3279 5663 7892 9056
0848 2001 3554 6076 7900 9104
0907 2138 3902 6116 8014 9309
0929 2142 3909 6382 8113 9487
0936 2177 3993 6456 8194 9515
0945 2292 4082 6711 8301 9588
0971 2324 4293 6829 8316 9922
1068 2439 4437 6953 8336 9953
1169 2477 4771 7008 8391
1363 2597 5100 7113 8558

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 474360
2nd Prize Rs.7000/- 01238
3rd Prize Rs.3500/-
14458 16263 18885 24088 41590
44714 47591 73918 86435 91363
4th Prize Rs.200/-
0993 2838 3069 4888 6708
7991 8460 9143 9544 9651
5th Prize Rs.100/-
3265 3280 3700 3807 4506
5500 6123 6482 6538 8633
6th Prize Rs.50/-
0088 1984 3854 5914 8116 9236
0325 2078 3892 5983 8178 9245
0349 2096 3895 6099 8263 9278
0403 2176 3931 6108 8314 9311
0492 2241 4136 6206 8358 9324
0583 2420 4179 6310 8373 9327
0635 2431 4216 6360 8374 9355
0743 2529 4286 6504 8435 9360
0751 2563 4717 6621 8437 9408
0845 2819 4910 6728 8445 9464
0849 2832 5031 7044 8499 9472
0899 2961 5068 7054 8518 9525
0967 2974 5326 7171 8581 9536
1008 2985 5332 7246 8691 9711
1079 3031 5804 7492 8797 9732
1408 3535 5843 7497 9043
1648 3566 5899 8099 9110

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 051869
2nd Prize Rs.7000/- 85250
3rd Prize Rs.3500/-
00146 01956 16824 16826 28246
45335 46251 67988 83094 98476
4th Prize Rs.200/-
2447 2803 2963 3146 3440
4157 4259 4671 5369 8216
5th Prize Rs.100/-
3046 3503 4096 4387 4951
5064 5403 6779 6937 9682
6th Prize Rs.50/-
0007 1721 3383 4507 7104 8749
0030 1748 3502 4518 7513 8833
0121 1826 3505 4763 7773 8887
0160 1899 3567 4796 7825 8900
0261 1926 3585 4850 8002 9016
0467 2087 3587 5150 8060 9148
0556 2147 3597 5331 8121 9247
0634 2368 3835 5370 8175 9293
0658 2539 3862 5526 8181 9302
0717 2600 3914 5821 8222 9594
0906 2733 3943 6089 8235 9662
0913 2777 3967 6247 8313 9694
0970 2960 4050 6308 8595 9836
0996 2994 4088 6435 8602 9924
0997 3022 4114 6474 8604 9975
1275 3079 4155 6734 8722
1492 3175 4389 7081 8747

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 574497
2nd Prize Rs.7000/- 16436
3rd Prize Rs.3500/-
15608 16970 23537 24650 33569
40000 70954 83731 84646 98174
4th Prize Rs.200/-
1295 2039 2275 2501 2649
3905 4506 6923 7851 9785
5th Prize Rs.100/-
1265 2828 2992 3501 4611
6536 7453 8790 9357 9678
6th Prize Rs.50/-
0004 1540 3659 5401 7154 8627
0097 1583 3715 5410 7215 8845
0129 1752 3792 5735 7380 8938
0189 1935 4062 5874 7428 9020
0437 2019 4234 5881 7467 9051
0581 2031 4264 6024 7515 9103
0602 2273 4275 6333 7549 9208
0621 2540 4288 6338 7567 9217
0671 2626 4355 6388 7681 9409
0870 2683 4789 6427 7721 9413
0974 2821 4810 6770 7731 9424
1029 2892 4893 6796 7787 9518
1069 2893 4930 6949 7912 9609
1239 2939 5090 6971 8029 9741
1267 2976 5265 7079 8064 9866
1276 3028 5309 7098 8429
1509 3425 5310 7119 8570

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 826430
2nd Prize Rs.7000/- 98364
3rd Prize Rs.3500/-
00414 08018 21376 22374 39350
70167 70540 72216 87120 88269
4th Prize Rs.200/-
0470 0522 0733 1263 2449
6016 6193 7678 7730 9163
5th Prize Rs.100/-
2039 3058 4050 4778 5741
6195 7283 8010 8133 9142
6th Prize Rs.50/-
0027 1415 3213 5013 6860 8517
0028 1426 3250 5203 7025 8619
0177 1474 3280 5515 7039 8651
0318 1593 3699 5530 7116 8730
0382 1730 3707 5581 7151 8806
0494 1758 3876 5730 7181 8857
0712 1907 4026 5782 7185 8880
0739 1995 4048 5822 7448 9171
0960 1997 4087 5844 7480 9202
0971 2018 4101 6319 7636 9561
1054 2045 4116 6320 7810 9569
1116 2208 4125 6397 7970 9794
1178 2282 4188 6436 8121 9893
1233 2349 4189 6439 8152 9926
1256 2437 4463 6495 8163 9991
1299 2852 4470 6521 8283
1312 3017 4645 6848 8307

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 276676
2nd Prize Rs.7000/- 32413
3rd Prize Rs.3500/-
13920 22251 24775 37115 43170
43356 52830 56031 58056 86344
4th Prize Rs.200/-
0011 1699 1911 3004 3371
3672 5966 6028 7302 8004
5th Prize Rs.100/-
0626 0758 1563 2275 2652
2914 2953 7829 8248 9049
6th Prize Rs.50/-
0173 1997 3972 5419 6915 8494
0259 2038 4238 5427 7012 8729
0474 2080 4337 5492 7029 8842
0547 2129 4410 5894 7042 8911
0584 2223 4508 6116 7350 9155
0591 2283 4546 6246 7497 9353
0666 2402 4638 6248 7581 9531
0828 2528 4657 6327 7617 9581
0870 2944 4694 6357 7668 9603
0910 3000 4797 6407 7708 9734
1032 3111 4820 6451 7720 9754
1520 3646 4973 6498 7724 9883
1539 3652 5053 6579 8028 9931
1590 3711 5060 6798 8224 9981
1727 3869 5247 6815 8286 9992
1853 3890 5301 6873 8350
1885 3927 5331 6908 8377

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 976352
2nd Prize Rs.7000/- 21598
3rd Prize Rs.3500/-
05353 13466 33499 34914 40028
50849 66959 71474 74936 99862
4th Prize Rs.200/-
3807 4066 4373 5377 6103
6872 7036 7220 8580 8788
5th Prize Rs.100/-
1385 3538 4603 6762 7334
7338 7468 8180 8246 8837
6th Prize Rs.50/-
0022 1395 4040 5891 7467 8821
0138 1464 4327 6005 7757 9003
0168 1540 4386 6045 7798 9064
0228 1902 4450 6055 7899 9174
0384 1949 4478 6192 7915 9207
0564 1995 4506 6395 7923 9331
0565 2068 4706 6464 8070 9351
0646 2171 4847 6519 8081 9527
0650 2263 5100 6564 8138 9689
0678 2267 5230 6759 8147 9733
0733 2379 5258 6805 8225 9737
0898 2698 5344 6903 8302 9752
0920 2764 5389 6926 8392 9792
0924 3355 5465 7248 8467 9889
1028 3415 5480 7332 8514 9970
1235 3439 5555 7367 8703
1257 3500 5736 7416 8754

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 197849
2nd Prize Rs.7000/- 81895
3rd Prize Rs.3500/-
15061 17807 22596 24949 31932
40809 59283 69261 78694 95496
4th Prize Rs.200/-
0344 1236 1688 1725 4893
5440 5630 7103 9191 9547
5th Prize Rs.100/-
0520 2930 5308 5513 5751
5754 6975 9589 9713 9966
6th Prize Rs.50/-
0175 1574 3353 5262 7037 8543
0260 1680 3381 5488 7118 8621
0284 2184 3474 5557 7281 8742
0433 2420 3540 5578 7495 8835
0447 2430 3666 5589 7593 9018
0564 2510 3739 5744 7711 9069
0648 2722 3878 5829 7737 9107
0835 2772 3995 5915 7840 9113
0904 2875 4159 6062 7908 9148
0956 2922 4164 6192 7955 9316
0980 3053 4253 6239 7973 9520
1078 3082 4385 6268 8065 9734
1156 3157 4596 6411 8231 9751
1168 3175 4838 6449 8239 9786
1299 3206 4941 6623 8249 9958
1375 3273 5103 6747 8425
1404 3297 5214 6751 8516

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 345638
2nd Prize Rs.7000/- 67997
3rd Prize Rs.3500/-
00147 05103 30453 55928 57781
60008 83880 85218 96600 98907
4th Prize Rs.200/-
0641 0727 3900 4190 4580
5510 6149 6418 8053 8358
5th Prize Rs.100/-
0150 1729 2249 2900 3384
3705 5627 5730 5854 5941
6th Prize Rs.50/-
0030 1483 3403 4897 6819 7878
0039 1585 3449 5021 6880 8324
0168 1698 3528 5127 6905 8758
0420 1726 3736 5240 6979 8809
0582 1852 3967 5272 7021 8899
0611 1930 3968 5438 7068 8918
0649 2107 4017 5494 7107 9159
0700 2129 4018 5529 7130 9232
0718 2164 4436 5681 7222 9312
0836 2367 4491 5697 7226 9497
0842 2492 4513 5954 7443 9516
0894 2717 4527 6014 7472 9674
0982 2797 4537 6108 7674 9905
1313 2827 4592 6318 7716 9916
1335 2955 4631 6372 7733 9964
1359 3004 4664 6479 7751
1459 3385 4848 6745 7829

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 619819
2nd Prize Rs.7000/- 91823
3rd Prize Rs.3500/-
13710 25508 38660 49208 59261
66641 72484 78086 95583 98265
4th Prize Rs.200/-
0779 0956 1119 1647 4989
5693 5764 6772 7106 9576
5th Prize Rs.100/-
1258 1721 2665 3512 4074
4636 5816 6671 9336 9522
6th Prize Rs.50/-
0107 2100 3884 5391 6591 8713
0397 2124 4047 5466 6775 8730
0451 2161 4050 5651 6846 8741
0500 2264 4053 5727 6955 8778
0748 2425 4075 5743 6996 8910
1085 2432 4204 5774 7136 8967
1110 2503 4235 5837 7282 9017
1202 2526 4395 5989 7331 9048
1340 2583 4397 6036 7631 9056
1382 2760 4599 6147 7655 9144
1520 2866 4610 6194 7733 9212
1552 3169 4673 6210 7792 9233
1592 3184 4724 6293 7893 9497
1631 3375 4773 6441 8167 9677
1783 3457 4902 6548 8285 9857
1879 3489 5065 6560 8431
1921 3622 5326 6583 8478

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 494673
2nd Prize Rs.7000/- 83957
3rd Prize Rs.3500/-
13653 28894 31606 44557 52817
67834 71165 85622 89770 91547
4th Prize Rs.200/-
0761 0871 4047 4986 5367
6124 7873 8295 8533 9861
5th Prize Rs.100/-
0255 0746 3026 3626 3788
5681 7029 8422 9479 9759
6th Prize Rs.50/-
0012 1426 3683 6171 8351 9369
0052 1825 3885 6186 8354 9376
0077 1906 4027 6333 8362 9436
0242 2038 4183 6386 8393 9462
0260 2082 4455 6577 8425 9468
0272 2141 4495 6587 8435 9505
0280 2169 4992 6621 8443 9554
0394 2267 5122 6667 8565 9578
0472 2311 5353 6718 8622 9689
0479 2607 5532 6722 8665 9796
0598 2894 5539 6746 8807 9846
0607 3017 5548 6819 8818 9896
0639 3120 5647 6941 8856 9900
0677 3334 5689 7067 8867 9943
0979 3402 5756 7157 9078 9952
1056 3657 5899 7390 9171
1344 3682 6005 7745 9277

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 725735
2nd Prize Rs.7000/- 18356
3rd Prize Rs.3500/-
17462 28645 39716 41704 56732
69564 72342 86374 91076 99365
4th Prize Rs.200/-
0376 2028 4164 4392 4882
5340 6619 7686 7885 8336
5th Prize Rs.100/-
2250 4778 5412 6057 6143
6567 7476 8683 9022 9841
6th Prize Rs.50/-
0079 2083 3202 5626 7295 8849
0149 2107 3365 5682 7573 8965
0154 2130 3431 5725 7596 9130
0195 2145 3499 5783 7628 9149
0374 2150 3735 5818 7654 9186
0479 2205 3842 5930 7661 9213
0669 2391 4377 6139 7695 9219
0727 2417 4469 6349 7711 9255
0758 2468 4503 6366 7774 9340
1043 2499 4555 6556 7980 9373
1062 2549 4558 6702 8076 9516
1403 2897 4667 6721 8145 9650
1464 3014 4679 6975 8229 9825
1679 3080 4808 7003 8415 9871
1765 3086 5134 7102 8560 9930
1895 3123 5186 7168 8587
2016 3141 5428 7220 8799


## వారం - వర్జ్యం

తేది : 07-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.12.35
పూర్వాషాఢ ఉ.11.46
వర్జ్యం : రా.7.52-9.29
దు.ఉ.10.05-10.51, 2) మ.2.39-3.25
శుభసమయం: ఉ.7.50-8.30
2) సా.3.30-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. వాహనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఏర్పడుతాయి.

**వృషభం:** రాజకీయ, కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మిథునం:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వ్యవహారాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** ఆరోగ్యం వాహనాల విషయంలో తొందరపాటు వద్దు. మెలకువ పాటించండి. స్వల్పధనలాభం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం మంచిది. మిత్రుల నుండి కీలక సమాచారం.

**తుల :** వివాహ యత్నాలు సాగిస్తారు. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. కుటుంబ సమస్యలు చికాకుపరుస్తాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు.

**మకరం:** రహస్య విషయాలు బయటపడి మనస్తాపం పొందుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కుంభం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో చురుకుగా పాల్గొంటారు. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మీనం :** నూతన ప్రయత్నాలలో అనుకూలత ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వర్రాతో బోర్లపడిన ఎస్పీ



### సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రులపై అసభ్యకరంగా పోస్ట్ పెట్టారన్న ఆరోపణలతో వర్రాను అదుపులోకి తీసుకున్న చిన్నచౌకు పోలీసులు

### 41 నోటీసుతో అరెస్టు చేసి వదిలేసిన వైనం

### ఎంపీ అవినాష్‌రెడ్డి ఫోన్‌తో వదిలేశారన్న ఆరోపణలు?

### సస్పెన్షన్‌కు గురైన చిన్నచౌకు సీఐ తేజోమూర్తి

### 4 నెలలు గడవక ముందే బదలీ వేటు పడ్డ ఎస్పీ హార్షవర్ధన్‌రాజు

### ఇన్‌ఛార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

**కడప క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితలపై అసభ్యకర పోస్టులు పెట్టారన్న నెపంతో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసి వదిలేసిన వైనంలో జిల్లా ఎస్పీ బొక్కా బోర్ల పడ్డాడు. వర్రా రవీంద్రారెడ్డిని అరెస్టు చేసి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ౩కేవలం 41 నోటీసుతోనే సరిపెట్టారన్న నెపంతో రాష్ట్ర అధినాయకత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. 24 గంటలు గడవకముందే ఎస్పీపై వేటు పడింది. ఆయన్ను బదిలీ చేస్తూ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ఉత్తర్వులుజారీ చేశారు. ఈ మేరకు ఆయన్ను డీజీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన స్థానంలో ఎవరినీ నియమించకపోగా ఇన్‌ఛార్జి ఎస్పీగా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును ప్రభుత్వం తాత్కాలిక ఎస్పీగా నియమించింది. ఈ డ్రామా వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. పులివెందులకు చెందిన వర్రా రవీంద్రారెడ్డి పులివెందులలోని నారాయణ స్కూలు సమీపంలోని మైత్రీ లేఅవుట్‌లో నివాసం ఉంటున్నాడు. ఈయన స్వస్థలం వేముల మండలం. అయితే వైసీపీలో సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, హోంమంత్రి అనితలపై గతంలో ఈయన సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టాడన్న ఆరోపణలపై కేసు నమోదైంది. స్వయానా సీఎం, డిప్యూటీ సీఎంలపై పోస్టులు పెట్టినా పోలీసులు పట్టించుకోకపోవడంతో అధినాయకత్వం సీరియస్ అయింది. పార్టీ ఆదేశాల మేరకు అతన్ని రవీంద్రారెడ్డిని జిల్లా ఎస్పీ ఆదేశాలతో చిన్నచౌకు సీఐ తేజోమూర్తి వారి సిబ్బంది మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అయితే అతనిపై కేసులు పెట్టి చర్యలు తీసుకోకుండా కేవలం 41 నోటీసుతోనే విచారించి వదిలేశారన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుపై బదిలీ వేటు పడింది. ఈ వ్యవహారంలో చిన్నచౌకు సీఐ తేజోమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది. దీనికి సంబంధించి పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫోన్ చేసి రవీంద్రారెడ్డిని వదిలేయాల నడంతోనే సీఐ తేజోమూర్తి అతన్ని వదిలేశాడని తెలుస్తోంది. సాక్షాత్తు సీఎం డిప్యూటీ సీఎంలపై పోస్టులు పెట్టినా చర్యలు ఏంటని పలువురు ప్రశ్నించడంతో పాటు కిందిస్థాయి వారు పార్టీ కోసం ఎన్నో కేసులు పెట్టించుకొని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడిన కార్యకర్తల మాటేంటని ఎస్పీపై టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. అంతేకాకుండా సోమవారం జరిగిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సబిత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు బలంగానే ఆయనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తి ఇన్‌ఛార్జి మంత్రికి ఆయనపైన తమ గోడును వినిపించారు. తమ మాట వినకపోవడంతో పాటు గతంలో తమపై దాడులు చేసి కేసులు పెట్టిన వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని పలువురు ఎమ్మెల్యేలు ఆరోపించారు. ముఖ్యంగా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన అంజాద్‌బాషా సోదరుడు తనను మహిళ అని కూడా చూడకుండా అసభ్యపదజాలంతో దూషించి తన ఇంటిపై దాడి చేస్తానని బెదిరించిన విషయంలో ఫిర్యాదు చేసినా ఎస్పీకి చీమకుట్టినట్లు కూడా లేదని ఇన్‌ఛార్జి మంత్రి ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. 24 గంటలు గడవకముందే రవీంద్రారెడ్డి విషయంలో ఎస్పీ ప్రవర్తించిన తీరు తీసుకున్న నిర్ణయంపై ఎట్టకేలకు ఎస్పీ ఈతతంగంలో బోర్లా పడ్డాడు. ఆయనతో పాటు సీఐ తేజోమూర్తిపై సస్పెన్షన్ వేటు పడింది. సీఐ గతంలో బదిలీపై వస్తున్న తరుణంలో పలు ఆరోపణలు వినిపించాయి. ఈయన అవినీతి తారా స్థాయికి చేరిందని అతనికి ఇక్కడ సీఐగా ఎలా ఇస్తారని గత ప్రభుత్వానికి చెందిన ఓ పత్రికలో ఇతనిపై పలు రకాల కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ ప్రస్తుత తెదేపా నాయకుల అభ్యర్థనతో తేజోమూర్తికి చిన్నచౌకు పీఎస్‌లో పోస్టు దక్కింది. అయినప్పటికీ ఆయన వైసీపీ నాయకులకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు ఆరోపనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులను కూడా మంగళవారం ఉదయం స్థానిక రూరల్ పీఎస్‌లో ఉంచి సాయంత్రం విచారించి ఆయనను వదిలేశారు. ఈ వ్యవహారంలో ఎస్పీకి బదిలీతో పాటు చిన్నచౌకు సీఐ తేజోమూర్తి సస్పెన్షన్‌తో ముగిసింది.

# కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సుకు ఎంపీ పురందేశ్వరి



కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో ఎంపీ పురందేశ్వరి

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హాజరయ్యారు. ఈ సదస్సులో చర్చిస్తున్న అంశాలపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ పార్లమెంటరీ దేశాల ప్రతినిధులతో కలిసి జరుపుకోవడం ఎం తో గర్వంగా ఉందన్నారు. ఈ సదస్సులో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సాధికారిత కోసం మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశంలో చేపడుతున్న సానుకూల కచ్చితమైన అంశాలను సవివరంగా వివరించడానికి ఈ సద స్సు ద్వారా మంచి అవకాశం దొరికిందని ఆమె పేర్కొన్నారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్‌లో పాల్గొని 11న స్వదేశానికి తిరిగి రానున్నారు.


# విజయనగరం స్థానిక సంస్థల వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన అప్పలనాయుడు



పార్టీ నేతల,కార్యకర్తల సమావేశంలో వైఎస్ జగన్

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం స్థానిక సంస్థల వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడిని ఆ పార్టీ నేత వైఎస్ జగన్ ప్రకటించారు. విజయనగరం జిల్లా వైకాంగ్రెస్ పార్టీ నేతల సమావేశంలో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన అప్పల నాయుడు 4సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. పార్టీ నాయకులు వ్యక్తం చేసిన ఏకాభిప్రాయాన్ని అనుసరించి శంబంగిని అభ్యర్థిగా నిర్ణయిం చమన్నారు. విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత బొత్సకు అవకాశం కల్పించా మన్నారు. ఈసారి వెలమ సామాజిక వర్గానికి చెందిన అప్పల నాయుడు పార్టీ నేతలంతా బలపరిచినందున ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. అనుభవం, సామాజిక వర్గం రీత్యా అప్పలనాయుడు పేరు ప్రకటించామన్నారు. అప్పలనాయుడు అనుభవజ్ఞుడు సీనియర్ అయి నందున అందరి గౌరవాన్ని పొందుతారన్నారు. సమిష్టి కృషితో విశాఖపట్నం ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచామని వెల్లడించారు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని కూడా అదే స్ఫూర్తితో గెలుచుకోవాలన్నారు. విజయనగరం జిల్లాల్లో స్థానిక సంస్థలకు చెందిన మొత్తం ప్రతినిధుల సంఖ్య 753 అని ఇందులో 592 మంది వైఎస్సార్సీ స్థానిక సంస్థల ప్రతినిధులుగా గెలుపొందిన వారు ఉన్నారన్నారు. ఇక సమావేశంలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టింగ్‌లపైన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశంలో కీలకంగా చర్చించారు. ఎవ్వరో పెట్టిన పోస్టింగ్‌లపై తమ పార్టీ కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం దారుణ మన్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. కార్యకర్తలపై అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, పార్టీలో న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

# మందకృష్ణ వినతిపత్రంపై సిఎం చంద్రబాబు సానుకూలం



**విజయవాడ, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బుధవారం కలిశారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఎస్సీ వర్గీకరణ సహా పలు అంశాలపై సిఎంకు వినతిపత్రం సమర్పించారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని సిఎం చంద్రబాబు మంద కృష్ణకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ స్టేట్ ప్రెసి డెంట్ ఎలీషా మాదిగతో పాటుపలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతిని కాపాడడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి

## ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి

**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 6 ప్రభాతవార్త:**ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి అన్నారు. బుధవారం న్యూఢిల్లీలో జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కను




బుధవారం న్యూఢిల్లీలో జాతీయ సెమినార్‌లో ప్రసంగిస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్రష ఉపాధ్యక్షులు వాబ యోగి

మరుగవుతున్న ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన తెలిపారు. సమాజానికి దూరంగా నాగరికత ప్రపంచానికి దూరంగా కొండల్లో కోనల్లో జీవిస్తున్న ఆదివాసీలు వారి యొక్క ఆచార వ్యవహారాలపై ప్రభుత్వాలు అధ్యయనం చేయాలని వారు సంస్కృతిని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు జీవన విధానం మెరుగుపరిచే విధంగా ఉండాలని వారికి కావల్సిన మ్యూజియం, ఇన్వెస్టెమ్మెంట్స్ పరికరాలు ప్రభుత్వం అందజేయాలని, అడవుల్లో కొండల్లో స్వేచ్ఛగా జీవించే ఆదివాసీల మనుగడకు ఎటువంటి ఆటంకం కల్పించకూడదని అప్పుడే ఆదివాసీల స్వేచ్ఛాయుతంగా తమ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడగలుగుతారని ఆయన తెలిపారు. ఆదివాసీలు వారంతా ఆదిమానవులకు పోలి ఉన్నవాళ్ల మూల వాసీలు వారు సంస్కృతి సాంప్రదాయాలు ఏ మతానికి సంబంధం లేదు. ఆదివాసీల జీవన విధానం ఒక ప్రత్యేకత కలిగి ఉంది. ఇవాళ ఆదిఆసీల మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లు కోసం అగ్ర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానం చేయడంవల్ల నిజమైన ఆదివాసీలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని భవిష్యత్తులో ఆదివాసులకు మ్యూజియంలో చూడవల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలని చెప్పి జాతీయ సెమినార్‌లో వాబ యోగి నొక్కి చెప్పారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ఈ సెమినార్‌లో ప్రొఫెసర్స్ బి.కె.పాణిగ్రాహి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఐఐటి ఢిల్లీ, ప్రొఫెసర్ ధర్మేంద్ర రౌత్‌లాల్ బహుదూర్ శాస్త్రి, నేషనల్ సాంస్క్రిట్ యూనివర్శిటీ న్యూఢిల్లీ, గంగా సహాయ్ మీనా అసిస్టెంట్ ప్రొఫెసర్ సీ.ఐ.ఎల్.జె.ఎన్.యు పాల్గొన్నారు.

# ఇండో-యుఎస్ సంబంధాలు మరింత బలోపేతమవ్వాలి: సిఎం చంద్రబాబు




**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. తమ దేశాన్ని ముందుకు నడిపించే ప్రక్రియలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ట్రంప్ మొదట పదవీ కాలంలో ఇండో యూఎస్ సంబంధాలు గణనీయంగా బలోపేతమయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ట్రంప్ నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందింపజేసుకుంటాయని విశ్వసిస్తున్నానని చంద్ర బాబు పేర్కొన్నారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అన్‌స్టాపబుల్ విజయం అందుకున్న రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ట్రంప్‌కు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొన్న వారందర్నీ బాలకృష్ణ అభినందించారు.

## మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఎదురుదెబ్బ బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీఎంపీ నందిగం సురేశ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తుళ్లూరు మండలం వెలగపూడిలో 2020 డిసెంబర్‌లో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లు రువ్వుకున్న ఘటనలో వెలగపూడికి చెందిన మరియమ్మ మృతి చెందారు. ఆమె కుటుంబం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అప్పట్లో తుళ్లూరు ఠాణాలో కేసు నమోదు చేశారు. ఈ కేసులో నందిగం సురేశ్‌ను పోలీసులు 78వ నిందితుడిగా చేర్చారు. బెయిలు మంజూరు చేయాలని చేసిన అభ్యర్థనను గుంటూరు కోర్టు తోసిపుచ్చడంతో ఆయన హైకోర్టును ఆశ్రయిం చారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సురేశ్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ఉండ్రాజవరం మండలంలో వారం వ్యవధిలో
# 12 మంది అగ్ని బాధిత మృతులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలో గత వారం రోజుల వ్యవధిలో అగ్ని సంబంధిత ప్రమాదాల వల్ల 12 మంది మృతి చెందడం జరిగింది. అక్టోబర్ 30వ తేదీ బుధవారం పసలపూడి గ్రామంలో సాయి ఫైర్ వర్క్స్‌లో పిడుగు పడటం వల్ల ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఐదుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఐదుగురు చికిత్స నిమిత్తం ఏలూరు ఆశ్రమం హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన రోజున వేగిరోతు శ్రీవల్లి (36), గుమ్మడి సునీత (35), మృతి చెందారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విప్పర్తి వెంకటేశ్వరరావు (50), నవంబర్ 2వ తేదీన మృతి చెందారు.కడియం కుమారి (48), శీలం లక్ష్మి (47), 4వ తేదీన, మండలంక కమలరత్నం (47), 5వతేదీన చుక్క పెద్దింట్లు (45), 6వతేదీ బుధవారం మృతి చెందారు. క్షతగాత్రులు అందరూ వరుసగా మృతి చెందడం దురదృష్టకరం. ఇదిలా ఉండగా దీపావళి రోజున గురువారం వెలగదురు గ్రామంలో యాతం వెంకటరత్నం (31), టపాసులు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు చేతిలో పేలి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నవంబర్ 1వ తేదీ శుక్రవారం మృతి చెందాడు. నవంబర్ 4వ తేదీ సోమవారం తెల్లవారుజామున తాడిపర్రు గ్రామంలో ఫ్లెక్సీ కడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై బొల్లా వీర్రాజు (26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23), కాసగాని కృష్ణ (20) అనే నలుగురు యువకులు మృతిచెందారు. ఈ విధంగా ఉండ్రాజవరం మండలంలో వారం రోజులు వ్యవధిలో వరుసగా అగ్ని సంబంధిత ప్రమాదాలు వలన 12 మంది మృతి చెందడం జరిగింది. ఇలా మండలంలో వరుస అగ్ని సంబంధిత మరణాలు సంభవించడం ఒక దురదృష్టకర సంఘటనగా మిగిలింది.



సమస్యలు పరిష్కరించాలంటూ కలక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు, అరెస్టు చేస్తున్న పోలీసులు

# పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

## మంత్రి వర్గంలో విద్యా రంగ సమస్యలపై చర్చించాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు


**అనంతపురం, నవంబరు 6 ప్రభాతవార్త బ్యూరో:** పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. కొద్దిసేపు విద్యార్థి సంఘం నాయకులు పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓతూరు పరమేష్, సిద్దులు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంలో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారాలోకేష్ హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు అవుతున్నా పెండింగ్‌లో ఉన్న 3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని విడుదల చేయలేదన్నారు. దాంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు తెచ్చి కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా కెవిఎస్ఆర్.జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనాలు నిర్మించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు అమలు చేయలేదని ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3వేలకు పెంచాలని, మండల కేంద్రాల్లో ఏపి మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తల్లికి వందనం కింద ఇస్తానన్న 15వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేసి పిజి చదివి విద్యార్థులందరికీ ఫీజు రీయెంబర్స్‌మెంట్ వర్తింప చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఛలో అసెంబ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ స్పందిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, మ ఇగిలిన సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్, అధికారులతో రెండు రోజుల్లో చర్చలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.టి.రమేష్, రజిత, బంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు శంశీ, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేష్, రాచపల్లి సూర్య ప్రకాష్, శివ, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు సోము, గణేష్, మహేష్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'పంచ్ ప్రభాకర్'పై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు

**విజయవాడ,నవంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, డీ.సీఎం పవన్ కల్యాణ్‌పై దూర్భాషలాడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పెట్టిన ప్రభాకర్‌రెడ్డి చీనేపల్లి అలియాస్ పంచ్ ప్రభాకర్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసారు. విజయ వాడ మొఘల్రాజుపురానికి చెందిన డి.రాజు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. పంచ్ ప్రభాకర్ తన ఛానల్‌లో ముఖ్యమంత్రి చంద్ర బాబు, డీ.సీఎంపవన్ కల్యాణ్‌ల ఫోటోల ను పెట్టి అసభ్యంగా తిడుతూ పోస్టింగ్‌చేసాడు. వి.బాయి జయంతి అనే ఎక్స్ సామాజిక మాధ్యమంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు, డీ.సీఎం పవన్‌కల్యాణ్‌లను మార్ఫింగ్‌చేసి అనుచిత పోస్టు లను పెట్టాడు. సాదిరెడ్డి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వి.బాయి జయంతిపై కేసును నమోదుచేసారు. డీ.సీఎం పవన్ కల్యాణ్‌పై ఎక్స్ లో అసభ్యకరంగా పోస్టులుపెట్టిన వ్యక్తిపై నున్న పోలీసులు కేసు నమోదు చేసారు. ఈకేసులో పాతపాయకాపురానికి చెందిన జనసేననాయకుడు రాధా కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## ద్రాక్షరామంలో మహిళా అఘోరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 6, ప్రభాతవార్త:** ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామిని మహిళ అఘోరి నాగ సాధు దర్శించుకున్నారు. అఘోరిని చూసేందుకు ప్రజలు తరలివచ్చారు. ఆమె రాకతో ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం ద్రాక్షారామం నుంచి కాకినాడ శ్రీ పీఠంకు వెళ్లారు.



# దుర్గమ్మ హుండీ ఆదాయం రు.2కోట్ల 83లక్షలు

## 11 నుండి భవానీ దీక్షల ప్రారంభం

## వైదికయుక్తంగా కార్తీకమాస పూజలు



హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబరు 6, ప్రభాతవార్త:** ఈనెల 11 నుండి భవానీ దీక్షాపరుల మాలధారణలు ప్రారంభవుతాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈనెల 11 నుండి 15 వరకు మండల దీక్షలు, డిసెంబర్ 1 న అర్థమండల దీక్షధారులు మాలధారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14 కలశజ్యోతి మహోత్సవం, డిసెంబర్ 21న దీక్షవిరమణలు, డిసెంబర్ 25న పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. భవానీ దీక్షల విరమణల సందర్భంగా డిసెంబర్ 21 నుండి 26 వరకు అన్ని ఆర్జిత సేవలను శ్రీ అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**హుండీ లెక్కింపుల్లో రు.2కోట్ల 83లక్షలు:** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించగా రు.2కోట్ల 83లక్షల 53వేల ,460లు లభించినట్లు డిప్యూటి ఇఓ రత్నరాజు తెలిపారు. మొత్తం 15 రోజులకు గాను వచ్చిన ఈ నగదుతో పాటు బంగారం 431 గ్రాములు, వెండి 6కెజిల 450 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు 324, యుఎఇ 25దిర్హమ్స్, ఇండోనేషియా 30వేల రూపాయలు, యూరప్ 10 యూరోలు, ఒమన్ 1 రియాల్ 400 బైంసాలు, కెనెడా 40 + 200డాలర్లు, సౌదీ 6 రియాల్స్, ఇంగ్లాండ్ 30 డాలర్లు, ఆస్ట్రేలియా 25 డాలర్లు, కతార్ 144 రియాల్స్ ఆన్‌లైన్ ద్వారా రు.89,633లు కానుకలు లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీసులు, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు బుధవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చుఅని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**దుర్గమ్మ సన్నిధిలో తోలుబొమ్మలాట:** దుర్గమ్మ ఆలయంలో బుధ కాకినాడకు చెందిన శ్రీ సాయి నిలయం చర్మ చిత్రకళా ప్రదర్శన కమిటీ వారితో తోలుబొమ్మలాట ప్రదర్శన నిర్వహించారు.



సహస్రదీపాలంకరణ సేవలో భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

ఒక వ్యక్తి పేదరికాన్ని సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదనగాని, ఆదాయం గాని కాదు. అతడి ఆదాయానికి, ఖర్చుకీ మధ్యలో ఉన్న వ్యత్యాసమే.

-డేనియల్

# 'ప్రైవేటు'కు రక్షణ ఛత్రం!

ప్రైవేట్ ఆస్తులపై ప్రభుత్వాల అధికార పరిధి అంశంపై సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తాజాగా చారిత్రాత్మక తీర్పు నొకదానిని వెలువరించింది. ఇలాంటి తీర్పులు స్వాగతించదగినవి. సామాన్య ప్రజానీకాన్నుంచి వేర్వేరు కారణాలతో ప్రభుత్వ అవసరాల పేరిట ప్రభుత్వాలు స్వాధీనం చేసే భూములకు నష్ట పరిహారం ఇచ్చినా, సరైన పద్ధతులు పాటించనప్పుడు అవి చెల్లుబాటు కావు. 'ప్రైవేటు ఆస్తి సమాజ వనరు' కాదని సాక్షాత్తు సుప్రీంకోర్టే స్పష్టం చేశాక ప్రైవేట్ ఆస్తులకున్న రక్షణ స్థాయి ఏమిటో అర్థమవుతుంది. ప్రైవేట్ యాజమాన్యాలకు చెందిన ఏ ఆస్థినైనా నష్టపరిహారం చెల్లించినా ఉమ్మడి ప్రయోజనాల నేపథ్యంలో సర్కారు వారు స్వాధీనం చేసుకోలేరు. ప్రస్తుత సమాజ అవసరాలు, జాతి శ్రేయస్సు దృష్ట్యా తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే ప్రైవేట్ ఆస్తులు సహజ వనరులా? సమాజ వనరులా? అనే మీ మాంసను తేల్చిచెప్పడంలో ఉన్నత ధర్మాసనం విశేషమైన కసరత్తే చేసింది. 8:1 మెజార్టీతో తీర్పు వెలువడింది. 193 పేజీల తీర్పులో రాజ్యాంగ అధికరణం 39(బి), 31(సి) నిబంధనలపై చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ స్పష్టతనిచ్చారు. 1950లో అప్పట్లో జాతీయికరణ ప్రధానంగా ఉంటే ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ కీలకంగా పరిణమిస్తోంది. అలాంటప్పుడు కొత్త భాష్యాల కోసం న్యాయస్థానాలు ఆలోచించాల్సిందేనని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. తొమ్మిది మంది న్యాయమూర్తులుండే ధర్మాసనంలో ఒక న్యాయమూర్తి సుధాంశు ధూలియా మాత్రం సమాజ ఉమ్మడి వనరులు, ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల విషయంలో మెజార్టీ సభ్యుల అభిప్రాయంతో ఏకీభవించలేదు. ప్రైవేట్ ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులేనన్న జస్టిస్ కృష్ణయ్యర్ 1978లో ఇచ్చిన తీర్పులోని అంశాలను, ఆలోచనలను ఈ ధర్మాసనం విభేదించింది. ఆనాటి పరిస్థితుల రీత్యా రాజ్యాంగ అధికరణం 39(బి) మేరకు కృష్ణయ్యర్ తీర్పు చెప్పగా ప్రస్తుత ధర్మాసనం మాత్రం మారిన కాలమాన పరిస్థితుల రీత్యా ఆనాటి భాష్యాలు చెల్లవని తీర్పు పాఠంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. వ్యక్తిగత ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాకపోయినప్పటికీ రాజ్యాంగ అధికరణం 31 (సి) ప్రకారం చట్టపరంగా రక్షణ ఉంటుంది. అందుకే ప్రైవేటు ఆస్తులను సమాజ ఉమ్మడి వనరుగా భావించలేమని ప్రధాన న్యాయమూర్తి తన తీర్పు పాఠంలో వివరించారు. వ్యక్తిగత ఆస్తుల విషయంలో జస్టిస్ బి.వి నాగరత్న ఉమ్మడి వనరులు, ప్రభుత్వ అధికారాల విషయమై జస్టిస్ కృష్ణయ్యర్ వాదనను వ్యతిరేకించరాదని మాత్రమే చెప్పారు. సుధాంశు ధూలియా మాత్రం సంజీవ్ కోక్, జస్టిస్ చిన్నపరెడ్డిలు గతంలో ఇచ్చిన తీర్పును పక్కనపెట్టడం తగదని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరివర్తన చెందిన దశలో కాలదోషం పట్టిన సిద్ధాంతాల అన్వయం సరిపోదని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 1977లో రంగనాథరెడ్డి వర్సెస్ కర్ణాటక కేసులో ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులను సామాజిక ఆస్తుల పేరిట సేకరించే అధికారం ప్రభుత్వాలకు లేదని 4:3మెజారిటీతోరాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. దీనిని ఆసరాగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల మీద ప్రభుత్వానికి పరోక్షంగా అధికారం దఖలుపడింది. అయితే తాజా పరిస్థితుల దృష్ట్యాఎలాంటి ప్రైవేట్ ఆస్తనైనా ఉమ్మడి ప్రయోజనాల కోసం స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు ఏమేరకు ఉంటుందనే విషయంపై సుప్రీం న్యాయమూర్తులు తర్జనభర్జనపడ్డారు. చివరికి అందులోనూ మినహాయింపులుంటాయని ధర్మాసనం స్పష్టీకరించడంతో ప్రైవేట్ ఆస్తులకున్న రక్షణ తక్కువేమీ కాదని తేలింది. ఈ తీర్పుతో రాజకీయ కక్షతో పాలకులు చేసే వ్యక్తిగత భూస్వాధీన చర్యలకు రాజ్యాంగ రక్షణ ఉందనేది స్పష్టమైంది. దీంతో అలాంటి అనుచిత చర్యలకు అడ్డుకట్ట వేసినట్లే. ప్రైవేట్ ఆస్తులను ఉమ్మడి ప్రయోజనాల సాకుతో స్వాధీనం చేసుకోవడానికి వీల్లేదన్నది సుప్రీంకోర్టు తీర్పు సారాంశం. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రైవేట్ ఆస్తుల సేకరణపై ప్రభుత్వానికి హక్కు ఉంటుందని జస్టిస్ కృష్ణయ్యర్ తీర్పు ఇచ్చారని, ఇప్పటి పరిస్థితులకనుగుణంగా తాజా తీర్పు సబబేనని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. అంతేతప్ప కృష్ణయ్యర్ ఆర్థిక సిద్ధాంతం రాజ్యాంగ విశాల స్ఫూర్తికి హానికరమని జస్టిస్ వైవి చంద్రచూడ్ విమర్శించడాన్ని ఆమె తప్పుపట్టారు. ముంబాయిలోని పురాతన భవనాలపునరుద్ధరణ అంశంపై ఏర్పడిన మీమాంసపై ప్రభుత్వ జోక్యం చేసుకున్న కేసులో రెండు దశాబ్దాల తర్వాత ఈ తీర్పు వెలువడడం విశేషమే. కాగా దేశంలోని ఆర్థిక సంస్కరణల కారణంగానే ఆనాటి భావనలు తాజాగా మారినందున ఈ రకం కొత్తభాష్యానికి అవకాశమేర్పడింది. ఈ తీర్పులోని అంశాలపై విభిన్న వాదనలు ప్రస్తుత కాలానుగుణంగా చేసినవే. ఈ తీర్పు నేపథ్యంలో సమాజహితం, ఉమ్మడి ప్రయోజనాలు, సామాజిక పంపిణీ నిమిత్తం ఏ ప్రైవేట్ ఆస్తినైనా స్వాధీనం చేసుకునే అధికారాన్ని ప్రభుత్వం కోల్పోతుంది. అయితే కొన్ని మినహాయింపులున్నాయనే క్లాజ్‌ను బట్టి పరోక్షంగా ప్రభుత్వం తమ ఆలోచనలు, అవసరాలకనుగుణంగా ప్రయివేటు యాజమాన్యంలోని భూసేకరణ చేయవచ్చు. కాగానష్టపరిహారం విషయంలో ఆ ఆస్తి గల యజమానుల్ని సంతృప్తి పరచాల్సి ఉంటుంది. 39(బి) ప్రకారం కొన్ని ప్రైవేటు ఆస్తులు మాత్రం సామాజిక వనరులు, సమాజ హితం పరిధిలోకి వస్తాయి. అలాంటి నిర్దిష్ట అవసరాలకైతే ప్రభుత్వాలు ఆయా ఆస్తులను సేకరించవచ్చు. తీర్పు వలన ప్రైవేట్ ఆస్తులుగల యాజమానులకు కొంత ఊరడింపే!

ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నీ వినియోగించుకోవడమే వివేకం.



మహాత్మాగాంధీ

కష్టానికీ సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### మంత్రులు చురుకుగా పని చేయాలి!

గత ప్రభుత్వబాధ్యతారాహిత్య పాలనతో పోలీసు శాఖతో సహా అన్ని రాష్ట్రప్రభుత్వశాఖల్లో అలసత్వం ఆవహించింది. ఐ.ఎ.ఎస్. ల నుంచి గ్రామ సచివాలయ కార్యదర్శి వరకు జవాబుదారీ తనం లోపించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంశాఖ పనితీరుపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తపరిచారు. వారి వ్యాఖ్యలు సహేతుకమైనా బహిరంగంగా అలా స్పందించడం సరికాదు. ప్రభుత్వ పాలనలో మంత్రులందరికీ సమిష్టి బాధ్యత ఉంది. ఏమైనా లోపాలు ఉంటే క్యాబినెట్ సమావేశంలో చర్చించుకోవాలి. పలు గ్రామాల్లో ఇప్పటికీ కలుషిత నీరు సరఫరా అవుతాంది. పలువురు అతిసార వ్యాధిన పడి ఆసుపత్రుల పాలవుతున్న వార్తలు వస్తున్నాయి. ఈ దుస్థితికి ఎవరిని తప్పు పట్టాలి? వేదికలపై నుంచి విమర్శలు, ఆదేశాలతో సమస్యలు పరిష్కారం కావు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే

వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనా పాలనా చూడాల్సిన కొడుకులు తల్లిదండ్రుల అవసరం తీరాక, ఆస్తి పంపకాలు అయినతరువాత ఇక తల్లితండ్రులతో పనేముంది అని వారిని భారంగా భావించి వదిలించుకుంటున్నారు. అసలు తమ పుట్టుకకు కారణమై విద్యాబుద్ధులు నేర్పిన తల్లిదండ్రులకు తోడుగా నిలవాల్సిన తనయులు బాధ్యత మరచి మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్న కన్న తల్లిదండ్రులను పసిపిల్లలుగా సాకే వారే అసలైన బిడ్డలు, అలాంటివారినే భగవంతుడు మెచ్చుతాడు అని తెలుసుకుంటే బాగుంటుంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### తూకాలలో మోసాలు ఆగేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలోభారీ మోసాలు జరుగుతున్నాయి. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టెతూకం బాట్లు కిలో వుండడంలేదు. ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### విధి నిర్వహణలో లోపాలు

ఈ మధ్యన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒసభలో మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడంలో అలసత్వం చూపిస్తున్నారని పోలీసుల మీద విరుచుకుపడ్డారు. మూడేళ్ల పాపను మానభంగం చేసి చంపేసిన కిరాతకులను అరెస్టు చేయడానికింత సంకోంచం ఎందుకని ప్రశ్నించారు. కులం, మతం, నేరస్తులకుండవని గట్టిగా చెప్పారు. నేనే హోమ్ మినిష్టరయితే ఈ పరిస్థితులు ఇంకోలా ఉండేవన్నారు. ప్రస్తుత హోమ్ మంత్రి గారినుద్దేసించి అలసత్వం కూడదని సలహా యిచ్చారు. దీన్ని తప్పుగాభావించి అప్పుడే కొంతమంది వ్యతిరేక వ్యాఖ్యానాలుచేసారు. సి.యమ్. చంద్రబాబు నాయుడు కూడాకొంతమంది మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.ల విధినిర్వహణలో లోపాలను సరిచేసుకోవాలని సూచించడం జరిగింది. అదే విధంగా పవన్ కళ్యాణ్ కూడా సూచన చేయడం జరిగింది.

-ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### పనిచేయని చట్టాలెందుకు?

ఉపా వంటి అతి క్రూరమైన చట్టం ఇంకా ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు ఎందుకని అది మనిషి స్వేచ్ఛను కాలరాస్తుంది ట్రయల్ లేకుండా ఎన్ని రోజులైనా మనిషిని నిర్బంధించే హక్కు ప్రభుత్వానికి ఉన్నదా అనేది అడగవలసిన అవసరం అయిన ప్రశ్న చూడండి ఉపా పేరుతో అనుమానాల ఆధారంగా మనుషులను నిర్బంధించడం ,లేదా చికిత్స కల్పించకపోవడం జీవించే హక్కును స్వేచ్ఛ పూరిత హక్కును సంచార స్వేచ్ఛను అక్రమ శిక్షలకు వ్యతిరేకంగా రక్షణ వంటి అంశాలను వారికి దూరం చేయబడుతున్నాయి. ఒక స్టాన్‌స్వామి, సుధా బరత్వాజ్, షామా సేన్‌గౌతమ్ వంటి వారిని అక్రమంగా శిక్షించడమే కాకుండా ఈ అక్రమశిక్షలవల్ల స్టాన్‌స్వామి చనిపోయారు.

-భారత అవినాష్, జనగామ

### ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

ప్లాస్టిక్ కవర్ల వాడకం పూర్తిస్థాయిలో తగ్గలేదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ ప్లాస్టిక్ కవర్‌ల వాడకం తగ్గాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను తయారు చేసే కంపెనీలను పూర్తిగానిషేధించాలి. వాటి స్థానంలో బట్టసంచుల, జూట్ బ్యాగులు తయారు చేసే ఫ్యాక్టరీలను ఎక్కువగా ప్రోత్సహించాలి. అలాగే మహిళా సంఘాలద్వారా బట్టసంచులుతయారు చేయించాలి. ప్లాస్టిక్‌వాడేదుకాణాలపై చర్యలుతీసుకొని జరిమానావిధిం చాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కొరత!

**ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈవిధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆ దిశగా తగిననిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి.**



మోటె చిరంజీవి

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారత దేశంలో నలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి, ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. సరస్వతీ మాత కొలువై ఉండేటువంటి యూనివర్సిటీలలో చదువుకోవడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. దానికి ప్రధాన కారణం నిధుల కొరత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికిసరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు వివిధ రకాల విద్యార్థులు వారి భావాజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసిన ఖాళీ తరగతి గదులు, అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు, పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి. నిత్యం అనేక అల్లర్లతో అట్టుడికిపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. రాష్ట్రంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పూర్వ వైభవాన్ని, ప్రతిష్టను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించినటువంటి నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్ ) 2024 ర్యాంకింగ్ లో మన రాష్ట్రం నుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచి ర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11, ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికిని ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్‌పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024 లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్ లాల్‌నెహ్రూ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొర నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలున్నాయి. ప్రస్తుతం చేసిన స్కిల్ యూనివర్సిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు కలిపి 2024, 2025 బడ్జెట్లో కనీసం రూ.1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వారు కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదనేటువంటి విమర్శలున్నాయి.



విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతులు, హాస్టల్ భవనాలు సరిపోను లేకపోవడం, ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం, వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడంవల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు. నిధులులేని కారణంగా కొత్త కోర్సులు, కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి. గతంలో బడ్జెట్‌ను గనుక చూస్తే 2017-2018 లో రూ.420 కోట్లు, 2018-2019లో రూ.210కోట్లు, 2019-2020లో రూ.480.52కోట్లు కేటాయించగా, 2020-2021 బడ్జెట్‌ను పరిశీలిస్తే రూ. 536.36 కోట్లు కేటాయించగా నిర్వాహణకు ఇచ్చింది మాత్రం రూ. 533.36 కోట్లు. 2023-2024లో రూ. 835.94 కోట్లు ప్రతిపాదించి, రూ.784.64 కోట్లు కేటాయించగా, ఈ యేడాది రూ. 500 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో ఉస్మానియా, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ.100 కోట్ల చొప్పున కేటాయించగా మిగిలిన రూ.300కోట్లు ప్రతిపాదించారు. నిర్వహణ పద్దు కింద రూ.956.34కోట్లను ప్రతిపాదించారు. ఇందులో ఉస్మానియాకు రూ.492కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ. 134.94 ,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రూ.17.95 కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.42.09 కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.43.37 కోట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి రూ. 30.77 కోట్లు, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ. 14.31 కోట్లు, పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.11.74 కోట్లు, జేఎన్టీయూకు రూ.52.69కోట్లు, జేఎన్ఏ ఫైన్‌ఆర్ట్స్‌కు రూ. 28.75 కోట్లు కేటాయించారు. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడంవల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ట మసకబారుతుంది. ఈ విధంగా అరకొర నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంవల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో మనవిశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ల చరిత్ర కలిగి ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది. నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5వేలకు పైగానేఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైం ఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు. ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవి కూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండి పడింది. ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇది కూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి. రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి. అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్ అందజేయడమే కాకుండా నూతన పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈవిధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదిశగా తగిననిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలపైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి. ●

# నవజాత శిశు సంరక్షణకు చర్యలు ఏవి?

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అప్పుడే జన్మించిన సుందర, చిరుదరహాస నవజాత శిశువు సంరక్షణ మనందరి అతి పెద్ద బాధ్యత. పుట్టిన బిడ్డ సురక్షితంగా, ఆరోగ్యంగా ఎదగడానికి తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, పౌర సమాజం, ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని నమ్ముకొంటేనే రేపటి ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుంది. శిశుఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికా, యూరోప్ దేశాలు 1990ల్లో ప్రారంభించిన శిశు సంరక్షణ దినం లేదా ఇన్ఫాంట్ ప్రొటెక్షన్ డే"ను ప్రతి ఏటా 07 నవంబర్‌న ప్రపంచవ్యాప్తంగా పాటించుట ఆనవాయితీగా మారింది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో నేటికీ నవజాత శిశుమరణాల రేటు అధికంగా నమోదు కావడం కలవరపరుస్తున్నది. నవజాత శిశువు శరీరం సున్నితంగా ఉంటుందని గమనించి ఆరోగ్యకర వాతావరణంలో పెంచడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. శిశువులో రోగ నిరోధకశక్తి పెంచడం, సరైన సమయాల్లో టీకాలు ఇప్పించడం, పోషకాహారాన్ని అందించడం, ఇంటి పరిసరాల్లో పారిశుద్ధం పాటించడం, తరుచుగా పిల్లల వైద్యుల సలహాలను తీసుకోవడం, పిల్లల పెంపకం పట్ల తగు అవగాహన కల్పించడం లాంటి లక్ష్యాలతో శిశుసంరక్షణ దినం పాటించడం జరుగుతోంది. ఈ యేడాది శిశు సంరక్షణ దినం 2024 థీమ్‌గా మన భవిష్యత్తును రక్షించుకుందాం (ప్రొటెక్టింగ్ అవర్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకున్నారు. శిశు సం రక్షణ దినం వేదికగా పిల్లలభద్రత, క్రమపద్ధతిలో పెంపకం, నవజాత శిశుహక్కులను కాపాడడం, అన్నిరకాలైన టీకాలను సరైన సమయాల్లో అందించడం, సమాజ బాధ్యతగా గుర్తించడం, తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించడం లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలి. తల్లితండ్రులు ఆదర్శజీవన విధానాలను పాటించడం, పిల్లల నిద్రను నియంత్రించడం, సమయానుకూలంగా పాలు పట్టించడం, చిన్నారుల భౌతిక క్రియలకు లేదా ఆటలకు ఆస్కారం ఇవ్వడం, పోషకాహారం అందించడం, వైద్యుల సలహాలను క్రమం తప్పకుండా తీసుకొని పాటించడం లాంటి టిప్స్ పాటిస్తే నేటి శిశువులు రేపటి ఆరోగ్యకరతరంగా మారతారని నమ్మాలి. తల్లి గర్భంలోంచి పేగుబంధాన్ని



తెంచుకొని జన్మించిన చిన్నారి అనారోగ్యంతో బాధపడితే ఏ తల్లితండ్రులు భరించలేరు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది చిన్నారులు మరణిస్తున్నారు. వీరిలో 95శాతం వరకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. భారత్ లాంటి దేశాల్లో నవజాత శిశువులు ప్రతి ఏటా 2.5 కోట్లు జన్మిస్తుండగా, అందులో 10 లక్షలవరకు మరణించడం కడు విచారకరం. మన దేశంలో నేటికీ అధిక మొత్తంలో శిశు జననాలు ఇంట్లో లేదా సరైన వసతులు లేని ఆసు పత్రుల్లోనే పురుడు పోసుకుంటున్నారు. శిక్షణ పొందిన వైద్య సిబ్బంది లేదా మంత్రసానుల కొరతతో ప్రసవ సమ యాల్లోనే మరణించడం గమనిస్తున్నాం. అత్యాధునిక వైద్య ఆరోగ్య పరిజ్ఞానం ఉన్న నేటి డిజిటల్ యుగంలో శిశుమరణాలు ప్రభుత్వాలకే కాకుండా మానవాళికి కూడా సిగ్గు చేటు. నివారించదగిన శిశు మరణాలకు అవగాహన అనే ఔషధంతో పెంచడం తల్లితండ్రుల ప్రధాన కర్తవ్యం. భారత్‌లో శిశు మరణాల రేటు(ప్రతి వెయ్యికి 30 మంది)ను 30 లోపుకుతగ్గించడానికి ప్రభుత్వాలు ప్రణాళికలు అమలు పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, కుటుంబ ఆరోగ్యం, సంక్షేమ శాఖ, యూనిసెఫ్‌లతో కలిసి నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్" ప్రతియేటా నవంబర్ 15-21 వరకు వారోత్సవాలను కూడా నిర్వహిస్తున్నారు. తల్లి ఆరోగ్య ప్రభావం పిల్ల లపై ప్రత్యక్షంగా పడుతుంది. తల్లులు సరైన పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత లేకుండా జాగ్రత్త పడడం, పిల్లల్లో టీకాలతో రోగనిరోధకశక్తిని పెంచడం, శిక్షణ పొందిన మంత్ర సానులతో ప్రసవం చేయించడం, నవజాత శిశువునువెచ్చని ప్రదేశంలో ఉంచడం, శిశువు వ్యాధి లక్షణాలను గమనిస్తూ వైద్యంచేయించడం, ముర్రుపాలను తప్పని సరిగా పట్టించడం, కనీసం తొలి ఏడాదివరకు తల్లిపాలతోనే శిశువును పెంచడం, తల్లిబిడ్డలకు ఇన్‌ఫెక్షన్ కలుగకుండా చూడడం, తల్లితండ్రులకు పిల్లల పెంపకం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడం లాంటి టిప్స్ పాటించే విధంగా శిశు సంరక్షణ దినం" వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. శిశు సంరక్షణదినం వేదికగా పిల్లల పెంపకం పట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ రేపటి ప్రపంచ ప్రగతికి పునాదులు ఇవ్వగల సామర్థ్యాలు కలిగిన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదాం, మన చిన్నారుల ఉజ్వలభవితకు అవసర పోషణనిద్దాం. ●

# దళిత బంధు పథకం కొనసాగేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దళితుల ఆర్థిక పురోగతి కోసం ప్రవేశ పెట్టిన "దళిత బంధు పథకం" కొనసాగేనా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. దళిత బంధు పథకం ఉన్నట్టా లేనట్టా అన్న భావన ఆ వర్గాల్లో నెలకొంది. ఆర్థికంగా చితికిపోయి జీవన స్థితిగతులలో మార్పు నోచుకొని దళితులు, దళిత శ్రామిక కులాల్లో వెలుగు నింపేందుకు గత ప్రభుత్వం హట్టహాసంగా దళిత బంధు పథకం ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఉపాధి ఉద్యోగావకాశాలు లేక శ్రమను నమ్ముకొని బ్రతుకు బండి లాగుతున్న దళితులకు ఉపాధి కల్పించేందుకు గత ప్రభుత్వం 10 లక్షల ఆర్థిక సహాయానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 మాసాలు గడిచిన దళిత బంధు పథకం అమలు చేస్తామని విధాన ప్రకటన చేయలేదు. పథకం కొనసాగేనా అన్న అనుమానాలు బలంగా వ్యక్తం అవుతున్నాయి. 2021 హుజూరాబాద్ ఎన్నికల నేపథ్యంలో దళితులు ఎక్కువగా వున్న క్రమంలో దళిత బంధు పథకం పేరుతో పథకాన్ని ప్రవేశ పెట్టింది. దళితుల సాధికారితే లక్ష్యంగా చెప్పుకుంటూ ప్రతి దళిత కుటుంబానికి 100 శాతం గ్రాంటుతో రూ 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. 2021-22, 2022-2023 ఫిబ్రవరి నాటికి 38వేల 328 కుటుంబాలకు దళిత బంధు పథకం క్రింద రూ.10లక్షల లబ్ది చేకూరింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 59 కులాలు ఎస్.సి. జాబితాలో ఉన్నాయి. జనాభాలో 23 శాతం ఉండేగా, 15శాతం రిజర్వేషన్లు అమలు అవుతోంది. అయ్యావార్లు దాసరి, బంబాల, కాటికాపరులు, గుర్రలవాళ్లు, మాదిగ బైండ్ల, డక్కలి, దొమ్మరి, పాములు, సిందు మాదిగ, వంటి దళిత కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి దయనీయ జీవితాలు సాగిస్తున్నారు. 80 లక్షల మంది దళితులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్లు అంచనా. ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశపెట్టిన రాజకీయ ప్రయోజనం ఉంటుందని దళితుల ఆత్మ గౌరవం పెరగాలంటే 'భూమిని జాతీయం' చేయాలని భారతరత్న రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ ఏనాడో పేర్కొన్నారు. 118 నియోజక వర్గాల్లో 1110 దళిత కుటుంబాల చొప్పున అంటే 1,29,800 కుటుంబాలకు ఈ పథకం క్రింద రూ



10 లక్షలు అందిస్తామని గత ప్రభుత్వం ప్రటించింది. కాని ఎప్పటిలోగా అందిస్తామన్న విషయంపై నాటి ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. రెండవ దశలో 8శాతం దళిత కుటుంబాలకు లబ్ది చేకూరుస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. 17 లక్షల దళిత కుటుంబాలకు లబ్ది చేకూరాలంటే ఎన్ని ఏళ్లు పడుతుందో ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 17 లక్షల 700 కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్లో కేటాయించింది. అన్ని కోట్లు కేటాయించిన దళిత బంధు పథకం కింద దళితులు రూ. 10 లక్షలు లబ్ది చేకూరలేదు. దళితులకు 10 లక్షల లబ్ది చేకూరగా ప్రజా ప్రతినిధులు 30 శాతం దండుకున్నారన్న ఆరోపణలు అప్పట్లో బలంగా వినిపించాయి. 27 ఎప్రిల్ 2023జరిగిన విస్తృత సమావేశంలో పాల్గొన్న నాటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్.కొందరు శాసన సభ్యులు 30శాతం తీసు కున్నట్లు తన దృష్టికి వచ్చిందని బహాటంగా ప్రకటించారు. పథకం దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టినప్పటికీనఈ లక్ష్యాలు పూర్తిస్థాయిలో సాధించలేదని చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ 9న అధికారాన్ని చేపట్టింది. 10 నెలలు గడిచిన దళితబంధు పథకాన్ని కొనసాగిస్తామని దళితుల ఆర్థిక పురోభివృద్ధికి పాటు పడుతామని అధికారికంగా ప్రకటన చేయలేదంటే పథకం అమలుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో 17,700 కోట్లు కేటాయించినా దళితులకు 10 లక్షల అందచేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 తాత్కాలిక బడ్జెట్‌ను గత ఫిబ్రవరిలో ప్రవేశ పెట్టినప్పటికి దళిత బంధు పథకం కోసం కేటాయింపులు చేయలేదు. జూలై 23 నుంచి ఆగస్టు 2 వరకు జరిగిన అసెంబ్లీ సమా వేశాల సందర్భంగా 2024-25సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు కోసం నిధులు కేటాయించలేదు. దీంతో పథకం అమలు కొనసాగే పరిస్థితి కనిపించడం లేదన్న ఆందోళనలో మునిగిపోయారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న 18 వేల కోట్ల రూపాయల ఆదాయం జీత భత్యాలకు అప్పుల వడ్డీలకు ఇతర సంక్షేమ పథకాల అమలు కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నెల వస్తుందంటే నిధులు ఎలా సమాకూర్చుకోవాలన్న ఆందోళన ప్రభుత్వ పెద్దలకు తలనొప్పిగా మారింది. దళితబంధు పథకం అమలుపై నీలి నీడలు అలుముకున్నాయి. దళిత బంధు కొనసాగేనా తమ జీవితాల్లో వెలుగులు నిండేనా అనుమానాలు ఆ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. ●




శ్రీ చైతన్న విద్యాసంస్థల అధినేత దివంగత బి.ఎస్.రావు సతీమణి చైర్‌పర్సన్ బొప్పన ఝాన్సీ లక్ష్మీభాయి జన్మదినోత్సవం సందర్భంగా బుదవారం విజయవాడ బందరురోడ్డు ఎదురుగా రక్తదాన శిభిరం ప్రారంభంలో మద్దినేని మురలీకృష్ణ తదితరులు (విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్త)

## టీటీడీ చైర్మన్‌గా బొల్లినేని రాజగోపాల్ నాయుడు మర్యాదపూర్తకంగా కలిసి నసందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ నవంబర్ 6 ప్రభాతవార్త:** టీటీడీ నూతన పాలకమండలి కొత్త అధ్యక్షుడు బీఆర్ నాయుడు 17 మంది సభ్యులు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వారు బాధ్యతలు స్వీకరించారు. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ కూడా బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టీటీడీ చైర్మన్‌బొల్లినేని రాజగోపాల్ నాయుడుని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు శుభాకాంక్షలను కూడా తెలియజేయడం జరిగింది నూతన బోర్డులో టీడీపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు సభ్యులుగా నియమితులయ్యారు. జ్యోతుల నెహ్రూ,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎంఎస్ రాజు స్థానం దక్కించుకున్నారు. నూతన బోర్డులో సభ్యులుగా నియమితులైన ఎంఎస్‌రాజు కూడా ఎమ్మెల్యే తంగిరా సౌమ్య మర్యాదపూర్వకంగా వీరిని కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తంగిరాల సౌమ్య వారి కుటుంబ సభ్యులతో శ్రీవారిని దర్శించుకున్నారు తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అధికారులు వారికి పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉత్కర్ష ఎస్ఎఫ్బీ సస్టైనబిలిటి రిపోర్ట్ విడుదల

**విజయవాడ, నవంబర్ 6, ప్రభాతవార్త :** 2023-24 ఆర్థిక సంవత్సరానికి తమ సస్టైనబిలిటి రిపోర్టును విడుదల చేస్తున్నట్లు ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ గోవిందసింగ్ ప్రకటించారు. యూ సస్టైనెబిలిటి రూపొందిన ఈ సమగ్ర నివేదిక, స్థిరమైన అభివృద్ధి, బాధ్యతాయుతమైన బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడంలో బ్యాంక్‌యొక్క వ్యూహాత్మక కార్యక్రమాలు విజయాలను హైలెట్ చేసిందన్నారు. ఈ నివేదిక మన కాలంలోని పర్యావరణ, సామాజిక సవాళ్లను పరిష్కరిస్తూ సిస్థిరంగా, సమ్మిళిత ఆర్థిక పర్యావరణ వ్యవస్థను పెంచడానికి మా అంకితభావం వెల్లడిస్తుందన్నారు.

## ఏపి పారామెడికల్ బోర్డు అధ్యక్షునిగా దేవరపల్లి శాంతికుమార్



**విజయవాడ, నవంబర్ 6, ప్రభాత'వార్త' :** గవర్నమెంట్ హాస్పటల్ విజయవాడ ఆంధ్రప్రదేశ్ అల్లైడ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్ కౌన్సిల్‌లో బోర్డు సెక్రటరీ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారామెడికల్ బోర్డు ప్రైవేట్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా దేవరపల్లి శాంతికుమార్ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్టేట్ అల్లైడ్ హెల్త్ ప్రసన్న కౌన్సిల్ ఏర్పడిన తరువాత మొదటి అసోసియేషన్ మీటింగ్ ఏర్పాటు చేసికొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చిమ్మనేని రామకృష్ణ, దయాకర్‌రెడ్డి లు గౌరవాధ్యక్షులుగా, వైస్ ప్రెసిడెంట్‌గా సురేష్ పాండ, డా ప్రభాకర్‌లు, సెక్రటరీగా కొండేటి రాజు, జాయింట్‌సెక్రటరీగా టి శ్రీనివాస్, ట్రెజరర్‌గా టి రమేష్ ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా బోర్డు సెక్రెటరీ బి సుమైల పాల్గొని మాట్లాడుతూ నూతన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంటినెంటల్ హాస్పటల్స్‌కు నాలుగుసార్లు జెసిఐ గుర్తింపు



**అమరావతి, నవంబర్ 6, ప్రభాత'వార్త' :** నాలుగుసార్లు జెసిఐ గుర్తింపు పొందిన ఏకైక హైదరాబాద్ హాస్పటల్ కాంటినెంటల్ హాస్పటల్స్ అని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా గురు ఎన్ రెడ్డి అన్నారు. అత్యాధునిక, అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన ఉన్నతమైన వైద్యసేవలందిస్తున్న తమ కాంటినెంటల్ హాస్పటల్స్‌కు మరోమారు ఇంటర్నేషనల్ గుర్తింపు రావడం సంతోషంగా వుందని, దీంతో తాము మరింత నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా వైద్యరంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, శాస్త్ర సాంకేతికతలను అందిపుచ్చుకుని సేవలందిస్తామన్నారు.

## బజాజ్ ఫిన్‌సర్వ్ కన్జప్షన్ ఫండ్ ప్రారంభం

**అమరావతి, నవంబర్ 6, ప్రభాత'వార్త' :** బజాజ్ ఫిన్‌సర్వ్ కన్జప్షన్ ఫండ్ ప్రారంభించినట్లు బజాజ్ ఫిన్‌సర్వ్ ఎఎంసి సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఇది కన్జప్షన్ థీమ్ అనుసరించి ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీం, నవంబర్8న సబ్‌స్క్రిప్షన్ తెరుస్తామన్నారు. కొత్తఫండ్ ఆఫర్ వ్యవధి నవంబర్ 22 న ముగుస్తుందన్నారు. బజాజ్‌ఫిన్‌సర్వ్ కన్జప్షన్ ఫండ్ అనేది ట్రూఫుల్ లేబుల్ ఫండ్, ఇది అభివృద్ధి చెందుతున్న కన్జప్షన్ మెగాట్రెండ్లతో సమలేఖనం చేయబడిన కన్స్యూమర్ గూడ్స్, హెల్త్‌కేర్, రియల్టీ, టెలికాం, పవర్ సర్వీసెస్ వంటి రంగాల్లో వ్యూహాత్మకంగా పెట్టుబడి పెడుతుందన్నారు.

## నేడు ఎఎంటికె దర్బార్‌లో అజ్మీర్ ఖ్వాజా బాబా ఛట్టీ షరీఫ్

**ఎ కొండూరు, నవంబరు 6, ప్రభాతవార్త :** రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో వేంచేసి ఉన్న సుల్తాన్ ఎ హింద్ అతా ఎ రసూల్ హుజూర్ హజరత్ సర్కార్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ హసన్ చిష్తి సంజరి అజ్మీరి గరీబ్ నవాజ్ దస్తగీర్ బేకసా (ర.అ) సూఫీ మహాత్ముల ఛట్టీ షరీఫ్ కార్యక్రమాన్ని అలుపెరుగని అన్నదాత నజీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అహ్మదుల్ షరీఫ్ షాతాజ్ ఖాదరీబాబా ఆశీస్సులతో ఈ నెల 7న గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాబా ఆధ్యాత్మిక వారసుడు ఎఎంటికె దర్బార్ బాజే ఎ బాగ్దాద్ పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బుధవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా బాబా వారి భక్తులకు మహా అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీమలపదు దర్బార్ అండ్ దర్గా పీఠాధిపతి ఖాజా బాబా తెలిపారు.

## టిటిడిలో ముస్లీంమైనార్టీలకు స్థానం కల్పించి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాలి : అల్తాఫ్ రజా బాబా వినతి

**ఎ కొండూరు, నవంబరు 6, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో ముస్లీం మైనార్టీ వర్గాలకు స్థానం కల్పించాలని ఎపి రాష్ట్ర అహలెసున్నత్ జమాత్ కో కన్వీనర్ ముహమ్మద్ అల్తాఫ్ రజా ఖాద్రీ బాబా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డులో హిందూ సోదరులకు అవకాశం ఉన్నప్పుడు టిటిడిలో ముస్లీంలకు స్థానం ఉండకూడదా అని అల్తాఫ్ రజా బాబా ప్రశ్నించారు. వెంకటేశ్వరస్వామి బీబీ నాంచారమ్మ అనే ముస్లీమ్ మహిళను వివాహమాడి 700ఏళ్ల చరిత్ర వాస్తవం కాదా అని మరి అటువంటి సమయంలో ముస్లీంలకు హక్కు లేదా అని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం రాయలసీమ ప్రాంతం నుండి ఉగాది పండుగ సందర్భంలో అధిక శాతం ముస్లీంలు వెంకటేశ్వరస్వామి బీబీ నాంచారమ్మను సందర్శించడం నిజం కాదా అని బాబా ప్రశ్నించారు. భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమాల్లో ఇప్పటివరకు ప్రతి అభివృద్ధిలో ముస్లీంల పాత్రను మర్చిపోకూడదని అల్తాఫ్ బాబా హితవు పలికారు. ఇక్కడ హిందూ ముస్లీం అనే బేధం ఎన్నడూ లేదని ఎందుకంటే అయ్యప్ప స్వాములు ప్రతి ఒక్కరు షర్ఫుద్దీన్ బాబా ఓవర్ స్వామి దర్గా దర్శించుకోవడం సాంప్రదాయంలో భాగంగా ఇస్లాం సాంప్రదాయ ప్రకారం చాదర్ పూలు సమర్పించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా బ్రహ్మంగారి ప్రియశిష్యుడైన సయ్యద్ సాబ్ సిద్దయ్య అనుబంధం సేవను అలాగే భద్రాచలం రాముల వారికి హైదరాబాద్ నవాబులు కళ్యాణం, ఆనాటి నుండి నేటి వరకు సాంప్రదాయంగా పట్టువస్త్రాలు తలంబ్రాలు రాముల వారికి సేవలు చేయడం నిజం కాదా ! అలాగే భక్తుడైన కబీర్‌దాస్ చరిత్రను భక్తిని ఎవరైనా మర్చిపోగలరా ! హిందూ దేవుళ్లే ముస్లీ మైనార్టీలను దగ్గర చేర్చుకుని వరాలు కురిపిస్తుండగా ముస్లీంలను ద్వేషించడం హాస్యాస్పదమని అనేక మంది దక్షిణ భారతదేశంలో హిందువులు సైతం దర్గా పేర్లు పెట్టుకుని మతసామరస్యం చోటు చేసుకుంటున్నారని, మొహర్రం పీర్ల పండుగలో అనేక మంది హిందువులు పీర్లు అగ్ని గుండాల్లో ఏర్పాటు చేసి భక్తిని చాటుకున్నారని వక్ఫ్‌బోర్డులో హిందువులకు దేవస్థానాల బోర్డుల్లో ముస్లీంలకు అవకాశం కల్పించి భిన్నత్వంలో ఏకత్వం నినాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని బాబా ఆశించారు. అందువల్ల టిటిడి బోర్డులో ముస్లీం మైనార్టీలకు అవకాశం కల్పించాలని ఈ సమస్యపై ప్రధాని మోడీని హోమ్ మంత్రి అమిత్‌షాను త్వరలో కలువనున్నట్లు రాష్ట్ర అహలెసున్నత్ జమాత్ కో కన్వీనర్ అల్తాఫ్ రజా బాబా తెలిపారు.

# విజయవాడ వార్త

## కాలువలలో వ్యర్థాలు వేయకుండా చూడండి

### -మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ కార్పొరేషన్,నవంబరు 6,ప్రభాతవార్త : కాలువల్లో ఎటువంటి వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం బోటుపైన ఆయన బందరు కాలువలో పర్యటించి,కాలువలో ఉన్న వ్యర్థాలను పరిశీలించారు.కాలువల్లో ఎటువంటి వ్యర్థాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు,కాలువలను పరిశుభ్రంగా చూసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాలువల్లో గుర్రపుడెక్కలు పెరగకుండా, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు.

## ఇంటి భద్రత కోసం ఎల్‌హెచ్ ఎంఎస్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోండి : సిపి రాజశేఖరబాబు



**విజయవాడ క్రైం,నవంబరు 6,ప్రభాతవార్త :** మీ ఇంటి భద్రత కోసం వెంటనే లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకొని, పోలీసు నిఘా కెమేరాల కోసం రిక్వెస్టు పంపమని నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టం పోస్టర్,ప్రచార రథంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాళం వేసిన ఇళ్ళల్లో ఏ మాత్రం అలికిడి జరిగినా వెంటనే కంట్రోల్ రూంకు,సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందుతుందని, వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని నేరం జరుగకుండా నియంత్రిస్తారన్నారు. పోలీస్ నిఘా కెమేరాల కోసం యాప్ ద్వారా రిక్వెస్ట్ పంపిన వెంటనే పోలీసులు మీ ఇంటి వద్దకు వచ్చి ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమేరాలను ఉచితంగా అమర్చుతారని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఇంటిలోకి ప్రవేసిస్తే నిఘా కెమేరాల ద్వారా సమాచారం పోలీసులకు చేరుతుందని,కంట్రోల్ రూం లోని అలారం మోగుతుందని,పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.దీనికి గాను గూగుల్ ప్లే స్టోర్ ననుండి లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ వివరాలతో రిజిష్టరు అవ్వాలని, ఎప్పుడైనా ఇళ్ళకు తాళం వేసి ఊరికి వెళ్ళే సమయంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లో పోలీస్ వాచ్ రిక్వెస్ట్‌ను ఎంపిక చేఉకోవాలని,ఏ రోజు ఏ సమయంలో ఇంటి నుండి ఊరికి వెళ్ళనున్నారో,తిరిగి ఎప్పుడు వస్తారో పూర్తిచేసి మెసేజ్‌ను పంపాలని లేదా 9440906878కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు. దీనిని విరివిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.సదరు పోస్టర్‌ను సిపి రాజశేఖరబాబు చేతుల మీదుగా క్రైం ఎడిసిపి రాజారావు,ఇతర అధికారుల సమక్షంలో లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టం యొక్క పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రజారరథాన్ని ప్రారంభించారు.

## గుంతల మయంగా జుజ్జూరు రోడ్డు

**నందిగామ నవంబర్ 6 ప్రభాతవార్త:** నరకానికి ఆనవాళ్లు ఈ జుజ్జూరు రోడ్డు అని పలు గ్రామాలప్రజలతో పాటు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరులపాడు మండలంలోని



పలు గ్రామాల వారితోపాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎర్రిపాలెం, మధిరకు ప్రయాణం చేయాలంటే ఈ జుజ్జూరు రోడ్డే ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఈ రోడ్డు నుంచి అనునిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయని వీటితో పాటు పట్టణ పరిధిలో ఉన్న ప్రధానమైన పలు కాలేజీలు, స్కూల్స్ ఈ ప్రధానరోడ్డు వైపే ఉంటుడ చేత అధ్యాపకులు ప్రభుత్వ అధికారులతో పాటు స్కూల్ బస్సులు పలువురు విద్యార్థిని విద్యార్థులతో పాటు పలు ద్విచక్ర వాహనదారులు మరియు పలువురు ప్రజల వారి వారి గమ్యస్థానాలకు చేరాలి అంటే ఇదే ప్రధాన రహదారి అగుటచే ఈ మార్గం గుండా వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు తేలికపాటి వర్షానికే అంతా గుంతల మయంగా మారడంతో పాటు ఆ పడిన వర్షపు నీరు గుంతలను నిలిచిపోవడతో అవి ఎంత లోతు ఉన్నది కూడా తెలియని పరిస్థితి నెలకొన్నాయి. ఆ గుంతలలో పలు రాళ్ల రప్పల తో నిండిపోయి ఉండుట ఆ గుంతలలో తెలియక పలువురు వాహనదారులు ఆ గుంతలలో పడిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రజలు తెలియజేస్తున్నారు. గతంలో పాలించిన నియోజక వర్గ వైసిపినాయకులు ఆ రోడ్డు కాంట్రాక్టర్కు నాయకులకు కమిషన్లు కుదరపోవడంతో ఆ రోడ్డు కిలీమీటర్ మేర అసంపూర్తిగా వదిలేయడం జరిగిందని విమర్శలు బహిరంగంగానే వినిపించాయి. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజల ఓట్లు దండుకోవటం కోసం నియోజకవర్గ వైసిపి నాయకులతో పాటు స్థానిక వైసిపి నాయకులు ఆ రోడ్డుపై హడావుడిగా తారుతో రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు. అయితే ఇదిగో రోడ్డు వేస్తున్నాం అదిగో రోడ్డు వేస్తున్నామని కల్లబొల్లి కబుర్లు చెప్పిగత పాలకులు కాలం వెళ్లబుచ్చారని ప్రజలు అంటున్నారు. ఆ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే నరకానికి ఆనవాళ్లేనని పలు వాహనదారులతో పాటు పలువురు ప్రజలు తెలియజేస్తున్నారు. నేడు అధికారం చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వమైన త్వరితి గతిన ఆ రోడ్డు పనులు చేపట్టాలని ఆ రోడ్లును తాత్కాలిక రోడ్డుపనులు చేయకుండా ఆ జుజ్జూరు రోడ్డును శాశ్వత యుద్ధ ప్రాతిపదికన మీద వేయించి పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామ ప్రజలు ను ఆ నరక యాతను నుంచి కాపాడాలని ఆర్ అండ్ బి పి ఆర్ అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యేని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జగనన్న కాలనీ లో సదుపాయాలు కల్పించుకుండా ఇళ్ల నిర్మాణాలు ఎలా

### -వెలవెల బోయిన గృహ నిర్మాణ శాఖ లబ్దిదారుల అవగాహన సదస్సు...

### -సమాచారం ఇవ్వని అధికారులు సదస్సుకు హాజరుకాని లబ్దిదారులు...

కంచికచర్ల నవంబర్ 6 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అధికారులు నిర్వహించిన గృహనిర్మాణ లబ్దిదారుల అవగాహన సదస్సు బుధవారం నాడు కంచికచర్ల పంచాయతీ కార్యాలయంలో పేలవంగా కొనసాగింది. ఈ సదస్సుకు పట్టుమని పాతికమంది కూడా హాజరుకాని గృహ నిర్మాణ లబ్దిదారులు. సదస్సుకు హాజరైన సుమారు 35



మందిలో ఏడు లేక ఎనిమిది మంది మాత్రమే లబ్దిదారులు ఉండగా మిగిలిన వారు సచివాలయ ఉద్యోగులు మరియు డ్వాక్రా మహిళలు ఉన్నారు. దీంతో సదస్సు ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. అయినప్పటికి సదస్సుకు హాజరైన మండల అభివృద్ధి అధికారి గ్రామ సర్పంచ్, గృహ నిర్మాణ సంస్థఏ ఈ పంచాయతీ కార్యదర్శి సదస్సును ఆ విధగానే కొనసాగించారు. ఈ సందర్భంగా ఏ ఈ మరియు మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్దిదారులందరూ పిఎంఏవై 1.0 ఈ సంవత్సరం డిసెంబర్ 31,2024 తో ముగుస్తున్నందున లబ్దిదారులందరూ ఈలోగా నిర్మాణదారులు తమ గృహాలను నిర్మించుకోవలసినదిగా కోరారు. ఈలోగా నిర్మించుకోని యెడల ప్రభుత్వం నుంచి రావలసిన సబ్సిడీ 1,80,000/- వర్తించదని తెలియజేశారు. అంతేకాకుండా పీఎంఏవై 1.0 లో గృహములు మంజూరు అయిన లబ్దిదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ పిఎంఏవై 2.0 లోకి మార్చబడరని తెలియజేశారు. ఎవరైనా బేస్మెంట్ స్టేజ్లో ఆగి ఉన్నవారు మార్చి 2025 లోపల పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఎవరైతే రూఫ్ లెవెల్ స్లాబ్ స్థాయిలో ఉన్నవారు డిసెంబర్ 31. 2024 పూర్తి చేయాలని కోరారు. ఎవరైతే లబ్దిదారులు మార్చి 2025లోపల గృహాన్ని నిర్మించుకోవడం పూర్తి చేసుకోని ఎడల ఆ లబ్దిదారులు మార్చి 2025 తర్వాత నుండి వారి సొంత ఖర్చులతో గృహాన్ని నిర్మించుకోవలసి వస్తుందని కావున మార్చి 2025 లోపల గృహాన్ని నిర్మించుకోవడం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. గృహ నిర్మాణం లబ్దిదారుల అవగాహన సదస్సులో సదస్సుకు హాజరైన కొంత మంది లబ్దిదారులు అధికారులతో మాట్లాడుతూ జగనన్న కాలనీ కి ప్రభుత్వం కాని అధికారులు కాని సరైన సదుపాయాలు కల్పించకుండా ఇల్లు నిర్మాణం చేయాలని వత్తిడి తేవడం ఎంతవరకు సమంజసం అని కనీసం రోడ్డు సదుపాయం లేక నానా అవస్థలు పడుతున్నామని, అక్కడ నివసించే కొన్ని కుటుంబాలు కూడా వసతులు లేక తిరిగి వెళ్ళడం జరిగిందని తెలిపారు. మాకు త్రాగడానికి మంచినీరు కూడా లేదని వాడుకొనే నీరు కూడా ఉప్పగా ఉండటంతో ఏమి చేయాలో అర్థం కావడంలేదు అని అన్నారు. జగనన్ను కాలనీలోని కంప చెట్లు , ముళ్ళ పొదలు ఏర్పడి రాత్రి పగలు తేడా లేకుండా పాములు సంచరిస్తున్నయని, కనీసం వారానికి రెండు రోజులు అయినా మాకు మంచినీరు సరఫరా చేయాలని అధికారులను కోరారు. కరెంటు పోల్స్ అయితే ఉన్నాయి కానీ వాటికి లైట్లు మాత్రం లేవు అని జగనన్న కాలనీకి వెళ్ళే రోడ్డులు గుంటలు పడి పూర్తిగా ధ్వంసమయ్యాయని వాటిని శ్వాసత పరిష్కారం రోడ్డు ఏర్పాటు చేయాలని, మంచి నీరు సరఫరాకు మంచినీటి పైపులు ఏర్పాటు చేస్తే మీరు ఇలా సమావేశాలు పెట్టనవసరం లేదని అందరూ ఇల్లు నిర్మాణం చేసుకుని, ఇక్కడ నుంచి వెళ్లిన లబ్దిదారులు వెంటనే వస్తారని జగనన్న కాలనీ లబ్దిదారులు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీకుమారి సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ హౌసింగ్ ఏఈ ఎంపిటిసి సభ్యులు నన్నపనేని నరసింహారావు, కార్యదర్శి బ్రహ్మం, సీనియర్ అసిస్టెంట్ రామారావు మాజీ ఎంపిటిసి సభ్యులు వేల్పులు శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది.

## కొత్త డిజైర్ ప్రీబుకింగ్స్ ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 6, ప్రభాత'వార్త' :** డిజైర్ బ్రాండ్ వారసత్వంగా కొత్తతరం డిజైర్ ప్రీబుకింగ్స్‌ను ప్రారంభించినట్లు భారతదేశంలో ప్రముఖ ప్యాసింజర్ వాహన తయారీదారు మారుతి సుజుకి ఇండియా లి మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థోబెనర్జీ ప్రకటించారు. ఆధునిక పవర్ ట్రైన్ ఆప్షన్స్‌ను జోడించడం ద్వారా సాటిలేని విలువ ప్రతిపాదనతో భారతీయ మార్కెట్‌కు సాటిలేని వాహనమందిస్తున్నామన్నారు.

## నెల రోజుల లోపు అందుబాటులోకి తీసుకురండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 6,ప్రభాతవార్త:** ఆటోనగర్ గార్బేజి ట్రాన్స్ఫర్‌లో కాటాను ఒక నెల లోపు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఆటోనగర్‌లో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను పరిశుభ్రంగా ఉంచాలని, కాటాను ఒక నెలలో అందుబాటులోకి తీసుకురావాలని,పరిరక్షణ కోసం రైలింగ్స్,గోడను నిర్మించాలని అధికారులను ఆయన ఆదేశించారు.



బుధవారం తన పర్యటనలో భాగంగా ఆయన ఆటోనగర్,బెంజిసర్కిల్ తదితర ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బెంజి సర్కిల్ వద్ద ఉన్న ఫ్లై ఓవర్ క్రింద జరుగుతున్న సుందరీకరణ పేనలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే బెంజి సర్కిల్ ప్రాంతంలో ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు జరగాలని దానికనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ఇంఛార్జి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు,సూపరింటెండింగ్ ఇంజనీర్‌లు పి.సత్యన్నారాయణ, పి.సత్యకుమారి,ఇతర శానిటరీ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కులలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి : మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 6,ప్రభాతవార్త:** పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనం లోని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ గదిలో ఉద్యానవనాలపై పార్క్ సూపర్‌వైజర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులలో నిరంతరం హరితాన్ని పర్యవేక్షిస్తూండాలని, పరిశుభ్రతలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పార్కులో ఆటపరికరాలు ఏమైనా పాడైతే ఇంజనీరింగ్ సిబ్బందితో సమన్వయంతో పార్కులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని,ప్రజలు పార్కులలో గడిపే ఆ సమయాన్ని ఆనందకరంగా గడిపేటట్లు చూసుకోవాల్సిన భాధ్యత పార్క్ సూపర్‌వైజర్‌దేనన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,పార్క్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో స్వల్పదానంతో అపరిమిత పుణ్యఫలం

### -ధర్మప్రచారకులు చిట్టా లక్ష్మీనరసింహాశాస్త్రి

**జగ్గయ్యపేట, నవంబర్ 6, ప్రభాతవార్త :** అత్యంత శుభప్రధమైన కార్తీకమాసంలో చేసే స్వల్పదానంతో అపరిమిత పుణ్యఫలం లభిస్తుందని శ్రీగాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, ధర్మప్రచారకులు చిట్టా లక్ష్మీ న్మనరసింహాశాస్త్రి ప్రవచించారు. పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో బుధవారం అయ్యప్ప దీక్షాస్వాములకు ఏర్పాటుచేసిన సద్దిని చిట్టా లక్ష్మీ న్మనరసింహాశాస్త్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నప్రసాద వితరణ మహాయజ్ఞం లో భాగస్వాములైన వారందరికీ ఎన్నోరెట్ల పుణ్యం ప్రాప్తిస్తుందన్నారు. ఇలాంటి ధార్మిక



కార్యక్రమాలను నిర్వహించేవారు భగవంతునికి ప్రీతిపాత్రులవుతారన్నారు. తొలుత లక్ష్మీ న్మనరసింహాశాస్త్రి అయ్యప్పస్వామి, గురు రాఘవేంద్రస్వామి, గణపతి-సుబ్రహ్మణ్యస్వాములు, మాలికపురతమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పట్టణ ప్రముఖులు శ్రీరాం ధనుంజయ కూడా పాల్గొన్నారు. లక్ష్మీ న్మనరసింహాశాస్త్రికి ఆలయ కమిటి ప్రతినిధులు మర్యాదపూర్వక సత్కారంచేశారు. తొలిరోజు దాత చింతా వెంకటశేషానందం, చింతా నాగేశ్వరరావు, పంతంగి వెంకటేశ్వరరావు, చౌడవరపు మల్లిఖార్జునరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి కొత్తమాసు రామారావు, రెవిన్యూ అధికారి ఏలూరి రాంబాబు, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, బిసి నేత దేవరకొండ శ్రీనివాసరావు, కమిటి సభ్యులు, గురుస్వాములు పాల్గొన్నారు.

## శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి భక్తి గీతాల సిడి ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, నవంబర్ 6, ప్రభాతవార్త :** రు. అమ్మవారి ప్రాశ్చస్త్యాన్ని అద్భుత సాహిత్యం శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారిని కీర్తిస్తూ కైకలూరు తో రచించటంతోపాటు గీతాలాపన చేయటం విశేషమని రాజగోపాల్ అభినందించారు. ముస్లింగా జన్మించినా హిందూత్వంపట్ల, అమ్మవారి వైభవంపట్ల భక్తిపార వశ్యం కలిగివుండటం విశేషమ న్నారు. కాగా కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకు లు గెల్లా వైకుంఠేశ్వరరావు, ఏపి ఎంపిఏ అధ్యక్షుడు కెవి రమేష్,



విద్యాంజలి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపాల్ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ధర్మకర్త, సయ్యద్ జమీల్ అహ్మద్ స్వయంగా రచించి, జెఆర్‌సి విద్యాసంస్థల కార్యదర్శి పెనుగొండ స్వరపర్చిన భక్తిగీతాల సిడిని బుధవారం జగ్గయ్యాపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ఆవిష్కరించా రాజేష్, కైకలూరు టిడిపి నేతలు పైడిమర్రి మాల్యాద్రి, వెంకటస్వామి, విజయ్ పాల్గొన్నారు.

## జెఎస్‌డబ్ల్యులో రెండు కొత్త 7సీటర్ వేరియంట్స్

**విజయవాడ, నవంబర్ 6, ప్రభాత'వార్త' :** రెండు కొత్త 7సీటర్ వేరియంట్స్ హెక్టర్ ప్లస్ 7సీటర్ విభాగంలో సెలక్ట్‌ప్రో మరియు స్మార్ట్‌ప్రోను మార్కెట్లో ఆవిష్కరించినట్లు జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ అధికారి సతీందర్ సింగ్ బజ్వా ప్రకటించారు. ప్రీమియం ఎస్యఉవి అనుభవాన్ని కోరుకునే కస్టమర్లకోసం విశాలమైన విలక్షణమైన ఆప్షన్‌ను అందించేలా సివిటి ట్రాన్స్‌మిషన్‌తో జతకలిసిన 1.5టి పెట్రోల్ ఇంజిన్ ద్వారా ద సెలక్ట్‌ప్రో సాఫీ, సమర్థమైన డ్రైవింగ్ అనుభవం, 2.0లీ డిజిల్ ఇంజిన్‌తోమద్దతు చేయబడిందన్నారు. దస్మార్ట్‌ప్రో వేరియంట్ 6 స్పీడ్ మేన్యువల్‌ట్రాన్స్‌మిషన్‌తో ఇంధనసామర్థ్యాన్ని మరియు టార్క్‌ను అందిస్తుందన్నారు.

# నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ముఖ్యంగా స్టేషన్‌రోడ్డు, శృంగేరిశంకరమఠం, ప్రధాన వీధుల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి రోజూ తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలియజేశారు. స్థానికులు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. శృంగేరి శంకరమఠం వీధిలో వెళ్ళాలంటే ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించి దేవాలయం పవిత్రతను కాపాడేందుకు భారీ సంఖ్యలో మొక్కలను నాటామన్నారు. ప్రజల అవసరాల కోసం సులభ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తామని



ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కొమ్మాలపాటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు...**

టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీని ఎన్నికలలో గెలిపించిన ఘనత కొమ్మాలపాటికి దక్కుతుందన్నారు. పార్టీ బలోపేతం చేసేందుకు వారు చేస్తున్న కృషికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో తొలుత కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే అరవింద్‌బాబు మిఠాయిలను పంచిపెట్టారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50లక్షల చెక్కును ప్రత్తిపాటి ద్వారా చంద్రబాబుకు అందించిన తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, నవంబర్6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పానికి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో తాము సైతం అంటూ ముందుకొచ్చిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందనలు తెలియచేశారు. ప్రత్తిపాటి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన పార్టీ నేతలు గడ్డం బుచ్చారావు, మువ్వా నరేంద్ర, బొబ్బా సాంబశివరావు, గడ్డం శివశంకర్, కోట సత్యనారాయణ, కోట అనూష, గడ్డం రాఘవచౌదరి, పివి సుబ్రహ్మణ్యంలు ముఖ్యమంత్రి



సహాయనిధికి రూ 50లక్షల చెక్కును ప్రత్తిపాటి చేతులమీదుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు. అదేవిధంగా సిసి ఫ్యాక్టరీ నిర్వాహకులు సాదినేని నాగేశ్వరరావు, ఎస్ నాగేశ్వరరావు, రేణుక తదితరులు రూ10లక్షల చెక్కును అన్నక్యాంటీన్ల నిర్వహణకు ప్రత్తిపాటి చేతులమీదుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందచేశారు. కేవలం 5నెలలో కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మంచి ప్రభుత్వానికి చేయూత నివ్వడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలను ప్రశంసించారు. చిలకలూరిపేటలో పార్టీనాయకులు, కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పార్టీని మరింత పటిష్టంగా చేయాలని వారికి సూచించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి చిలకలూరిపేట నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు.

## మండల ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయునుకు డాక్టరేట్

**యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస ఎంపిపిఎస్(ఏఎ) పాఠశాల ఎస్‌జీటి ఉపాధ్యాయుడు షేక్ జున్నూ సాహెబ్‌కు డాక్టరేట్ లభించింది. కాశ్మీర్‌కు చెందిన



గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు వారు దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ఈ డాక్టరేట్ ప్రధానం చేస్తుంది. తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాదులో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ఇంటర్ నేషనల్ శాంతీయుత సమావేశంలో పది రాష్ట్రాలకు చెందిన 50మందికి ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. జున్నూ మాస్టర్ గత 26సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే తమ పాఠశాలలోని చిన్నారులతోపాటు, ఇతర పాఠశాల లోని 18వేల మంది చిన్నారులకు అలాగే 700మంది ఉపాధ్యాయులకు చక్కని చేతిరాతపై ఉచిత శిక్షణ అందజేసారు. కరోనా విపత్ సమయంలోనూ సేవాకార్యక్రమాలు నిర్వహిం చారు. వీటిని గుర్తించిన సంస్థ విద్యావిధానం నందు ఈ అరుదైన డాక్టరేట్‌ను అందజేసి సత్కరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటి మినిస్టర్ ఆఫ్ యస్టనల్ ఎఫైర్స్ శ్రీలంకా యూత్ పార్లమెంట్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంటర్ నేషనల్ డిపార్టమెంట్ అహ్మద్ సాదిక్, మరో ముఖ్య అతిధిగా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యూత్ పార్లమెంట్ శ్రీలంక ముఫ్తీ మూన్, మెంబర్ ఆఫ్ మినిస్టీర్ టెలీకమ్యూనికేషన్ డాక్టర్ సంకేత్ సంపత్ ఖర్పుడే, జిహెచ్‌ఆర్‌టీ చైర్మన్ డాక్టర్ హెచ్‌ఆర్ రెహమ్మాన్ తదితర విశిష్ట వ్యక్తులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్‌పోటీల రాష్ట్ర జట్టుకు ఎంపికైన వేద పాఠశాల విద్యార్థి

**చిలకలూరిపేట, నవంబర్6, ప్రభాతవార్త:** నెట్‌బాల్ పోటీల రాష్ట్ర జట్టుకు పట్టణంలోని వేదపాఠశాలకు చెందిన విద్యార్థి సిహెచ్ విష్ణు ఎంపికయ్యారు. గుంటూరుజిల్లా స్కూల్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అండర్ 19బాలుర విభాగంలో జరిగిన పోటీలలో పాల్గొని విశేష ప్రతిభను కనపరిచి రాష్ట్ర జట్టుకు విష్ణు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా





పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి విష్ణును అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఇన్‌చార్జి శ్రీలక్ష్మి, ఆపరేషనల్ హెడ్ జోసెఫ్, ఇన్‌చార్జి టీనా, వ్యాయామ ఉపాధ్యాయుడు పి మనోహర్, పాఠశాల ఉపాధ్యాయబృందం విష్ణును అభినందించారు.

## పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించండి : డిఎస్పీ శ్రీనివాసరావు

**అమృతలూరు, నవంబర్ 6, ప్రభాత వార్త:** పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు పోలీస్ అధికారులకు ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా డిఎస్‌పి శ్రీనివాసరావు బుధవారం అమృతలూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం డిఎస్‌పి విలేకర్లుతో మాట్లాడుతూ శాంతి, భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీస్




సిబ్బంది విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఆదే విధంగా ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపామన్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ కార్యాలయం ఆవరణలో చెట్లు నాటారు. కార్యక్రమంలో చుండూరు సిఐ సిహెచ్‌ఎల్‌ఎన్ శ్రీనివాసరావు, ఎస్‌ఐ జానకి అమరవర్ధన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వైద్యశాలలో వీర్యం ద్వారా లింగ నిర్ధారిత పుట్టిన దూడల ప్రదర్శన

**కొల్లూరు, నవంబరు 6 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని పశువైద్యశాలలో లింగ నిర్ధారిత వీర్యము ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపిఎల్‌డిఏ సీఈవో డాక్టర్ శ్రీనివాసరావు కృషి విజ్ఞాన కేంద్రం నుండి డాక్టర్ యుగంధర్ గుంటూరు జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహారావు బాపట్ల జిల్లా డిఏహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్, చేబ్రోలు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బాలశంకర్ తెనాలి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.జనార్ధన్‌రావు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక కొల్లూరు పశు వైద్యులు డాక్టర్ యశ్వంత్, చలపతిరావు, శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, మరియు పారా సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగ నిర్ధారిత దూడల యజమానులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి వీర్యం వలన ప్రయోజనాలను వివరించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కొల్లూరు, నవవబరు 6 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని గౌడపాలెంకి చెందిన నాగుల నాగబాబు క్యాన్సర్ వ్యాధితో అనారోగ్యం బారీన పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు శొంఠి నాగరాజు నాయకత్వంలో వేమూరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు మురాల వాసుదేవ్ గౌడ్, నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు యేమినేని నాగవేణీ దృష్టికి రాగ విషయం తెలుసుకుని క్యాన్సర్ వ్యాధిగ్రస్తునకు పరామర్శించి కుటుంబం ఇబ్బంది పడుతున్న పరిస్థితులను చూసి బీసీ సంఘం నాయకులు అందరూ



కలిసి నాగబాబుకు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యేమినేని శ్రీనివాసరావు, వాకా హరిప్రసాద్, మట్ట అంజయ్య, గుర్రం నాగేశ్వరరావు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలులో విఫలమై డైవర్షన్ పాలిటిక్స్‌ను పవన్‌కళ్యాణ్ చేస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే

**నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త :** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి



ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు వాటిని మర్చిపోయేందుకు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలెండర్ల పేరుతో కేవలం రూ.2800 కోట్లు ప్రజలకు ఇస్తున్నట్లు ఇచ్చి విద్యుత్ ఛార్జీ భారాలను రూ.18 వేల కోట్లు మోపడం అన్యాయమన్నారు. ఒక యూనిట్ ధర రూ.1.90 పైసల నుండి ఒకేసారి రూ.4.30 పైసలకు పెంచడం దారుణమన్నారు. ఎన్నికల్లో విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన మాటలు ఏమయ్యాయన్నారు. ఉచిత ఇసుక కబుర్లు చెబుతున్నారని, వాస్తవంగా ఎక్కడా ఉచిత ఇసుక లేదన్నారు. నరసరావుపేటలో టన్ను రూ.1500లకు అమ్ముతున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఆకలి పస్తులు ఉండే పరిస్థితి నెలకొందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన ఒక్కరూపాయి ఇవ్వలేదని, దీంతో విద్యార్థులకు హాల్ టిక్కెట్లు విద్యాసంస్థలలో ఇవ్వడం లేదన్నారు. ఇటువంటి వాటిని మర్చిపోయే విధంగా 2004లో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కొనుగోలు చేసిన సరస్వతీ భూములపై యాగీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫారెస్ట్ బీట్ ఆఫసర్ వెంకటేశ్వరరావు అక్టోబర్ 26న ఫారెస్ట్ భూమికి, సరస్వతీ భూములకు మధ్య ఏడు మీటర్ల దూరం ఉందని చెప్పారన్నారు. అదే విధంగా తహశీల్దార్ క్షమారాణి సరస్వతీ భూముల్లో ఎటువంటి వాగులు, అసైన్డ్ భూములు లేవని అదే నెలలో చెప్పడం జరిగిందన్నారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద కొనుగోలు చేసిన భూములపై రాజకీయం చేస్తున్న పవన్‌కళ్యాణ్ ప్రభుత్వ భూములను ఫ్యాక్టరీ పెడతామని తీసుకున్న అంబుజ, మై హోమ్ తదితర సంస్థలను ఎందుకు ప్రశ్నించడం లేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు.

## స్విమ్మింగ్ పోటీల విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతుల పంపిణీ

**నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త :** స్విమ్మింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ ఫూల్‌లో పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాల బాలికల స్విమ్మింగ్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పోటీలలో పాల్గొన్న బాల బాలికలను ఆయన అభినందించారు. స్విమ్మింగ్ ఉత్తమమైన క్రీడ అన్నారు. రోజూ స్విమ్మింగ్ చేయడం వలన ఆరోగ్యం కలుగుతుందన్నారు. పల్నాడు జిల్లా నుండి





విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఏదో ఒక క్రీడలో రాణించాలన్నారు. స్విమ్మింగ్ పోటీల నిర్వాహకులు సురేష్‌కుమార్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఏయంజి విద్యార్థి ఎంపిక

**చిలకలూరిపేటటౌన్, నవంబర్6, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ కబడ్డీ అండర్19 కేటగిరిలో నెల్లూరు జిల్లా కావలిలో ఈనెల 6,7,8 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఏయంజి హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి బొంతా రాజు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి ఇటీవల బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరుజిల్లా కబడ్డీ సెలక్షన్స్‌లో విశేష క్రీడా ప్రతిభను కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాగా ఈ విద్యార్థిని ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, పాఠశాల హెచ్‌యం కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, ఉపాధ్యాయబృందం రాజును అభినందించారు.



## 12 నుంచి ఎన్‌ఆర్‌ఈజిఎస్ గ్రామ సభలు

**పెదకూరపాడు, నవంబర్ 6 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టే పనుల గుర్తింపుకు ఈ నెల 12 నుండి 22 వరకు 20 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు. 2025 26వ ఆర్థిక సంఘానికి సంబంధించి పనుల గుర్తింపు గ్రామ సభల ద్వారా జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్న పంచాయితీ కార్యదర్శులు, పంచాయితీ సర్పంచ్‌ల సమక్షంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా చేపట్టే పనులను గుర్తించాలని కోరారు. సచివాలయంలోని అన్నిశాఖల అధికారులు ఈ గ్రామ సభలో పాల్గొనాలని తెలిపారు.



## పిఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

**రాజుపాలెం, నవంబర్ 6 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

సందర్భంగా కెఎన్‌ఆర్ విద్యాసంస్థలు కొండమోడు పిఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందంతో కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్‌రావు, అధ్యాపకులు సాధినేని నరసింహారావు, వంగివరపు రాజా, యాకోబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మాలపాటి జన్మదిన వేడుకలు

**పెదకూరపాడు, నవంబర్ 6 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ స్వగృహంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రమేష్ కేక్ కట్ చేసి మిఠాయిలను నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి బెల్లంకొండ రామ్‌గోపాల్‌రావు, పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, తెలుగుయువత అధ్యక్షులు మక్కెన సాగర్, నియోజకవర్గ యువ నాయకులు నెల్లూరి మల్లికార్జున్, మహిళా నేతలు గంగినేని లీలావతి, షేక్.ముంతాజ్, నాదెండల కల్పన, మండల నాయకులు బండి అప్పారావు, గంటా పాపయ్య, బొంత హనుమంతరావు, అజీముల్లా, కనగండ్ల సర్పంచ్ కోరంపల్లి వెంకటరామయ్య, కోరంపల్లి నరేంద్ర, కోరంపల్లి వెంకటరావు, వేదులాపురపు మీరయ్య, ఏటుకూరి సురేష్, గల్లా శివ, గుండపనేని భాష, గుంటుపల్లి కోటేశ్వరరావు, జాగర్లమూడి రఘు, కోటపాటి నాగమల్లి, కంచర్ల సుధాకర్, బత్తుల నారాయణ, పెనుముచ్చు రమేష్, గోగులపాటి శ్రీను, కంచర్ల మార్కు, కంచర్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జంగా ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, నవంబరు 6 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యునిగా బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో జంగా కృష్ణమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల



ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్ పాల్గొని జంగాకు అభినందనలు తెలిపారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.

## పెండింగ్ బిల్లుల విడుదలతో ఎంతోమందికి న్యాయం చేశాం : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, నవంబర్6, ప్రభాతవార్త:** పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పెండింగ్ బిల్లుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఎంతో మందికి న్యాయం చేకూరుతుందని ఎమ్మెల్యే జీ.వీ అన్నారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు, రాష్ట్ర మంత్రివర్గానికి ఈ మేరకు ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం ఎమ్మెల్యే జీ.వీ ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ కక్షపూరిత వైఖరి వల్ల 2014–2019 మధ్య పనులు చేసి బిల్లులు రాక ఇంతకాలం ఎన్నో అవస్థలు పడ్డ కాంట్రాక్టర్లు, సబ్‌కాంట్రాక్టర్లకు కూటమి ప్రభుత్వ నిర్ణయంతో మేలు జరుగుతుందన్నారు. అలాగే మంత్రివర్గ ఆమోదం



పొందిన భూకబ్జా నిరోధక చట్టంతో ఇంతకాలం పేట్రేగిపోయిన వైకాపా భూ కబ్జాదారులకు ముకుతాడు పడుతుందని హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి : తెదేపా నాయకులు

**వినుకొండ, నవంబర్6, ప్రభాతవార్త:** పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం బుధవారం ముగిసింది. ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని స్తూపం సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాల వద్ద అనేక మంది పట్టభద్రుల నుంచి ఆఫ్‌లైన్ ద్వారా



దరఖాస్తులు స్వీకరించి సదరు రెవిన్యూ కార్యాలయంలో ప్రతి రోజు అందజేయడం జరిగినట్లు తెదేపా నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు భూపతి తెలియజేశారు. యువత భవిష్యత్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కూటమి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.వి సురేష్‌బాబు, చికెన్‌బాబు, సుబాని, కిషోర్, గోల్డ్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి : తెదేపా నాయకులు

**నూజెండ్ల, నవంబర్6, ప్రభాతవార్త:** గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు



కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెదేపా నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు గంగినేని బాబు అన్నారు. మండలంలోని కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీ లోతట్టుగా ఉండటం వల్ల ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలిచి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు ఉపాధిహామీ పథకం నిధులతో పనులు చేపట్టినట్లు నూజెండ్ల మాజీ సొసైటీ అధ్యక్షులు గంగినేని బాబు తెలిపారు. దీంతో కాలనీవాసులు కూటమి ప్రభుత్వ పరిపాలన, నాయకుల చిత్తశుద్ధికి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంచుమాటి నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**వినుకొండ, నవంబర్6, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం సీసాలు నిల్వ ఉంచి విక్రయిస్తున్న మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కొత్తమాసు రామును ఎక్సైజ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతని వద్ద ఉన్న 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ చెప్పారు.



## దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**గురజాల, నవంబరు 6 ప్రభాతవార్త:** దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మండల పాస్టర్స్ కమిటి కోరింది. పట్టణంలోని కింగ్‌డమ్ గాస్పల్ చర్చిలో బుధవారం వారు సమావేశమయ్యారు. దైవ సేవకులు ఐకమత్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ నగేష్‌కు వినతిపత్రం అందిచారు. పాస్టర్లకు ఇళ్లస్థలాలు కేటాయించి గృహాలు నిర్మించాలని, పాస్టర్లకు, చర్చిలకు, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు హనోక్‌నాయక్, కార్యదర్శి మధుబాబు, సలహాదారులు జయప్రకాష్, జాకబ్, డేవిడ్, పాస్టర్లు కోటిరెడ్డి, లాజరు, థామస్, మోషే, జాన్‌రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘసభ్యులకు నియోజకవర్గ స్థాయి జీవనోపాదులపై ఒకరోజు శిక్షణ

**యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త :** పొదుపు సంఘాల సభ్యులు వ్యక్తిగత రుణాల కోసం మహిళలను వ్యాపార వేత్తలుగా చేయటం కొరకు మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని టిటిడి కళ్యాణ మండపంలో గురువారం ఉదయం నియాజకవర్గ స్థాయిలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించుతున్నట్లు అదికారులు తెలుపుతున్నారు. ఈ శిక్షణాకార్యక్రమము పిడి డిఆర్‌డిఎ వారి అధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పిడి డిఆర్‌డిఎ బి బాలు నాయక్ ఎడిఎమ్ రామ్ ప్రసాద్, డిపిఎమ్ ఎల్‌హెచ్ సిహెచ్ శ్రీనివాసరావు, చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల డిఆర్‌డిఎ మరియు వెలుగు సిబ్బంది ఎపిఎమ్‌లు, సిసిఎస్‌లు, విఓఏలు మరియు మహిళా వ్యాపార వేత్తలు పాల్గొనటం జరుగుతుందన్నారు.

## కక్ష సాధింపులకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం

**వేమూరు నవంబరు 6 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలను గాలికి వదిలేసి వైసీపీ నాయకులపై కక్ష సాధింపులకు దిగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంక శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం వేమూరులో విలేఖర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పరిపాలనపై దృష్టి సారించకుండా కేవలం కక్ష సాధింపులకు పూనుకుంటుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగ ఉండే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ



తప్పుడు కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గుర చేస్తుందని విమర్శించారు. వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వ అరాచకాలకు భయపడే ప్రసక్తే లేదని లంక శ్రీనివాసరావు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలనపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హితవు పలికారు.

## అపరాల సాగు పంటలకు బీమా చేయించుకోవాలి

**అమృతలూరు, నవంబర్ 6, ప్రభాతవార్త:** రబీ కాలములో అపరాల పంటల సాగుకు రైతులు బీమా చేయించుకోవాలని ఎఓ వి.లోకేశ్వరి తెలిపారు. బుధవారం మండలంలోని బోడపాడు, ప్యాపర్రు గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎఓ లోకేశ్వరి మాట్లాడుతూ వరిపైరులో తెగుళ్ల నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు



చేపట్టడం వలన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, లేదా మీ సేవా కేంద్రం దగ్గర ఆధార్‌కార్డు, పట్టదారు పాస్‌బుక్, బ్యాంకు ఖాతానకలు తీసుకొని వెళ్లి పంటల బీమా చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బోడపాడు వైస్ సర్పంచ్ అశోక్‌కుమార్, ఎఇఓ ఐ.శ్రీకాంత్, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో 6గురు ముద్దాయిలకు జైలు శిక్ష

## -4గురికి 5ఏళ్లు కఠిన కారాగాగ శిక్ష..రూ.2వేలు జరిమానా -ఇద్దరికీ 1ఏడాది సాధారణ కారాగార శిక్ష.. రూ.1000 జరిమానా

**బాపట్ల,నవంబర్6,ప్రభాతవార్త:** నేరం చేసిన వ్యక్తికి కోర్టులో శిక్ష పడినప్పుడే బాధితుడికి మనం న్యాయం చేసినట్లు అవుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో జరిగిన హత్యాయత్నం కేసులో 6గురు నిందితులకు నవంబర్ 6న బుధవారం చీరాల అసిస్టెంట్ సేషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం సుధా జైలు శిక్ష,జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినారు.ముద్దాయిలకు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఎస్పీ తుషార్‌డూడి కేసు వివరాలు తెలుపుతూ ఫిర్యాది కె వెంకటేశ్వర్లు చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు.2017న జూలై 14వ తేదిన చీరాల ముంతావారి సెంటర్ నందు ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తూ ఉండగా సాయంత్రం సుమారు 4గంట సమయంలో ధామస్ పేట కు చెందిన బొనిగల శ్యాంబాబు తండ్రి జీవన్ బాబు అను అతను హీరో ఆక్టివ్ బండి మీద వస్తుండగా అతనిని అనుసరిస్తూ బజాజ్ పల్సర్ ఏపి16ఎఫ్1119 నెంబరు గల మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు శ్యాంబాబు బండి వెనుకగా వచ్చి మోటార్ సైకిల్ వెను కుర్చుని ఉన్న వ్యక్తి శ్యాంబాబుని తన చేతిలో ఉన్న ఇనుప రాడ్డుతో తలపై కొట్టగా శ్యాంబాబు బండితో సహా క్రింద పడినాడు.అంతట ముద్దాయిలు బండిదిగి చంపురా అని .. అంటూ వారి వద్ద ఉన్న కత్తితో శ్యాంబాబుని గుండెలలో పొడిచాదన్నారు.అది చూసి హోంగార్డ్ కె వెంకటేశ్వర్లు పెద్దగా కేకలు వేయగా నిందితులు మోటార్ సైకిల్ ను వదిలి పారిపోయినారు.వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించగా పోలీస్ సిబ్బంది వచ్చి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం చీరాల గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించినారు.హోంగార్డు చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి చీరాల 1టౌన్ సిఐ వి సూర్యనారాయణ క్రైం నెం.141/2017/యు/ఎస్ 307 ఆర్/డబ్ల్యు 34ఐపిసి గా కేసు నమోదు చేసి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా ముద్దాయిలను గుర్తించి వారు నేరం చేసినట్లు రుజువు చేసి అరెస్ట్ చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు..చీరాల అసిస్టెంట్ సేషన్స్ కోర్టులో కేసు విచారణకు రావడంతో బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల 1టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ ఎ నీలకంఠా రెడ్డి సాక్షుల ద్వారా సరైన పద్దతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరు పరచగా పిపి పద్మజా కోర్టులో వాదనలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని నిరూపించడంతో ,చీరాల అసిస్టేంట్ సేషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం సుధా నవంబర్6న బుధవారం నేరస్థులైన జొన్నలగడ్డ ప్రభుదాసు నాని,జోన్నలగడ్డ అశోక్ కుమార్ అశోక్‌లకు కఠిన కారాగార శిక్ష,రూ.2000 జరిమానా,ఉప్పురమేష్ ,పాతినేని శివపార్వతిలకు 5సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ,2000 జరిమానా,దేవిశెట్టి మసాన్‌రావు ,ఆరతోటి ప్రసాద్‌లకు 1సంవత్సరం సాదారణ జైలు రూ.1వెయ్యి రూపాయల జరిమానా విదించారు.ఈ కేసుల అదికారులు బౌతిక ఆదారాలను కోర్టులో అందించి ముద్దాయికి శిక్ష పడేలా చేసిన పోలీసు అదికారులను ,కోర్టు మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అబినందించారు.



## పట్టణంలో మంచినీటి సరఫరా ఒక్కరోజుకూడా అగటానికి వీలులేదు : ప్రజారోగ్యశాఖ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్6,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు ఏడాదిలో ఒక్కరోజు కూడా మంచినీటి సరఫరాకు అటంకం లేకుండా, ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని ప్రజారోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశించారు. పట్టణంలో టాంకర్లద్వారా నీటిసరఫరా ఇకమీదట జరగటానికి వీలులేదని, కుళాయిల ద్వారా నీటిసరఫరా జరిగినప్పుడే ప్రజలు సంతృప్తిగా ఉంటారని ప్రత్తిపాటి వివరించారు. అమృతపధకంకు సంబందించిన నిధులను పూర్తిస్దాయిలో వినియోగంలోకితీసుకువస్తే పట్టణానికి ప్రతిరోజు 24గంటలు మంచినీటి సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలియచేశారు. సమగ్రమైన నివేదక తయారుచేసి ఇస్తే, పురపాలకశాఖ మంత్రి పి నారాయణతో మాట్లాడి నిధులు మంజూరుచేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఒకవారంపాటు పట్టణంలో జరుగుతున్న మంచినీటి సరఫరాను పర్యవేక్షించాలని,అలాగే రహదారులు, మరమ్మత్తుల సమయంలో తీసిన గుంటను పూడ్చాలని అధికారులకు ప్రత్తిపాటి దిశా నిర్ధేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రజారోగ్యశాఖ ఎస్‌ఈ దాసరి శ్రీనివాసరావు, ఈఈ జి వెంకటేశ్వరరావు, డిఈ రవికుమార్, జెఈ నాగబ్రహ్మాచారి, మున్సిపల్ డిఈ రహీం, మెగా ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పనతో సమగ్ర అభివృద్ధి : ప్రత్తిపాటి

**యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త :** నియోజక వర్గంలోని ప్రతీ గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్దానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని దింతెనపాడు గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు అయన శంఖుస్ధాపన గావించారు. గ్రామంలో నూతనంగా బస్ షెల్టర్ మరియు అంతర్గత రహదారులు, సైడు కాలువల నిర్మాణం పనులకు సంబంధించి నిధులు 14లక్షల రూపాయల వ్యవయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలుగు దేశ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మౌళిక వసతులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జీ తోట రాజ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, గ్రామ పార్టీ నేతలు అత్తోట శ్రీనివాసరావు, దేవరపు చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల కళాశాల విద్యార్ధులకు ఉద్యోగాలు

**నరసరావుపేట, నవంబర్ 6 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్ధులు చెన్నైకు



చెందిన ప్రముఖ సంస్ధలో ఉద్యోగాలు సాధించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారా యణ బుధవారం తెలియజేశారు. చెన్నైకు చెందిన ప్రముఖ సంస్థ ఈ నెల 1వతేదీన ప్రాంగణ ఎంపికలను నిర్వహించిందన్నారు. వివిధ బ్రాంచ్‌ల నుండి 210 మంది కళాశాల విద్యార్ధులు ఎంపిక లకు హాజరయ్యారన్నారు. వ్రాతపరీక్షలో 58 మంది, పర్సనల్ ఇంటర్వ్యూలో 28 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. సంస్థకు ఎంపికైన విద్యార్ధులకు వార్షిక వేతనం రూ.2.52 లక్షలు వేతనం ఉంటుందన్నారు. ఒకే సంస్థలో భారీ వేతనంతో 28 మంది తమ విద్యార్ధులు ఉద్యోగాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్ధులను అభినందించిన వారిలో కళాశా ల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణలు ఉన్నారు.

## తాళ్లపల్లిలో పొలం పిలుస్తోంది

**మాచర్ల, నవంబరు 6 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మాచర్ల ఉద్యాన శాఖ అధికారి ఎన్.సురేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మిర్చి పంటల్లో రసం పీల్చే పురుగుల నివారణకు రైతులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎకరాకు 200 కేజీల వేపపిండి భూమిలో వేయాలని సూచించారు. అలాగే పురుగుమందులు పిచికారీ చేసేటప్పుడు వాటితోపాటు 10000 పీపీఎం వేపనూనెను ఒక లీటరుకు రెండు మిల్లీలీటర్ల చొప్పున కలుపుకొని పిచికారీ చేయాలన్నారు. నత్రజని ఎరువులను అధిక మోతాదులో వాడకూడదన్నారు. ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించాలని తెలియజేశారు. పసుపురంగు, నీలిరంగు అట్టలను ఎకరాకు 50 నుంచి 60 చొప్పున పొలంలో అక్కడక్కడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బొబ్బర తెగులు, కాయకుళ్లు, కొమ్మ కుళ్లు రాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఉద్యాన అధికారి ఎన్.సురేష్, మాచర్ల మండల వ్యవసాయాధికారి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి వీహెచ్ఏ కరుణనాయక్, రైతులు పాల్గొన్నారు.



## ఉద్యానవన అధికారికి సత్కారం

**గుంటూరు విద్య,నవంబర్ 6,ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ (ఇన్‌చార్జ్)గా



నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామారావుని గాంధీ పార్కులోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా రామారావుకి పుష్పగుచ్చమిచ్చి సత్కరించారు. మధుబాబు మాట్లాడుతూ ఉద్యానవన విభాగంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి కార్మికుడు,కార్మికురాలు బాధ్యతాయుతంగా పనులు చేసి మన గుంటూరు నగరంలో ప్రజలకు మంచి మెరుగైన పచ్చదనాన్ని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని అదేవిధంగా మన అధికారైన రామారావుకి,మన కమిషనర్‌కి ,అలాగే నగరపాలక సంస్థకు మంచిపేరు ప్రఖ్యాతలు తేవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ రామారావు మాట్లాడుతూ మీకు కావాల్సిన సౌకర్యాలు, పనిముట్లు, యూనిఫారమ్ ఇవన్నీ కమీషనర్‌తో మాట్లాడి అన్ని మీకు ఇపిస్తానని ఆదేవిధంగా మీరు కూడా శక్తివంచన లేకుండా విధులు నిర్వహించి నగరపాలకసంస్థకు మంచి పేరు తేవాలని కార్మికులను కోరారు.కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు పుట్ల డేవిడ్‌పాల్,దేశావత్ నరేష్,ఎస్తేరు.పార్కు సూపర్‌వైజర్లు అశోక్, చిన్నారావు ఉద్యానవన విభాగ కార్మికులు పాల్గొన్నారు.

## వివిఐటిలో అన్వేషణ2024

**పెదకాకాని,నవంబర్6,ప్రభాతవార్త:** సాంకేతిక విద్యార్ధులలో నూతన ఆవిష్కరణలకు,ఆలోచనలను ప్రోత్సహించేందుకుగాను అఘస్త్యాఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అన్వేషణ 2024 కార్యక్రమాన్ని వివిఐటి కళశాలలోని ఐఇస్,ఐయూసిఈఈ విధ్యార్ధి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.సృజనాత్మక ఆవిష్కరణలు,విమర్శనాత్మక ఆలోచనలు ప్రోత్సహించడమే ఈకార్య క్రమం



ముఖ్యఉద్దేశం అందులో భాగంగా25బృందాల విద్యార్ధులు వారి అవిష్కరణల ఆలోచనలను, నమూనాలను ప్రదర్శించారు.న్యాయనిర్ణేతలు హాజరైన ప్రొఫెసర్ కె.ఎన్.వి.ఆర్ కుమార్, అన్వేషణ,సంధానకర్త మల్లేష్ బట్టు విద్యార్ధులు రూపొందించిఅవిష్కరణల నమూనాలకు తగు సూచనలు అందించారు.ప్లాస్టిక్కు అరికట్టడం,ఆటోమెటిక్ వాటర్‌ట్యాంక్ క్లీనింగ్ సిస్టమ్,సోలార్ కార్ అవిష్కరణల నమూనాలు అన్వేషణ గ్రాండ్ ఫినాలేకు ఎంపిక కాబడ్డాయని అన్వేషణ సంధానకర్త మల్లేష్ బుట్టు తెలిపారు.

## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 3శాతానికి పెంపు పై హర్షం

**గుంటూరు స్పోర్ట్స్,నవంబర్ 6,ప్రభాతవార్త :** క్రీడారంగానికి మరిన్ని ప్రోత్సాహకాలు ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,ఎండి గిరీష్,శాప్ ఛైర్మన్ రవినాయుడు లకు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా మూడు శాతానికి పెంపు,పతకాలు సాధించిన క్రీడాకారులకు రెట్టింపు నజరానాలు ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు.ఈ ప్రకటనతో ప్రతిభ కలిగిన క్రీడాకారుల వెలుగులోనికి వస్తారన్నారు.ఈ సందర్భంగా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తున్న ఎంపి,కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,జిల్లా ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటనపై క్రీడా సంఘాలు,పిఈటీలు,కోచ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, నవంబరు 6 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తానని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. బుధవారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండలపంలో మాచర్ల నియోజక వర్గం స్థాయి పాస్టర్ల సమావేశానికి ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడారు. పాస్టర్ల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలతోపాటు గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కమ్యూనిటీ హాలు సైతం నిర్మిస్తామని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే జూలకంటికి పాస్టర్లు సాదరస్వాగతం పలికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.



## పట్టణంలో గంజాయి స్వాధీనం

**సత్తెనపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో రంగాకాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి రెండు కేజీల గంజాయిని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తన్నీరు అడివయ్య, గోడే అప్పన్నలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ హనుమంతరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. వారిని రిమాండ్‌కు తరలిస్తునట్లు చెప్పారు.



## గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి : ఎంపిడిఓల సమీక్షలో ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్6,ప్రభాతవార్త:** మహాత్మాగాంధి ఉపాధి హామీ పథకం క్రింద



ప్రతిగ్రామంలో పనిదినాలను పెంచి, కేంద్ర ప్రభుత్వ నిధులను పెద్దఎత్తున సాధించాలని అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి దిశా నిర్ధేశం చేశారు. మూడు మండలాల ఎపిఓలు, టిఎలు పూర్తిస్దాయిలో గ్రామాలలో పనిదినాలను కేటాయించడం లేదని, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అందించిన పిర్యాదుల నేపద్యంలో మూడు మండలాలకు చెందిన యంపిడిఓలు, ఎపిఓలు, టిఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో పేదవర్గాల ప్రజలకు పని దినాలను పెంచడంద్వారా, కేంద్ర ప్రభుత్వ నిధులను మెటీరియల్ కాంపోనెంట్ రూపంలో పెద్ద ఎత్తున పొంది, గ్రామాలలో మరింత అభివృద్ధిని సాధించాలని తెలియచేశారు. ఈ సమావేశంలో మూడు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బందారుపల్లి సత్యనారాయణ, కామేపల్లి సాయిబాబు పాల్గొన్నారు.

## వైభవంగా 21వ వార్షికోత్సవ మహోత్సవం

**తెనాలి, నవంబరు 6 (ప్రభాతవార్త) :** సుల్తానాబాద్‌లోని ఆలపాటి నగర్‌లో ఉన్న శ్రీ సద్గురు సాయికుమార్ మందిరము 21వ వార్షికోత్సవ మహోత్సవంను కుమార పంప్స్ అధినేత కొత్త





సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 21వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి నవరసాలు, పంచామృతాలతో, అభిషేకాలను మరియు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## జిల్లా వైద్యాధికారికి 104 ఉద్యోగులు వినతిపత్రం అందజేత

**నరసరావుపేట టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త :** జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్‌కు బుధవారం 104 ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. నాయకులు మాట్లాడుతూ తమ మూడు నెలల వేతనాలు ఇవ్వాలన్నారు. కుటుంబాలను పోషించడం కష్టమవుతుందన్నారు. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈవోలకు జీవో-7 ద్వారా వేతనాలు ఇవ్వా లన్నారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమ లు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ చేయించాల న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం 104 ఉద్యోగులకు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## అనీగ్రేస్ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**మాచర్ల, నవంబరు 6 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన దుర్గి సైదులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి, విశ్రాంత హెడ్‌నర్సు అన్నందాసు అమరనాగేంద్రమ్మ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలం వృద్ధులు ఇబ్బందులకు గురవుతన్నారని మానవతా దృక్పథంతో వారికి దుప్పట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఇక ముందు కూడా వృద్ధులను, అనాథలను ఆదుకోవడానికి తమవంతు సహాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా గురజాల అనీగ్రేస్ వృద్ధాశ్రమ ఆర్గనైజర్ యేసయ్య వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అన్నందాసు జాన్, రమణ తదితరులు పాల్గొన్నారు.



## 8న జనవిజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి తో ఇష్టాగోష్ఠి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 6,ప్రభాతవార్త :** గత 50సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పర్యటిసూ వివిధ అంశాలపై ప్రజల్ని చైతన్యవంతులి న్ చేస్తున్న జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి తో అవగాహన సంస్థ ఇష్టాగోష్టి ఏర్పాటుచేసిందని సంస్థకార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.నవంబర్ 8వ తేది శుక్రవారం సంస్థకార్యాలయంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి తో జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై విశ్లేషణ చేస్తారన్నారు.ఈ ఇష్టాగోష్టి కార్యక్రమంలో విరివిగా ప్రజలు పాల్గొనాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని రఘురామ్‌నగర్ ప్రజావేదిక నందు అమృత హాస్పిటల్ గుంటూరు వారిచే నిర్వహించబడిన మోకాళ్ళ మార్పిడి సర్జరీలకు రిజిస్ట్రేషన్‌ల మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మోకాళ్ళ నొప్పులతో అనేక మంది బాధ పడుతున్నారని, అటువంటివారికి అమృత హాస్పిటల్ వారు సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఉచితంగా మోకాళ్ళ మార్పిడి సర్జరీల శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి అర్జీపై విచారణ చేపట్టాలి

### -తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్

**పొన్నూరు, నవంబర్ 6,ప్రభాతవార్త:** కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన క్లెయిముల స్వీకరణ బుధవారంతో ముగిసిందని, వచ్చిన ప్రతి అర్జీని విచారణ చేసి కార్యాలయంలో అందజేయాలని తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం జరిగిన విఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన వచ్చిన అర్జీలను సంబంధిత అర్జీదారు ఇంటికి తప్పని సరిగా వెళ్ళి విచారణ చేయాలన్నారు. అర్జీకి సంబంధించిన అన్ని రకాల పత్రాలు జతపరిచారా..?లేదా..? అనే విషయాలను పరిశీలించి, అర్హులందరికీ ఓటు హక్కును కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను ఈ నెల 13వ తేదీన విడుదల చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా నీటి సంఘాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను కూడా త్వరగా తయారు చేసి కార్యాలయంలో అందజేయాలన్నారు. నీటి సంఘాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఈ నెల 10వ తేదీన ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. విఆర్వోలు ఓటర్ల జాబితా తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఎలాంటి అపోహాలకు తావులేకుండా జాబితాలను తయారు చేయాలన్నారు. క్లెయిముల విచారణలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, విఆర్వోలు పాల్గొన్నారు.



## దాల్వా పంటలకు బీమా రైతులు చెల్లించుకోవాలి : ఎడిఎ వి.రామకోటేశ్వరి

**పొన్నూరు, నవంబర్ 6,ప్రభాతవార్త:** రాబోయే దాల్వా పంటలకు(మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న) పంటల బీమా పథకానికి సంబంధించి నామమాత్రపు ఫీజును రైతులే చెల్లించుకోవాలని ఎడిఎ వి.రామకోటేశ్వరి సూచించారు. మండల పరిధిలోని ఆలూరు, జడవల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రపర్యటన చేశారు. ప్రస్తుతం వరిపైరుపై అగ్గి తెగులు కనిపిస్తుందని, దీని నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. నివారణకు ట్రై సైక్లో జోల్ 75శాతం ఎస్పీ 120గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. దాల్వా పంటలను పంటల నమోదు యాప్‌లో చేయించుకొని అందుకు సంబంధించిన బీమా ప్రీమియాన్ని రైతులు కట్టాలన్నారు. మీసేవా సెంటర్లో కానీ, సీఎస్సి సెంటర్‌లో కానీ రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పంటల బీమా చెల్లిస్తేనే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం సంభవిస్తే నష్టపరిహారం అందించే అవకాశం ఉంటుందన్నారు. పంటల బీమా చేసుకొనేందుక ఈ నెల 31వ తేదీ ఆఖరు తేదీ అని చెప్పారు. కార్యక్రమంలో మండలవ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సాహితీ రత్న డాక్టర్ ప్రజ్ఞాచారిని సత్కరించిన ఎస్పీ సతీష్‌కుమార్


**తెనాలి, నవంబరు 6 (ప్రభాతవార్త) :** జాతీయ స్థాయిలో తన రచనల ద్వారా పేరు ప్రఖ్యాతలు



తెచ్చిన డాక్టర్ ప్రజ్ఞాచారిని సత్కరించుకోవటం మన బాధ్యత అని జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ అన్నారు. తండ్రి మధురకవి నూతక్కి అబ్రహాం మహాకవి గుర్రం జాషువాకి ప్రియశిష్యుడై ఆయన అక్షర వారసునిగా అభినవ జాషువాగా జాతీయ స్థాయి అవార్డులందు కుని సుకవిగా నేటికీ ప్రజల హృదయా లలో చిరంజీవిగా ఉన్నారని, అదే వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మధురకవి అబ్రహాం కుమారుడు పూర్ణ ప్రజ్ఞాచారి తండ్రి సాహిత్య వారసునిగా తల్లిదండ్రులకు గ్రామానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు అందిస్తూ ఇప్పటికీ ఏడు జాతీయ పురస్కారాలను అందుకున్న ప్రజ్ఞాచారిని సత్కరించటం ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం యస్.పి. వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ప్రజ్ఞాచారిని సత్కరించే కార్యక్రమం నిర్వహిం చారు. మధురకవి అబ్రహాం వారి తనయుడు ప్రజ్ఞాచారి సాహితీ ప్రయాణములో నేటి సమాజానికి ఆదర్శప్రాయుడుగా నిలిచాడని ప్రతి ఒక్కరిలోనూ ఒక టాలెంట్ ఉంటుందని దానిని వెలికి తీసి సమాజానికి అందించి పేరు ప్రఖ్యాతలు పొందే విధంగా జీవిస్తే వారి జీవితం గౌరవ్రధంగా ఉంటుందని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు.

## మండలంలో జాతీయ పశుగణన వారోత్సవాలు

**కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త:** మండలంలో 21వ జాతీయ పశుగణన వారోత్సవాలను కారంపూడి ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి దిలీప్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ సరస్వతి బాలునాయక్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి దిలీప్ మాట్లాడుతూ ఈ నెల నుంచి 2025 ఫిబ్రవరి వరకు పశువుల సర్వేను తమ సిబ్బంది చేపడతారన్నారు. గ్రామాల్లో రైతులు, ప్రజలు తమ పశువుల వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేసుకోవడానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారోత్సవాల పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# 'లగ్గం టైమ్' ఫస్ట్ లుక్ లాంచ్



టాలీవుడ్ ఇండస్ట్రీలో తరచుగా కొత్త నిర్మాణ సంస్థలు లాంచ్ అవుతుంటాయి. మంచి కథలు దొరకగానే వెంటనే తెలుగు ప్రేక్షకులను అలరించడానికి ఇవి సిద్ధమవుతుంటాయి. తాజాగా కొత్త నిర్మాణ సంస్థ తమ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మొదటి చిత్రానికి లగ్గం టైమ్ అని టైటిల్ పెట్టినట్లు వెల్లడించింది. అంతేకాదు, ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రాజేష్ మేరు, నవ్య చిత్యాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నెల్లూరు సుధర్శన్, ప్రీతి సుందర్, ప్రణీత్ రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషిస్తూ కథకు బలం చేకూర్చుతున్నారు. ఈ చిత్రానికి ప్రజోత్ కె వెన్నం కథ అందించడమే కాకుండా డైరెక్ట్ చేస్తున్నారు. కె.హిమ బిందు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, పవన్ గుంటుకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం కూడా పవనే అందిస్తున్నారు. ఈ మూవీ మ్యూజిక్ రైట్స్‌ను ఆదిత్య మీడియా సంస్థ కొనుగోలు చేసింది. లగ్గం టైమ్ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు సాగర్ కె చంద్ర ఆవిష్కరించారు. సాగర్ కె చంద్ర భీమ్లా నాయక్ చిత్రంతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. లగ్గం టైమ్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపిన సాగర్ కె చంద్ర, ఈ చిత్రం ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు. వివాహం నేపథ్యంలో సాగే ఈ మూవీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే ఓ మంచి కథతో రానుందని అంటున్నారు. ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి ఎంజాయ్ చేసే సినిమాలా దీనిని తీస్తున్నామని మూవీ మేకర్స్ వెల్లడించారు. లగ్గం టైం చిత్రం గురించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడనున్నాయి. ఈ చిత్రం ఎప్పుడు విడుదల అవుతుంది, కథ ఏమిటి అనే విషయాలను తెలియజేస్తూ చిత్ర బృందం త్వరలోనే ప్రకటన చేయనుంది. లగ్గం టైమ్‌మూవీ కోసం ఆడియన్స్ ఎదురు చూడటం మొదలు పెట్టేశారు. కొత్త కథ, కొత్త నటీనటులతో ఇది కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని పలువురు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. టెక్నికల్ టీమ్: కథా రచయిత, దర్శకుడు: ప్రజోత్ కె వెన్నం, నిర్మాత: కె. హిమ బిందు, ప్రధాన నటులు: రాజేష్ మేరు, నవ్య చిట్యాల. సహాయ నటీనటులు: నెల్లూరు సుదర్శన్, ప్రీతి సుందర్, ప్రణీత్ రెడ్డి, మ్యూజిక్ కంపోజర్, సినిమాటోగ్రాఫర్: పవన్ గుంటుకు, పిఆర్‌వో డిజిటల్: మమత రెడ్డి, ఫణి.


# 'తండేల్' రిలీజ్ డేట్ ప్రెస్‌మీట్

యువ సామ్రాట్ నాగ చైతన్యహీరోగా, చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్ విడుదలకు సిద్ధమవుతోంది. అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మకమైన గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాస్ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రొడక్షన్ పూర్తికావస్తుండగా, రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. తండేల్ ఫిబ్రవరి7, 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. వాలెంటైన్స్ డే కి ముందు సినిమా రిలీజ్ కావడం, సీజన్‌లోని రొమాంటిక్ మూడ్‌ను క్యాపిటలైజ్ చేసుకునే పర్ఫెక్ట్ ఆపర్చునిటీ. రిలీజ్ డేట్ పోస్టర్‌లో లీడ్ పెయిర్ నాగ చైతన్య మరియు, పల్లవి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. ఇది అందమైన సముద్ర నేపథ్యంలో సెట్‌చేయబడింది. ఈ పోస్టర్ వారి పాత్రలు మధ్య డీప్ లవ్‌ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందన రావడంతో సినిమాపై భారీ బజ్ ఏర్పడింది. బ్లాక్‌బస్టర్ హిట్ లవ్ స్టోరీ తర్వాత నాగ చైతన్య, సాయి పల్లవి జోడిని మరోసారి తెరపై చూడటానికి అభిమానులు ఎంతగానో ఎదురుచుస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని డి మచ్చిలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఈ మూవీని రూపొందిస్తున్నారు. లవ్, యాక్షన్, డ్రామా, అడ్రినలిన్ రష్ మూమెంట్స్ బ్లెండ్‌తో ఈ సినిమా అద్భుతంగా వుండబోతోంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ శామ్‌దత్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. ఆర్ట్ విభాగానికి శ్రీనాగేంద్ర తంగాల నేతృత్వం వహిస్తున్నారు. రిలీజ్ డేట్ ప్రెస్ మీట్‌లో హీరో నాగ చైతన్య మాట్లాడుతూ, ప్రేక్షకులకు, అభిమానులకు అందరికీ నమస్కారం. నా కెరీర్‌లో ఇప్పటి వరకు రిలీజ్ డేట్‌ను ముందుగా అనుకొని దాన్ని బట్టి సినిమా పూర్తిచేసేవాడిని. సినిమా మొత్తం పూర్తయ్యాక రిలీజ్ డేట్ చెబితే బాగుండేదని అనుకునేవాడిని. ఒక యాక్టర్‌కి రిలీజ్ డేట్ ఎప్పుడు అని తెలుసుకోవాలని వుంటుంది. అరవింద్‌కి రిలీజ్ డేట్ గురించి అడిగాను. ఆయన ముందు సినిమా చూపించండని అడిగారు. నేను అనుకున్న సినిమా అక్కడ కనిపిస్తే రిలీజ్ డేట్ చెప్తాను అన్నారు.వారి కష్టం దేశం అంతా షేక్ చేసింది. మేము ఎడిట్ చూశాం. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ చేసినా అది పండగే అవుతుంది. ఫిబ్రవరి7 డేట్ పై నేను చాలా సంతోషంగా నన్ను తెరపై నెక్స్ట్ లెవల్‌లో చూపించాలని డైరెక్టర్ చందూ చాలా కష్టపడ్డారు అన్నారు. హీరోయిన్ సాయి పల్లవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకని చూస్తుంటే ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ లా అనిపిస్తుంది. ఈ సినిమా చేసినప్పుడు కంటే ఇప్పుడు చాలా పెద్ద కాన్వాస్ అయింది. గీత ఆర్ట్స్ అల్లు అరవింద్, బన్నీ వాస్ నాకు ఎలాంటి అవార్డు వచ్చినా, నా సినిమా విజయమైనా ఎంతగానో గౌరవించి, సన్మానిస్తారు. ఒక కూతురులా చూసుకుంటారు. దానికి నేను థాంక్యూ తప్ప ఇంకేంచెప్పలేను. మంచి కంటెంట్ ఎప్పుడు వస్తుందో జనాలకి అప్పుడు నచ్చేస్తుంది. ఫిబ్రవరి 7న ఈ సినిమా రావడం చాలా ఆనందంగా ఉంది చాలా బ్యూటిఫుల్ డేట్ అది. ఈ సినిమా అందరికీ నచ్చాలని కోరుకుంటాను అన్నారు.నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ.. అరవింద్ నా మీద చాలా పెద్ద బాధ్యత పెట్టారు. డిసెంబర్ 20న ఈ సినిమా ఎందుకు రాలేదో వివరణ ఇవ్వమని నాకు చెప్పారు.



## ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి 'ఆదిపర్వం'

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం "ఆదిపర్వం". ఈ సినిమాలో మంచు లక్ష్మి, ఎస్తేర్, శివ కంఠమనేని ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్య ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా ఆదిపర్వం చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. "ఆదిపర్వం" సినిమా ఈ నెల 8న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. 500కుపైగా థియేటర్స్‌లో "ఆదిపర్వం" సినిమా ప్రేక్షకులను అలరించబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌ను లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు సంజీవ్ మేగోటి.రచన, సంగీతం మీద చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉండేది. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగి. చిన్నప్పుడు పద్య నాటకాలు చూసేవాడిని. ఇంట్లో ఉన్న పెడల్ హార్మోనియం వాయించేవాడిని. అలా మ్యూజిక్ పట్ల చిన్నప్పుడే అవగాహన ఏర్పడింది. రచన, సంగీత జ్ఞానం చిత్ర పరిశ్రమలో నా కెరీర్‌కు ఉపయోగపడ్డాయి. 1994లో మధు ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో స్టూడెంట్స్ చేరడం ద్వారా చిత్ర పరిశ్రమలో నా జర్నీ మొదలైంది. శ్రీకాంత్, పూరి జగన్నాథ్ నా ముందు బ్యాచ్, వినాయకుడు ఫేమ్ కృష్ణుడు నా క్లాస్ మేట్. 1995లో ప్రొడ్యూసర్‌గా ఒక సినిమా చేశాను. నాకు అప్పుడు 21 ఏళ్లు. 97లో సింధూరం సినిమా చూసి రవితేజను కలిసి నువ్వు పెద్ద హీరో అవుతావు అని చెప్పి అడ్వాన్స్ ఇచ్చి కథ చెప్పాను. ఆ మూవీ పలు కారణాలతో పట్టాలెక్కలేదు. 14 సినిమాలకు మ్యూజిక్ చేశాను, తమిళ, తెలుగు, కన్నడ కలిపి 10 సినిమాలకు డైరెక్షన్ చేశాను. 42 సీరియల్స్‌కు స్క్రిప్ట్ రాశాను. కొన్ని సినిమాలకు మ్యూజిక్ చేశాను.



దర్శకుడు సంజీవ్ మేగోటి

## 'మిస్టర్ ఇడియట్' లిరికల్ సాంగ్ రిలీజ్

మాస్ మహారాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా "మిస్టర్ ఇడియట్". ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ "మిస్టర్ ఇడియట్" సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. బ్లాక్ బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సోషల్ మీడియా ద్వారా "మిస్టర్ ఇడియట్" సినిమా నుంచి 'కావాలయ్యా..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. కావాలయ్యా.. సాంగ్ కంపోజిషన్, పిక్చరైజేషన్ చాలా బాగుందన్న తమన్..హీరో మాధవ్ తో పాటు ఎంటైర్ మూవీ టీమ్‌కు బెస్ట్ విశెస్ అందించారు. కావాలయ్యా.. పాటను అనూప్ రూబెన్స్ మంచి బీట్ తో కంపోజ్ చేయగా భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. గాయని మంగ్లీ ఎనర్జిటిక్‌గా పాడారు. కళ్లల్లోకి కళ్లు పెట్టి అదోలా చూశావయ్యా, మాటల్తోనే మనసుకు మందే పెట్టావయ్యా, తస్సాదియ్యా, తస్సాదియ్యా, పచ్చి పచ్చిగ చెప్పాలంటే పిచ్చిగ ఫిదా అయ్యా, పూవుల్తోటి పొట్లం గట్టి మేరె దిల్ దియా, చూస్కోవయ్యా, తీస్కోవయ్యా, కావాలయ్యా, నువ్వే కావాలయ్యా.. అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. నటీనటులు మాధవ్, సిమ్రాన్ శర్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: డైలాగ్స్ శ్యామ్, వంశీ, సంగీతం: అనూప్ రూబెన్స్, లిరిక్స్: శివశక్తి దత్తా, భాస్కరభట్ల, కాసర్ల శ్యామ్, కొరియోగ్రఫీ: భాను, జిత్తు, వెంకట్, పృథ్వీ.



## ఓ తల్లి జీవిత గమ్యం 'తల్లిమనసు'

రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మిస్తున్న చిత్రమిది. నిర్మాణా నంతర కార్యక్రమాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ చిత్రం గురించి నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, "ఆ మధ్య షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డబ్బింగ్‌తో పాటు రీ రికార్డింగ్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకుని, తుది మెరుగులు దిద్దుకుంటోంది. త్వరలోనే తొలి కాపీ సిద్ధమవుతుంది. అటు పిమ్మట సెన్సార్ పూర్తి చేయించి, ఈనవంబర్ నెలలోనే విడుదల చేస్తాం. డబ్బింగ్, రీ రికార్డింగ్ దశలో ఈ చిత్రానికి పనిచేయని కొందరు ఈ చిత్రాన్ని చూసి, ఓ మంచి చిత్రాన్ని తీశారని చప్పట్లు కొట్టి, ప్రశంసించడం ఆనందంగా ఉంది. సంగీత దర్శకుడు కోటి సైతం చాలా మంచి చిత్రాన్ని తీశారని అభినందించారు" అని చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, "మంచి కథ, కథనాలు ఒక ప్లస్ పాయింట్ అయితే, వాటిని తెరపైన తీర్చిదిద్దిన విధానం మరొక ప్లస్ పాయింట్. మొత్తం మీద మాకు చాలా సంతృప్తినిచ్చిన ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకులను అలరింపచేస్తుందన్న నమ్మకం ఉంది" అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, ఓ మధ్య తరగతి తల్లి ఎలాంటి సంఘర్షణలకు గురయ్యిందన్న అంశాన్ని ప్రేక్షకులకు హత్తుకునేలా తెరకెక్కించామని చెప్పారు. నిర్మాత అభిరుచి కూడా చిత్రం చాలా బాగా రావడానికి దోహదం చేసిందని చెప్పారు. ఈచిత్రంలోని ఇతరముఖ్య పాత్రలలో, రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంత కుమార్.






# 'ధూం ధాం' ప్రీ రిలీజ్ ఈవెంట్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ధూం ధాం. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా హైదరాబాద్‌లో ధూం ధాం ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ ధూం ధాం సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ రామ్ కుమార్‌కి, డైరెక్టర్ సాయికిషోర్‌కి థ్యాంక్స్ అన్నారు. నటుడు నవీన్ మాట్లాడుతూ నటుడిగా నాకు ధూం ధాం సినిమా పునర్జన్మ లాంటిది. కొన్నేళ్ల కిందట యాక్సిడెంట్ అయి సినిమాలకు దూరమయ్యాను. ఈ సినిమా చేస్తున్నప్పుడే అనిల్ రావిపూడి భగవంత్ కేసరిలో, శ్రీను వైట్ల విశ్వం సినిమాలో అవకాశాలు ఇచ్చారు. ఈ సినిమా నాకు మరింత పేరు తెస్తుందని ఆశిస్తున్నా అన్నారు. నటుడు ప్రవీణ్ మాట్లాడుతూ ధూం ధాం సినిమా ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. నటిస్తున్నప్పుడు మేము ఎంతగా ఎంజాయ్ చేశామో సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులు కూడా అంతే ఎంజాయ్ చేస్తారు. తప్పకుండా ఈ నెల 8న మా మూవీ థియేటర్స్‌కు వెళ్లి చూడండి అన్నారు.నటుడు బెనర్జీ మాట్లాడుతూ ధూం ధాం సినిమాకు వర్క్ చేయడాన్ని మేమంతా ఎంజాయ్ చేశాం. తండ్రీ కొడుకుల మధ్య ఉండే మంచి అనుబంధాన్ని ఈ మూవీలో చూస్తారు. అలాగే రామ్ కుమార్ ఈ సినిమాతో వాళ్ల అబ్బాయి చేతన్‌కు మంచి గిఫ్ట్ ఇవ్వబోతున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ రామ్ కుమార్ నాకు బాగా తెలుసు. వాళ్ల అబ్బాయిని హీరోగా మంచి స్థాయిలో చూడాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమాతో ఆయన కోరిక తీరాలని కోరుకుంటున్నా. పండక్కి రిలీజైన మూడు సినిమాలు సక్సెస్ ఫుల్‌గా వెళ్తున్నాయి. ధూం ధాం కూడా ఆ లిస్టులో చేరాలని కోరుకుం టున్నా అన్నారు. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, నిర్మాత రామ్ కుమార్ మంచి మిత్రుడు. ఆయన వాళ్ల అబ్బాయిని తీసుకొచ్చి ఒకసారి పరిచయం చేశారు. చేతన్‌కు హీరో కావాలని ఉందని అన్నారు. మిగతా రంగాల్లో వారసులని ఎంకరేజ్ చేస్తాం గానీ సినిమా రంగంలో కొంత భయపడతాం. కానీ చేతన్ చాలా కాన్ఫిడెంట్‌గా మూవీ చేశాడు. ఈ సినిమా చేతన్‌కు, రామ్ కుమార్‌కు మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నా అన్నారు. దర్శకుడు వైవీఎస్ చౌదరి మాట్లాడుతూ, సాయికిషోర్ మచ్చ నాకు మంచి మిత్రుడు. శ్రీను వైట్ల దగ్గర వర్క్ చేసినప్పుడు చాలా విషయాలు నేర్చుకున్నాడు. దర్శకత్వ శాఖలో ఎక్స్‌పీరియన్స్ తెచ్చుకున్నాడు. గతంలో జేమ్స్ బాండ్ అనే మూవీ చేశాడు. అది ఆశించిన విజయాన్ని ఇవ్వలేదు. ఈ సినిమాతో సాయి కిషోర్‌కు మంచి సక్సెస్ దక్కాలి. అలాగే గోపీ సుందర్ ఇప్పుడు మనకున్న గొప్ప సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన ఈ మూవీకిహిట్ సాంగ్స్ చేశాడు. నేను కొన్ని సాంగ్స్ విన్నాను. ధూంధాం సినిమా చేతన్‌కు సెకండ్‌మూవీ. ఆయనకు ఈ సినిమా పెద్ద విజయాన్ని అందించాలి. ఈ మూవీకి మీ సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు సాయిరాజేశ్ మాట్లాడుతూ ధూం ధాం సినిమా స్టోరీ నాకు తెలుసు. పాటలు విన్నాను. చేతన్ ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చేశారు. ఈ సినిమాకు సక్సెస్ ఇస్తుందని కోరుకుంటున్నా. అలాగే మంచి టీమ్‌అంతా కలిసి వర్క్‌చేసిన చిత్రమిది. గోపీ మోహన్ నా మిత్రులు. ఆయన నాకు కొన్నేళ్లుగా బ్యాక్ బోన్ లా ఉన్నారు. కొబ్బరిమట్ట సినిమా ఫైనాన్షియల్‌గా ఆగిపోయినప్పుడు సపోర్ట్ చేశారు. ఈ వేదిక నుంచి గోపీ మోహన్‌కి థ్యాంక్స్ చెబుతున్నా. హెబ్బా పటేల్ 2.ఓ అనిపించేలా ధూం ధాం సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.



# యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోటి కపడా'

హుషారు, సినిమాచూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్‌కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణు గోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. నవంబరు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈచిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకు ఈ సినిమాను సెలెక్ట్‌గా కొంత మందికి చూపించాం. అందులో స్టూడెంట్స్, ఫ్యామిలీస్, యూత్ అందరూ వున్నారు. అందరికి సినిమా బాగా నచ్చింది. మా సినిమా నచ్చి డిస్ట్రిబ్యూటర్స్ కూడా మంచి రేట్లు ఇచ్చి తీసుకున్నారు. ముందు నుంచి గుడ్ కంటెట్ ఈటీవీ సప్టోర్ట్ వుంటుంది. ఈ సినిమాతో అది మరో సారి ప్రూవ్ అయ్యింది. గుడ్ కంటెంట్‌తో రూపొందిన మా సినిమా అన్ని హక్కులు అమ్ముడుపోయాయి. ఈ మధ్య కాలంలో విడుదల ముందు ఓ చిన్న సినిమా అన్ని హక్కులు సేల్ అవ్వడం రికార్డే అని చెప్పాలి. ఈ నెల 21న ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం అందరికి మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇదొక సరికొత్త యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్. ఇదొక ఎమోషనల్ రైడ్, ఈచిత్రంలో ప్రతి సన్నివేశంలో ఓ ఎమోషన్ వుంటుంది. ఆడియన్స్ ఈ నెల 22న ఓ సరికొత్త కథను, కొత్త విజువల్స్‌ను, కొత్త మేకింగ్‌ను, కొత్త పాయింట్‌ను చూడబోతున్నారు. ముఖ్యంగా పతాక సన్నివేశాలు, సినిమాలో లాస్ట్ 20నిమిషాలు అందరి హృదయాలను హత్తుకుంటుంది. సినిమా చూసిన వెళ్లిన తరువాత కూడా ఆ పాత్రలు మిమ్ములను వెంటాడుతాయి అన్నారు.



# అమెరికా 'సెకండ్ లేడీ' తెలుగింటి ఆడపడుచు



## ఉపాధ్యక్షుడు కానున్న జెడి వాన్స్ 'ఆంధ్రా అల్లుడు'

### ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయభేరితో ఏపిలో ఆనందోత్సాహాలు

**వాషింగ్టన్, నవంబర్ 6:** అమెరికాకు 47వ అధ్యక్షుడిగా రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టనున్నారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ వ్యవహరించను న్నారు. అంటే ఆంధ్రా అల్లుడు అగ్రరాజ్యానికి ఉపాధ్యక్షుడు కానున్నారన్నమాట. ఆయన భార్య ఉష తెలుగమ్మాయి కావడం ఇందుకు నేపథ్యం. ఆమె అమెరికాకు సెకండ్ లేడీగా వ్యవహరించ బోతున్నారన్నమాట. ఒహాయో రాష్ట్ర సెనేటర్‌గా జెడీ వాన్స్‌ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ట్రంప్ ఎంపి చేసుకున్నప్పటి నుంచే ఉష పేరు మార్మోగింది. ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం వేళ ఆమె పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. తల్లి లక్ష్మి మాలిక్యులర్ బయాలజీ, బయో కెమిస్ట్రీరంగ నిపుణురాలు. ప్రస్తుతం ప్రొఫెసర్‌గా విధులు నిర్వరిస్తూనే శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో కీలకమైన అడ్మినిస్ట్రేటివ్ పదవిలో ఉన్నారు. తండ్రి రాధాకృష్ణ క్రిష్ చిలుకూరిగా అందరికీ పరిచయం. ఆయన ఏరో స్పేస్ ఇంజనీర్, యునైటెడ్ టెక్నాలజీస్ ఏరోస్పేస్ సిస్టమ్స్ ఏరోడైనమిక్స్ స్పెషలిస్ట్‌గా పనిచేశారు. ఆపై కాలిన్స్ ఏరోస్పేస్‌లో అసోసియేట్ డైరెక్టర్‌గానూ వ్యవహరించారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా చిలుకూరి పుట్టి పెరిగారు. యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీపొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. న్యాయ సంబంధమైన విభాగాల్లో సుదీర్ఘంగా పనిచేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ జాన్ రాబర్ట్స్, జస్టిస్ బ్రెట్ కెవానా వద్ద విధులు నిర్వర్తించారు. పటిష్టమైన విద్యా నేపథ్యమున్న ఆమె యేల్ విశ్వవిద్యాలయంలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గా, యేల్ లా జర్నల్‌కు ఎగ్జి క్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. నాలుగేళ్లపాటు అదే విశ్వవిద్యాలయంలో ఆమె అనేక కార్యక్రమాల్లోచురుగ్గా పాల్గొన్నారు. అనంతరం కేంబ్రిడ్జి యూనివర్సిటీకి గేట్స్ ఫెలోగా వెళ్లారు. అక్కడ ఆమె లెఫ్ట్ వింగ్, లిబ రల్ గ్రూప్స్‌తో కలిసి పనిచేశారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జెడివాన్స్ తొలి సారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరి నొకరు ఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జరగడం విశేషం. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. రాజకీయంగా ఆయనకు అనేక అంశాల్లో అండగా నిలబడ్డారు. ఒహాయో సెనేటర్‌గా పోటీచేస్తున్నసమయంలో ప్రచారంలో ఉష కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తన భర్త ప్రజాకర్షక విధానాలతో ముందుకెళుతున్నారని వచ్చిన విమర్శలను దీటుగా తిప్పికొట్టారు. తన కెరీర్‌లో అడుగడుగునా వెన్నుతట్టే తన అర్థాంగి తన మనసుకు తనకంటే లోతుగా చదవగలదని ఓ పాడ్‌కాస్ట్‌షోలో చెప్పుకొచ్చారు వాన్స్.



డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీకరచాలనం (ఫైల్)

# కంగ్రాట్స్ మై ఫ్రెండ్..

## డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపుగా ఖాయమైంది. ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోడీ శుభాకాంక్షలు తెలిపారు. కంగ్రాట్స్ మై ఫ్రెండ్ అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు తగ్గట్లుగా భారత్, యుఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసిపనిచేద్దాం. ప్రపంచశాంతి, సుస్థిరత్వం, శ్రేయస్సు కోసం పాటుపడదాం అని ఆ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే గతంలో పలు వేదికల్లో ఇద్దరు కలిసి దిగిన చిత్రాలను పంచుకున్నారు. ఇదిలా ఉంటే ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో విజయానికి అతి సమీపంలో ఉన్నారు. మరో మూడు ఎలక్టోరల్ ఓట్లు సాధిస్తే అధ్యక్షుడిగా ట్రంప్ విజయం ఖరారైనట్లే. ఈ సందర్భంగా ఆయన తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు నిర్వహించిన ప్రచారం అదిపెద్ద రాజకీయ ఉద్యమం. అమెరికా గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని మనం దక్కించుకున్నాం. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజతలు తెలియచేస్తున్నాను. ఇకపై ప్రతిక్షణం మీ కోసం, మీ కుటుంబం కోసం పోరాటం చేస్తాను అని అన్నారు.

# నిరుద్యోగులకు టోకరా

## ఇద్దరిని అరెస్టుచేసిన సిఐడి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** విదేశాల్లో మంచి వర్సిటీలలో ఉన్నత చదువులతో పాటు బడా కంపెనీల్లో ఉద్యోగాల పేరిట అమాయకుల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేసి, బిచాణా ఎత్తేసిన హైదరాబాద్‌కు చెందిన గోల్‌మాల్ కంపెనీకి చెందిన ఇద్దరు మోసగాళ్లను సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ శిఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. నగర శివార్లలోని బాచుపల్లికి చెందిన ఘంటా అనిల్ కుమార్, ఘంటా సునీల్ కుమార్, కొట్టు సాయి మనోజ్ శుభం, వంశీ, చీకటి నవ్యశ్రీ తదితరులు హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి విజయవాడ, ఢిల్లీలలో 'అబ్రాడ్ స్టడీ ప్లాన్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టన్సీ పేరిట కార్యాలయాలు ఏర్పాటు చేసి మాల్టా సహా పలు దేశాలలో మంచి వర్సిటీలలో చదువులతో పాటు బడా కంపెనీల్లో మంచి వేతనంతో కూడిన ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటకు చెందిన వంద మంది నుంచి ఐదు లక్షల రూపాయలు మొదలుకుని అంత కన్నా ఎక్కువగానే వసూలు చేసి వారిని నిండా ముంచారు. వీరిని నమ్మిన కరీంనగర్‌కు చెందిన కమలాకర్ ఎనిమిది లక్షల రూపాయలు చెల్లించి మోసపోయాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు మొదట స్థానిక పోలీసులు కేసు నమోదు చేయగా ఆ తరువాత దీనిని సిఐడికి బదలాయించారు. ఈ కేసులో నిందితులు ఎ3గా వున్న గంటా సునీల్ కుమార్, ఎ12గా వున్న చీకటి నవ్యశ్రీలను సిఐడి అధికారులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రూ.16 కోట్ల ఇంజక్షన్!

**కోల్‌కతా, నవంబరు 6:** అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సరైన సమయంలో చికిత్స అందించి వైద్యులు ప్రాణం పోశారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన దిన్‌ముమహ్మద్ అనే చిన్నారి గత కొద్దికాలంగా స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే అరుదైన జన్యువ్యాధితో బాధపడు తున్నాడు.

చిన్నారికి ఆరు నెలల వయస్సు ఉన్న ప్పుడే అతని చేతులు, కాళ్లు కదపలేకపోవడం తన తల్లి గమనించింది. తల ఎత్తడం, కూర్చో వడం కష్టంగా మారింది. దీంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించగా స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధి ఉన్నట్లు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలవుతుందని కోల్‌కతా వైద్యులు సూచించారు. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జోల్జెన్‌స్మా ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే వారి వద్ద అంత డబ్బు లేకపోవడంతో దాతలు, ప్రభుత్వ సాయంతో తాజాగా బాలుడికి ఆ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్లు కోల్‌కతా వైద్యులు తెలిపారు. ఎస్ఎంఎ.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ ఇదొక నరాల వ్యాధి. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. కండరాలు బలహీనంగా ఉండటం, శరీరంలోని ఏదో ఒక అవయవంలో కదలికలు లేకపోవడం దీని ప్రధానలక్షణం. చికిత్స తీసుకోకుంటే అనారోగ్యం తీవ్రమై మంచానికే పరిమితమవ్వాల్సి ఉంటుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా దక్కవు. అయితే ఈ వ్యాధికి చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది.

# దేశవ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు

## రైల్వే పెన్షనర్లకు గొప్ప వరం

### ప్రచార సామాగ్రిని విడుదల చేసిన పిఎఫ్ఎ వివేకానంద



డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచార సామాగ్రిని విడుదల చేస్తున్న తెలుగు రాష్ట్రాల రైల్వే పిఎఫ్ఎ వివేకానంద

**గుంతకల్లు రైల్వే,నవంబరు 6,ప్రభాతవార్త :** భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే,పెన్షన్,పెన్షనర్ల సంక్షేమ శాఖ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెన్షన్,పెన్షనర్లు వెల్ఫేర్) సహకారంతో తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో ఈ నెల 1 నుండి 30వ తేదీ వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 3.0ని నిర్వహిస్తున్నట్లు తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రధాన ఆర్థిక సలహా దారు యస్ వివేకానంద తెలిపారు. ఇందుకు సంబంధించి పించన్‌దారులకు అవగాహన కల్పించేందుకు నిమిత్తం దక్షిణ మధ్య రైల్వే రూపొందించిన సందేశాత్మక ప్రచార సామాగ్రిని పోస్టర్లు,బ్యానర్లను ఆయన తన సహచర అధికారులు పి కోటేశ్వర్‌రావు,డిసి దివాకర్‌లతో కలిసి బుధవారం విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యానర్లు,పోస్టర్లు పించన్‌దారుల సమాచారం కోసం బ్యాంకులు, పోస్టాఫీసులు, పెన్షనర్స్ అసోసియేషన్‌ల వద్ద ఇందుకు సంబంధించిన బ్యానర్లు,పోస్టర్లను ప్రదర్శిస్తున్నామన్నారు. పించనుదారులు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లను సక్రమంగా సమర్పించడానికి అనుకూలంగా కొంతమంది బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ సిబ్బందిని కేటాయించడం ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ల సమర్పణను ప్రోత్స హించడానికి బా ్యంకులు, పోస్టాఫీసులకు లేఖల ద్వారా సూచనలను పంపామని తెలిపారు. పెన్షనర్లు తమ పెన్షన్ పంపిణీ కార్యాలయాలకు పెన్షనర్లు వ్యక్తిగతంగా వెళ్లకుండానే లైవ్ సర్టిఫికేట్ ఆధార్, ఆధారిత బయోమెట్రిక్ ప్రమాణీకరణ ప్రక్రియ ద్వారా "ఫేస్ అథెంటిఫికేషన్" ద్వారా జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించ వచ్చన్నారు.

# సెనెట్‌లోకి తొలిసారి ట్రాన్స్‌జెండర్



**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓ ట్రాన్స్‌జెండర్ చరిత్ర సృష్టించారు. సెనేట్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. తొలిసారి అధికారికంగా సెనేట్‌లోకి అడుగుపెట్టనున్న ట్రాన్స్ జెండర్‌గా రికార్డులకెక్కారు. డెమోక్రటిక్ పార్టీ తరఫున డెలావర్ నుంచి సెనేట్‌కు పోటీ చేసిన సారా మెక్ బ్రైడ్ ఈ ఘనత సాధించారు. ఓటర్లు ఆమెకు పట్టం కట్టారు. మూడింట్ రెండొంతుల మంది ఓటర్లు ఆమెకే ఓటేశారు. ప్రత్యర్థి, రిపబ్లికన్ అభ్యర్థి జాన్ వాలెన్ 3పై ఆమె సునాయాస విజయాన్ని సాధించారు. సెనేటర్‌గా గెలిచిన తర్వాత సారా మెక్ బ్రైడ్ సోషల్ మీడియాలో స్పందించారు. పునరుత్పత్తి విషయంలో స్వేచ్ఛను పరిరక్షించేందుకు అమెరికా కట్టుబడి ఉంటుందనే విషయాన్ని డెలావర్ ఓటర్లు గట్టిగా చాటి చెప్పారు. అమెరికన్లుగా మనకందరికీ కావాల్సిన ప్రజాస్వామ్యం ఇదే అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను గెలిస్తే చైల్డ్‌కేర్‌కు సంబంధించిన ఖర్చులు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకుంటానని, ఉద్యోగస్తులకు పెయిడ్ ఫ్యామిలీ, మెడికల్ లీవ్ సౌకర్యం కల్పిస్తానని, హౌసింగ్, హెల్త్‌కేర్ విషయాల్లో మెరుగైన వసతులు కల్పిస్తానని సారా హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు పాటుపడతానని, సభలో వారి తరఫున గళం వినిపిస్తానని సారా మెక్ బ్రైడ్ తెలిపారు.

# ట్రంప్‌ను అభినందించని పుతిన్!

**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినట్లు ప్రకటించుకున్న డొనాల్డ్ ట్రంప్‌కు ప్రపంచ దేశాల అధినేతలందరి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ మాత్రం తమకు ట్రంప్‌ను అభినందించే ఆలోచనేమీ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఉక్రెయిన్‌తో వైఖరి విషయంలో రష్యా, యుఎస్ మధ్య సంబంధాలు చాలా క్షీణించి ఉన్నాయి. ఈ ఎన్నికల్లో తాను ఎన్నికైతే ఉక్రెయిన్‌లో పోరాటాన్ని 24 గంటల్లో ముగిస్తానని ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ గెలిస్తే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలను తగ్గించగలడు కానీ, అదే దేశం ఇప్పుడున్న పరిస్థితులకు మరింత ఆజ్యం కూడా పోయగలడు అని క్రెమ్లిన్ ప్రతినిధి ఒకరు అన్నారు. అయితే అమెరికా తమకు మిత్ర దేశమే అయిన ప్పటికీ ట్రంప్‌ను అభినందించాలనే విషయంలో పుతిన్ నిర్ణయం గురించి తనకు తెలియదని అతను తెలిపాడు. 2020 ఎన్నికల విజయంపై జో బైడెన్‌ను అభినందించిన చివరి నాయకులలో పుతిన్ ఒకరు, ఓటువేసిన ఆరు వారాల తర్వాత తన అభినందన సందేశాన్ని పంపారు.

# 'గడియారం' గుర్తుపై అజిత్ పవార్‌కు 'సుప్రీం' డెడ్‌లైన్

**ముంబయి, నవంబరు 6:** మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఇచ్చింది. ఎన్నికల్లో గడియారం గుర్తు వినియోగంపై క్లారిటీ ఇచ్చింది. అయితే ఈ వివాదం ఇంకా కోర్టు పరిశీలనలో ఉన్నట్లుగా 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. అజిత్ పవార్ వర్గానికి గడియారం గుర్తును ఎన్నికల కమిషన్ కేటాయించడాన్ని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపి, ఎస్పీ వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. గతంలో కోర్టుఇచ్చిన ఆదేశాలను అజిత్ పవార్ వర్గం ఉల్లంఘించిదని, వివాదంపై స్పష్టత ఇవ్వకుండా గడియారం గుర్తు వినియోగాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ వర్గానికి కొత్త ఎన్నికల గుర్తు కేటాయించాలని బుధవారం సుప్రీం కోర్టులో మళ్లీ వాదించింది. కాగా, న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇరు వర్గాల వాదనలు విన్నది.

అజిత్ పవార్ వర్గం తమ ఆదేశాలను పాటించలేదని బెంచ్ గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయన వర్గానికి డెడ్‌లైన్ విధించింది. గడియారం గుర్తు వివాదం ఇంకా సుప్రీంకోర్టు పరిశీలనలో ఉందంటూ 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. మరాఠీ, హిందీ, ఇంగ్లీష్ వార్తాపత్రికల్లో పబ్లిక్ నోటీసులు జారీ చేసి కోర్టుకు చూపించాలని పేర్కొంది. గడియారం గుర్తును అజిత్ పవార్ వర్గం వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను నవంబర్ 13కు వాయిదా వేసింది. అయితే నవంబరు 20న ఒకే దశలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

# ఎల్ఎంవి లైసెన్స్‌తో రవాణా వాహనాన్ని నడపొచ్చు

## స్పష్టం చేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 6:** లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీంకోర్టు ఓ కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవి లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వ్యాపారం చేసుకునే వ్యక్తులు, ఆటోలు, క్యాబ్‌లు నడిపే వారు ఎల్ఎంవి లైసెన్స్‌తో 7,500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియంటెల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ట బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవి లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టేసింది. మోటారు వాహనాల చట్టం కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7,500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహ నాలను నడపాలనుకునే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. ఇది డ్రైవర్ల జీవనోపాధికి సంబం ధించిన సమస్య కాబట్టి చట్టానికి సవరణలు తీసుకువచ్చి వారికి ఒక మార్గాన్ని చూపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ సవరణలు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లోఉన్నాయని అటార్నీజనరల్ ఆర్.వెంకట రమణి న్యాయస్థానానికి తెలియజేశారు. సరైన సమయంలో వాటిని నోటిపై చేస్తామన్నారు.

# మేనిఫెస్టో విడుదల చేసిన ఎన్సీపి

**ముంబయి, నవంబరు 6:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపి మేనిఫెస్టో విడుదల చేసింది. బారామతిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్‌ను అందచేస్తామని అజిత్ పవార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వ్యవసాయ సదుపాయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సునీల్ తట్కరే ముంబయిలో, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ గోండియాలో మేనిఫెస్టోను విడివిడిగా ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2.5 మిలియన్ల ఉద్యోగాల కల్పన, లడ్కీ బహిన్ పథకం నెలవారీ సాయం రూ.1,500 నుంచి రూ.2,100కు పెంపు, వరి రైతులకు హెక్టార్‌కు 25 వేల బోనస్, వృద్ధాప్య పింఛను రూ.1,500 నుంచి రూ.2,100కు పెంపు, షెట్కారీ సన్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.15,000, గ్రామీణ ప్రాంతాల్లో 45,000 'పనంద్' రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లకు రూ.15,000 నెలవారీ జీతం, సౌర, పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత, విద్యుత్తు బిల్లుల్లో 30 శాతం తగ్గింపు, 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం బిజెపి, శివసేన, ఎన్సీపిలతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ



అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపి, శివసేనలతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది.

# 370 అధికరణం పునరుద్ధరణపై జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో తీర్మానం ఆమోదం



**శ్రీనగర్, నవంబరు 6:** జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను పునరుద్ధరించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు జరపాలని కోరుతూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని బుధవారం ఆమోదించింది. విపక్ష బిజెపి సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళంమధ్య ఎలాంటిచర్చ లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి సురిందర్ కుమార్ చౌదరి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి చౌదరి మీడియాతో మాట్లాడుతూ, 2019లో జమ్మూకశ్మీర్ నుంచి ఊడలాక్కున్న ప్రత్యేక ప్రతిపత్తి గురించే తాము మాట్లాడు తున్నామని, బిజెపికి నార్కో టెస్ట్ జరిపితే వాళ్లు కూడా ఇదేమాట అంటారని ఆ పార్టీపై మండి పడ్డారు. జమ్మూకశ్మీర్‌లో బయట నుంచి వచ్చిన వారు ఆస్తులు కొనుగోలు చేస్తుండటంతో కేంద్ర పాలిత ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవు తున్నారని అన్నారు. బయట నుంచి వచ్చిన వారు ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. జమ్మూకశ్మీర్ ప్రజల భవిష్యత్తును పరిరక్షించేందుకు తాము ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని బిజెపి ప్రామిస్‌చేసింది. వాళ్లు రాముడి పేరు తెచ్చారు. వాళ్లకు మేము చెప్పదలచుకున్నది ఒకటే. ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి. జమ్మూకశ్మీర్‌కు స్పెషల్ స్టేటస్ కావాలి. లెఫ్టినెంట్ గవర్నర్ హయాంలో రాజౌరి, చినాబ్ వ్యాలీ, కథువా, సాంబలో ఉగ్రవాదాన్ని తుడిచి పెట్టారా? అని చౌదరి ప్రశ్నించారు. జమ్మూకాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను తొలగించడం ఏకపక్షమని జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం పేర్కొంది. జమ్మూకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృత, హక్కుల పరిరక్షణకు రాజ్యాంగ పరమైన హామీలను ప్రత్యేక ప్రతిపత్తి కల్పించింది. దీని ప్రాధాన్యతను మరోసారి లెజిస్లేటివ్ అసెంబ్లీ బలంగా చాటుతోంది.

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను ఏకపక్షంగా తొలగించడంపై ఆందోళన వ్యక్తంచేస్తోంది అని ఈతీర్మానం పేర్కొంది. కాగా, ఈ తీర్మానాన్ని బిజెపి విపక్ష నేత సునీల్ శర్మ సహా ఆ పార్టీ సభ్యులు వ్యతిరేకించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని సునీల్ శర్మ అన్నారు.

లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగంపై చర్చఅని తమకు చెప్పి సభలో ఈ తీర్మానం ప్రవేశ పెట్టడం ఏమిటని నిలదీశారు. విపక్ష సభ్యులు మాట్లాడటానికి ముందుకు రాకపోతే ఓటింగ్‌కు పెడతానని స్పీకర్ పేర్కొ నడం, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో మూజువాణి ఓటుకు స్పీకర్ ఆదేశించారు. 2019లో నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణను రద్దుచేసి, జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

7-11Pg6exHMNWJQE.qxd:7-11Pg6exHMNWJQE.qxd 01/01/01 8:44 AM Page 1



## తిరుమల సమాచారం



## మిశ్రమ పదార్థాల బయోగ్యాస్ అన్నప్రసాదాల తయారీకి వినియోగం ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండపై భక్తుల అవసరాలకు తగ్గట్లు వినియోగిస్తున్న అన్నప్రసాదాల తయారీకి అవసరమైన బయోగ్యాస్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం స్వతహాగా ఉత్పత్తి చేసుకోనుంది. ఇందుకోసం శేషాచలకొండల్లోని కాకులమానుతిప్ప వద్ద అవసరమైన బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి బుధవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భూమిపూజ చేశారు. ఇక్కడ 2.22ఎకరాల్లో బయోగ్యాస్ ప్లాంట్‌ను ఐఒసిఎల్ నిర్మించనుంది. 0.17ఎకరాల్లో కంపోస్టు నిల్వ కేంద్రాన్ని నిర్మించనున్నారు. రోజుకు 40టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ బయోగ్యాస్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంటు నిర్మాణాన్ని 12.85కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రూపొందించగా 7.05కోట్ల రూపాయలతో ఐఒసిఎల్, 5.80కోట్ల నిధులను టిటిడి సమకూర్చుతుంది. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, ఐఒసిఎల్ ఈడిఎస్‌హెచ్ బి.అనిల్‌కుమార్, సిజిఎంలు వైవి రమణరావు, ఎంఆర్‌వి బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సేవకులం!
### సామాన్యభక్తులకు మరింత సౌకర్యాల దిశగా కార్యాచరణ
### పలువురు బోర్డు సభ్యులు ప్రమాణం

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు..కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వచ్చే స్వామి



వారి భక్తులకు తాము సేవకులుగా పనిచేస్తామని ,వారికి మెరుగైన సౌకర్యాల కల్పనకు చూస్తామని టిటిడి నూతన దర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. ఛైర్మన్ బిఆర్ నాయుడు నాయకత్వంలో తామంతా సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సభ్యులుగా నియమితులైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, మల్లెల రాజశేఖర్‌గౌడ్, జాస్తి పూర్ణ సాంబశివరావు, ఎంఎస్ రాజు, నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగ, ఆనంద్‌సాయి, జానకీదేవి, డాక్టర్ ఆదిత్ దేశాయ్, నరేశ్‌కుమార్, శాంతారామ్, దర్శన్, తమ్మిశెట్టి,దేవాదాయశాఖ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. కుటుంబసభ్యులు, అనుచరులుతో కలసి ఏడుకొండల వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అభివృద్ధితోబాటు సామాన్య భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామి వారికి, భక్తులకు సేవచేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.



హుండీల కౌటింగ్‌లో పాల్గొన్న ఇఓ బాపిరెడ్డి, పక్కన డిప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి

## శివయ్య హుండీ రాబడి రూ.1.94కోట్లు, 607 కిలోల వెండి

**శ్రీకాళహస్తి నవంబరు 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని హుండీ రాబడి ఏ నెలకా నెల పెరుగుతోంది. ఆలయంలో బుధవారం కార్యనిర్వహాణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో చేపట్టిన హుండీల్లో కరెన్సి రూ.1కోటి 87లక్షల64 వేల 526లు వచ్చినట్లు వివరించారు.అలాగే చిల్లర నాణేములు రూ.6లక్షల 77వేల 55లు వచ్చినట్లు దేవస్థానం ప్రకటించింది.మొత్తం సొమ్ములు రూ.కోటి 94లక్షలు దాటింది. ఆలయ కార్యనిర్వహ ణాధికారిగా బాపిరెడ్డి బాధ్యతలు తీసుకున్న మూడో రోజూ హుండీలను లెక్కించారు. ఆదాయం గతం కన్నా రూ.20లక్షలు అధికంగా వచ్చింది. బాపిరెడ్డి పరిపాలనా ప్రస్థానం మొదట హుండీల్లో అధిక ఆదాయంతోనే ప్రారంభం అయ్యింది. ఇక హుండీల్లో భక్తులు రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్న వెండి నాగపడగల రూపంలో 607కిలోలు సమర్పించారు. ఇక ఆలయానికి ఇటీవల కాలంలో విదేశీ భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు.ఈ నేపథ్యంలో అమెరికాకు సంబంధించిన డాలర్లు 35 మలేషియాకు చెందిన కరెన్సి65 నోట్లు వచ్చాయి.కాగా నాణ్యాలుప్రత్యేకంగా లెక్కించారు.

**సంస్కరణలు సత్ఫలితాలు:**

శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా గెలిచిన వెంటనే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలను అలాగే ఆయన లోచనలకు తగ్గట్లు పరిపాలించుటకు 40రోజుల పాటు ఇక్కడ పని చేసిన తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అమలు చేసిన విధానాలు, పరిపాలనా ప్రక్షాళన, దళారులకు చెక్, పూజలు,సేవల్లో సంస్కరణలు రాహుకేతుదోష నివారణ పూజల్లో సంభావనలకు బ్రేక్, స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద తట్టల సంప్రదాయాలకు స్వస్తి చెప్పారు.అంతేకాక నిత్యం పరిపాలనా సంస్కరణలతో జవాబుదారి తనంతో శివయ్య ఆదాయాలు పెరిగాయి. ఆయన చేపట్టిన సంస్కరణలతో హుండీల్లో ఆదాయం ఒక్కసారిగా నెలకు రూ.20లక్షలు పెరిగింది. ఇక పార్కింగ్ వసూళ్లు మూడు రోజుల్లో రెండున్నర లక్షలు వచ్చింది. ఇక్కడ 40రోజుల్లో సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయని శివయ్య ఆదాయాలు గణనీయంగా పెరిగాయని చెప్పవచ్చు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశ దీపం ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి,నవంబరు 6 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపం ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం ఓ వైపు వర్షం కురుస్తున్నా స్థానిక ఆచారం, సంప్రదాయం మేరకు ఆకాశ దీపం ఆవిష్కరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తూ పూజలు జరిపారు. ఆలయానికి చెందిన సురేష్‌రెడ్డి బుధవారం ఆకాశ దీపాన్ని ఆధిరోహింపజేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ ఎస్ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సుబ్రమణ్యంలు పాల్గొనగా భక్తి శ్రద్ధలతో ఆకాశదీపాన్ని ఆవిష్కరింపజేసారు.



ఆకాశ దీపానికి పూజలు నిర్వహిస్తున్న అధికారులు

# పవిత్రతకు తొలిప్రాధాన్యం

### భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు
### శ్రీవాణిట్రస్ట్‌పై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
### టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల, నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందుభక్తుల విశ్వాసమైన తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడుకోవడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ప్రాధాన్యత ఉంటుందని నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు) స్పష్టం చేశారు. తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తామని అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు టిటిడి అధికారులు సమిష్ట కృషిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరిగితే చర్యలు తప్పవనఅ అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణపై విజిలెన్స్ నివేదికలు వస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి 54వ ఛైర్మన్‌గా ఆలయంలోని రంగనాయకుల మండపంలో బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, డిప్యూటీ ఇఒలు భాస్కర్, హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం శేషారెడ్డి, ఇతర విభాగాధిపతులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాప్రతినిదులతో మాట్లాడుతూ తిరుమలలో పలు రకాల సవాళ్ళను ఎదుర్కొనేందుకు ప్రస్తుత నూతన ధర్మకర్తలమండలి సిద్దమవుతుందన్నారు.

రానున్న రోజుల్లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, అభివృద్ధిపనులు, అధికారుల పనితీరు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ,అన్నప్రసాదాలు, విజిలెన్స్ వింగ్, వైద్య, విద్యవిభాగాల పనితీరు గురించి ఇఒ,అదనపు ఇఒ నుండి సమాచారం సేకరించారు. నిబద్దతతో పనిచేసి దేవుని చెంత భక్తులకు సేవాభావంతో సేవలందించాలన్నారు. రానున్న ధర్మకర్తల మండలి సమావేశంలో ఇంకా పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నామని ఛైర్మన్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఆయన గతంలో టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలు, నిధుల దుర్వి నియోగం, ఇంజనీరింగ్ పనులు అప్పగించడం, టెండర్లు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సోదాలు, హోటళ్ల పనితీరు. అన్నప్రసాదాలు, టిటిడి ఆస్తులు, ఆదాయ వనరులు పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## సెమీ కండక్టర్ల రంగానికి ప్రోత్సాహం: సీఎం చంద్రబాబు

**విజయవాడ నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రభుత్వం మొదటి సారి ప్రత్యేక విధానాన్ని అమలు చేయనున్నది. ఈ పాలసీకి సంబంధించిన ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసింది. 2024-29 మధ్య అమలులో ఉండేలా దీనిని రూపొందించారు.ఈ విషయాన్ని "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు వివరించారు.అమెరికా యూరప్ దేశాలకు సంబంధించిన పలు సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు గుజరాత్ కర్ణాట , మహారాష్ట్రల్లో ఏర్పాటయ్యాయి. ఆయా రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు కేంద్రంతోపాటు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. ఈ దృష్ట్యా చిప్‌లు సెమీకండక్టర్ల తయారీ రంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు డిస్క్రీట్ సెమీకండక్టర్లు, ఆప్టోఎలక్ట్రానిక్స్, సెన్సర్ల మార్కెట్ 2023 లో రూ.4458 లక్షల కోట్లు కాగా ఇది వచ్చే దశాబ్ద కాలంలో రూ.7822 లక్షల కోట్లకు విస్తరించే అవకాశం ఉంది. ఈ రంగంలో ఏటా 6.5 శాతం మేర అభివృద్ధి ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. సెమికాన్ ఇండియా పథకం కింద సెమీకండక్టర్ల తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రోత్సాహకాల కింద రూ.60 వేల కోట్లు అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం కింద సెమీకండక్టర్ ఫ్యాబ్ , డిస్‌ప్లే ఫ్యాబ్, కాంపౌండ్ ఫ్యాబ్/ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ అసెంబ్లీ , టెస్టింగ్ మార్కెటింగ్ అండ్ ప్యాకేజింగ్ రంగాల్లో పెట్టుబడులకు కేంద్రం అవకాశం కల్పించింది. అందుకు అనుగుణంగా ప్రోత్సాహకాలను ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన పతకం కింద తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాకర్చరింగ్ కార్పొరేషన్ సంస్థ చిప్‌లు ఇతర ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో చిప్‌ల తయారీలో అతి పెద్ద సంస్థగా పీఎస్ఎంసీ గుర్తింపు పొందింది. ఆ సంస్థ గుజరాత్‌లో రూ.9251.80 కోట్ల పెట్టుబడులు పెట్టింది.

## సిబిఐ నేతృత్వంలోని 'సిట్'వచ్చేస్తోంది!



### లడ్డూ కల్తీనెయ్యి ఘటనపై మళ్లీ దర్యాప్తు పునఃప్రారంభం
### ఎవరిమెడకు కల్తీపాపం చుట్టుకుంటుందో!?

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యివినియోగించారనే అభియోగాలను తేల్చడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో నియమితులైన సిబిఐ నేతృత్వంలోని సిట్ త్వరలోనే తిరుమలకు చేరుకోనుంది. ఈ సిట్ బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్‌లోని ఏజెన్సీ జాయింట్ డైరెక్టర్ ఎస్పీ వీరేష్‌ప్రభు , విశాఖపట్నంలోని సిబిఐ ఎస్పీ మురళీరంభ, పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖ డిఐజి గోపీనాథజెట్టీ నియమితులైన విషయం విదితమే. ఇంకా ఎఫ్ఎస్ఎస్ఎఐ నుండి ఇక అధికారి నియమితులు అయ్యారు. వీరంతా కలసి త్వరలోనే తిరుమలకు చేరుకుకొంటారని బుధవారం రాత్రి టిటిడికి అందిన సమాచారం. క్షేత్రస్థాయిలో విచారణ,దర్యాప్తుకు ఈ బృందం త్వరలో తిరుమలకు,తిరుపతికి చేరుకునే సూచనలు ఉన్నాయి. దేవుని లడ్డూప్రసాదాల కల్తీనెయ్యి వాడకంపై గత టిటిడి ధర్మకర్తలమండళ్ళు, గత అధికారుల పనితీరుపై పలురకాల ఆరోపణలు, విమర్శల నేపధ్యంలో సమగ్ర దర్యాప్తుకు సుప్రీంకోర్టు దర్మాసనం గతనెలలోనే"స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్"(సిట్)ను నియమించి దర్యాప్తు చేయాలని ఆదేశించింది.గత కొద్దిరోజులుగా సైలెంట్‌గా ఉన్న ఈ సిట్ బృందం అధికారులు త్వరలోనే తిరుమలకు చేరుకుని చేపట్టనున్న దర్యాప్తు కీలకంగా మారనుంది. అసలు దేవుని ప్రసాదం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కల్తీనెయ్యి వినియోగించారనేది ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ల్యాబ్‌లకు పంపి చేపట్టిన పరీక్షల్లో ఆధారాలతో తేల్చారు. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో విశ్వాసాలు సన్నగిల్లేలా చేశాయి. దీనిపై గత ఐదురోజుల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా లడ్డూలకు జంతువుల కొవ్వుకల్తీచేసిన నెయ్యి వాడారనేది వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఈ వివాదం దేశవ్యాప్తంగా పెద్దదుమారం రేపింది. సామాన్యభక్తుల నుండి ఎన్‌డిఎ కూటమిలోని అధికార పార్టీల ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రజాసంఘాలు చివరకు సినిమారంగప్రముఖులు తీవ్రస్థాయిలో ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైసిపి ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు గుప్పించారు. చివరకు శ్రీవారికి నైవేద్యాలకోసం వినియోగించిన నెయ్యిలోనూ, లడ్డూల తయారీ నెయ్యిలోనూ కల్తీజరిగిందనేది ప్రధాన ఆరోపణ, దీనిపై వాస్తవాలు నిగ్గుతేల్చేందుకు సిబిఐ నేతృత్వంలోని సిట్ బృందం బాధ్యతలు చేపట్టి , తిరుమల ఆలలయంలో గత ఐదేళ్ళలో జరిగిన కల్తీ నెయ్యి ఘటనలపై,కేసులపై విచారణ పునఃప్రారంభంచేయనుంది.

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటి నుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారనేది టిటిడి వర్గాల్లో ఇప్పుడు చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో కీలకంగా గత టిటిడి ధర్మకర్తలమం డలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేస్తారనేది సంచలనంగా మారింది. మరీ సిబిఐ ఆధ్వర్యంలోని సిట్ బృందం వీరందరికీ నోటీసులు ఇస్తే ఎంతవరకు విచారణకు హాజరై సహకరిస్తారనేది చూడాల్సిందే.



## వైఎస్సార్సీకి షాక్.. రఘురాజు బ్యాక్

**విజయనగరం, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలనం జరిగింది. రఘురాజుపై మండలి ఛైర్మన్ వేసిన అనర్హత వేటుని రాష్ట్ర హై కోర్టు రద్దు చేసింది. గతంలో రఘు రాజు తనపై మండలి ఛైర్మన్ వేసిన అనర్హత వేటుపై హై కోర్టును ఆశ్రయించారు.. ఈవేళ దానిపై విచారణ జరిగింది. దీనిపై న్యాయ స్థానం తీర్పు వెలువరించింది. కొద్ది గంటల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏం చేయాలో టీడీపీ ఓ నిర్ణయం తీసుకోకముందే వైసీపీ అభ్యర్థిని ప్రకటించేసింది. బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుని అధికారికంగా కూడా ప్రకటించారు. విశాఖలో బొత్సలాగానే శంబంగి కూడా ఎమ్మెల్సీ అవుతారని అందరూ అనుకున్నారు.ఆ తర్వాత జరిగిన పరిణామం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంఅయింది. రాష్ట్ర హైకోర్టు తీర్పుతో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.

## తెలంగాణ సిఎం సహాయనిధికి సహకార అపెక్స్ బ్యాంక్ పాలకవర్గం రూ.కోటి 51 లక్షల విరాళం అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** ముఖ్యమంత్రి సహాయనిధికి తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ పాలకవర్గం రూ.1,51,01,116 విరాళం అందజేసింది. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి చెక్‌ను పాలకవర్గం అందజేసింది. టిజిసిఏబీ ఛైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ ఛైర్మన్ కె.సత్తయ్య, డైరెక్టర్లు హాజరయ్యారు.

# అపార్ నమోదుకు అష్టకష్టాలు..

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒకే దేశం ఒకే విద్యావిధానం లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆటోమేటెట్ ఐడీ పర్మినెంట్ ఎకాడమిక్ అకౌంట్ రిజిష్టర్(అపార్) పేరుతో విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తుంది. జిల్లాలో అపార్ నమోదు కార్యక్రమం నత్తనడకన సాగుతుంది. ఇంత వరకు 50శాతం కూడా పూర్తి చేయలేకపోయారు. అపార్ నమోదులో భాగంగా ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకుంటున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. జిల్లాలోని 38 మండలాల్లో 3104పాఠశాలలో 3,20,179 మంది విద్యార్థులు ఉండగా మొత్తం లక్ష 90వేలకు పైగా విద్యార్థుల సంఖ్య జనరేట్ అవక ఇంకా లక్షా 30వేలకు పైగా విద్యార్థులు జనరేట్ కావాల్సి ఉన్నట్లు నివేదికలు ఉన్నాయి. ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థుల సంఖ్య కొంత మేర వేగంగా ఉన్నా మిగతా 6, 10 తరగతుల విద్యార్థుల సంఖ్య నత్తనడకన సాగుతుంది. వీరందరికి గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు మండల స్థాయి విద్యాశాఖ అధికారులకు 15నిబంధనలతో కూడిన మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈ మేరకు విద్యా సంస్థతో పాటు అధికారులు, సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థి వివరాలకు వారి ఆధార్ నమోదు సందర్భంలో సమర్పించిన వివరాల నడుమ తేడాలుండటంతో ఇబ్బంది తలెత్తుతుంది. విద్యార్థులు పాఠశాలలో చేరే సమయంలో రిజిష్టర్‌లో వివరాలు నమోదు చేస్తారు. దీనికి తోడు ప్రతి విద్యార్థి వివరాలు యు-డైస్‌ప్లస్ యాప్‌లో నమోదు చేశారు. అపార్ నమోదుకు ఆధార్‌లోని వివరాలు, పాఠశాలలోని రిజిస్ట్రేషన్‌లోని వివరాలు యు-డైస్ ప్లస్‌లోని వివరాలు ఒకేలా ఉండాలి. చాలా మంది వివరాలు తేడాలు ఉన్నాయి. తండ్రి పేరు, విద్యార్థి పేరు ఒక్కో విధంగా ఉంది. ఒక అక్షరం తేడా ఉన్నా ఆధార్‌లో సరిచేసుకోవాల్సి ఉంటుంది. అందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాల చుట్టు తిరగాల్సి వస్తుంది. రెండు మూడు పర్యాయాలు వెళ్తే తప్పా మార్చడం వీలవడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అలా మార్చిన తరువాత యు-డైస్ ప్లస్‌లో నమోదు ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. ఈ యాప్‌లో ఒక సారికి ఒక అక్షరం మాత్రమే మార్చడానికి అవకాశం ఉంది. ఎన్ని అక్షరాలు తేడా ఉంటే అన్ని సార్లు నమోదు చేయాలి. చాలా చోట్ల అంతర్జాలం సరిగ్గా పనిచేయడం లేదు. జిల్లాలో 3,20,211 మంది విద్యార్థులకు ఇంత వరకు 1.90లక్షలకు పైగా విద్యార్థులకు మాత్రమే పూర్తయింది. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను దూరంగా ఉంచాలని, ఇటువంటి పనులకు సిబ్బందిని నియమించాలని, ఇటీవల విద్యార్థులకు బోధించాల్సిన అమైల్యమైన సమయం వృధా అవుతుందని, ఇటువంటి పనులకు ఒక పాఠశాలకు ఒక గుమస్తాను నియమించాలని ఉపాధ్యాయ యూనియన్ నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థుల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేక ఐడీ నెంబరు కేటాయించి అపార్ కార్డులు జారీ చేస్తారు. విద్యార్థి ఒక చోట నుంచి మరో చోటకి బదిలీ అయినప్పుడు ఈ కార్డును నమోదు చేయగానే పూర్తి వివరాలు తెలుస్తాయి. ఎలాంటి దృవపత్రాలు సమర్పించకుండానే నేరుగా పై తరగతికి అప్‌డేట్ అయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. ఇప్పటి వరకు చాలా మంది ఒకే సంవత్సరంలో రెండేసి డిగ్రీలు చేసే వారు ఇక వీలుండదు. ఆధార్‌లో తప్పులను సవరించుకోవడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు జనన దృవీకరణ పత్రాల కోసం నానా అగచాట్లు పడుతున్నారు. గతంలో మంజూరు చేసిన దృవీకరణ పత్రాలు ఉన్నా అందులో తప్పులు కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రెవెన్యూ కార్యాలయాల ద్వారా జనన దృవీకరణ పత్రాలు పొందగా వాటిలో వివరాలు చేతి రాతతో ఉన్నందున ఆధార్ వివరాలు మార్పుకు అంగీకరించడం లేదు. అలాగే జనన దృవీకరణకు సంబంధించి పాఠశాల స్టడీ సర్టిఫికేట్‌పై గెజిటేడ్ అధికారి సంతకం ఉన్నా అంగీకరించడం లేదు. ఏడు ఎనిమిది సంవత్సరాల కింద ఆదార్ తీసుకున్న వారి వివరాల్లో పెద్ద ఎత్తున తప్పులు ఉన్నాయి. ప్రస్తుత అపార్ కార్డును ప్రాధాన్య అంశంగా పరిగణించాలని చెప్తున్నారు. దీంతో ఆధార్ కార్డులోని తప్పులను సరిచేసుకోవాల్సి ఉంది. ఇందుకోసం ఆధార్ కేంద్రాల చుట్టు తిరగాల్సి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. కొన్ని గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. కొన్ని చోట్ల ఆధార్ కేంద్రాలు సచివాలయాల్లో పెడుతున్నట్లు అధికారులు ప్రకటనలు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో అవి ఆచరణకు నోచుకోలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో వేరే గ్రామాలకుపట్టణాలకు వచ్చి ఆధార్ తప్పులను సరి చేసుకోవాల్సిన పరిస్థితి. చిన్న చిన్న మార్పులను మాత్రమే ఆధార్ కేంద్రాల్లో సరి చేస్తున్నారు. దీంతో గ్రామీణ విద్యార్థులు పడే అవస్థలు వర్ణణాతీతం.

## సామాన్యభక్తులతో కలసి తొలిరోజే అన్నప్రసాదం స్వీకరణ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొన్నిగంటల్లోనే బిఆర్‌నాయుడు కుటుంబంతో కలసి సామాన్య భక్తుల్లాగా అన్నప్రసాదాలు స్వీకరించారు. బుధవారం రాత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌కు కుటుంబసభ్యులతో కలసి సామాన్యభక్తుల్లాగే వచ్చారు. ఇక్కడ భక్తులతో కలసి సమానంగా అన్నప్రసాదాలు స్వీకరించారు. అక్కడ సిబ్బంది కూడా తమదైన రీతిలో సేవలందించారు. భక్తులు అన్నప్రసాదాల రుచి, నాణ్యత తెలిపారు.



7-11P□g7exHMNWJQE.qxd:7-11P□g7exHMNWJQE.qxd 01/01/01 9:03 AM Page 1



# సైబర్ నేరాల నివారణకు సమష్టిగా కృషి చేయాలి

## సైబరాసురుల కట్టడిలో పోలీసుల పనితీరు భేష్

### మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రపంచంలోని అన్ని దేశాలను కలవరపెడుతున్న సైబర్ నేరాల నివారణకు నిపుణులు కలిసికట్టుగా కృషి చేయాలని ఐటి, ప రిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే ఐదేళ్లలో సైబర్ నేరాలు ఇప్పుడున్నదానికంటే మరింత భారీగా పెరిగే ప్రమాదం వున్నందున ఇప్పటి నుంచే న ష్ట నివారణ చర్యలు చేబట్టాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల కట్టడి, బాధితులకు చేయూతనందించడంలో తెలంగాణ పోలీసుల పనితీరు భేషుగ్గా వుందని ఆ యన కితాబునిచ్చారు. నగరంలోని సోమాజిగూడలో గల ఓ హోటల్‌లో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైద రాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ 2024ను మంత్రి శ్రీధర్ బాబు బుధవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పలు రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు ఐటి కంపెనీలు, సైబర్ నిపుణులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రతిరోజు ఏడు వేల సైబర్ నేరాలు నమోదవుతున్నాయని, రాబోయే రోజుల్లో ఇది మరింత పెరగనుందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయని, వీటిని నివారించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌స్టంట్ లోన్, డిజిటల్ అ రెస్టు నేరాల గురించి అందరు అప్రమత్తంగా వుండాలని శ్రీధర్ బాబు కోరారు. సైబర్ భద్రత అనేది ప్రస్తుతం ఎంతో ముఖ్యమైన అంశంగా మారిందని ఆయన అన్నా రు. నేడు అన్ని రంగాలు డిజిటల్‌లో మారతున్నాయని, ఈ క్రమంలో సైబర్ భద్రత మరింత ముఖ్యమని ఆయన తెలిపారు. కృత్రిమ మేధస్సు అందుబాటులో వచ్చిన తరుణంలో సైబర్ నేరగాళ్లు టెక్నాలజిని వాడి రెచ్చిపోతున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుదల, నేరగాళ్లు వరుసగా నేరాలకు పాల్పడుతున్న క్రమంలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ 2024 జరగడం ఎంతో మంచి పరిణామమని ఆయన అ న్నారు. ఈ సమ్మిట్‌లో పలు రాష్ట్రాలకు చెందిన ఐటి కంపెనీల అధిపతులు, సైబర్ నేరాల నివారణలో అనుభవం వున్న పోలీసు అధికారులు, ఐటి రంగ నిపుణులు పాల్గొనడం ఎంతో ఆనందంగా వుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో నిపుణులంతా ఒక వేదికపై సైబర్ నేరాల నివారణ, నేరగాళ్ల కట్టడికి ఎలా వ్యూహా త్మకంగా వ్యవహరించాలనే దానిపై చర్చించి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఇక తెలంగాణ వరకు వస్తే రాష్ట్రంలో సైబర్ నేరాల నివారణకు పోలీ సులు చేబట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇవ్వడం సంతోషకరంగా వుందని తెలిపారు. సైబర్ నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని, బాధితులకు 35.8 కోట్ల రూపాయలను అందజేయడం మంచి పరిణామమని ఆయన తెలిపారు. ఒక్క సైబర్ నేరాలే కాకుండా ఇతర నేరాల నివారణలోనూ రాష్ట్ర పోలీసుల పనితీరు ఆ మోఘంగా వుందని ఆయన కితాబునిచ్చారు. సిటీ కొత్వాల్ హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ అయిన సి.వి ఆనంద్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అంద రు మరింత జాగ్రత్తగా వుండాలని కోరారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారినపడుతూ కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్న వారిలో ఎక్కువ మంది ఉన్నత విద్యావంతులేనని ఆయన తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని ఆ యన తెలిపారు. ఇదే సమయంలో ఆర్థిక నేరాలు 11 శాతం, మహిళలపై నేరాలు నాలుగు శాతం పెరగగా ఒక్క సైబర్ నేరాల పెరుగుదల మాత్రం ఎక్కువగా వుండడ ం ఆందోళన కలిగించే అంశమని ఆయన తెలిపారు. సైబర్ నేరాలలో ఎక్కువగా జాబ్ ఫ్రాడ్, డిజిటల్ నేరాలు ఎక్కువగా వున్నాయని, ఈ విషయంలో ప్రజలు అప్రమ త్తంగా వుండాలని ఆయన కోరారు. రాజస్తాన్, గుజరాత్‌లోని మారుమూల ప్రాంతాలలో 28 మంది కరుడుగట్టిన సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసేందుకు తాము నానా తంటాలు పడ్డామని, వీరిపై దేశ వ్యాప్తంగా 240 కేసులున్నాయని, ఇందులో తెలంగాణలో 28 వున్నాయని ఆనంద్ అన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సైబర్ బాధి తులకు 38.50 కోట్ల రూపాయలను తిరిగి చెల్లించామని ఆయన తెలిపారు. అంతకు ముందు సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై మంత్రి శ్రీధర్ బాబు రెండు వీడి యోలను విడుదల చేశారు. సైబర్ నేరగాళ్ల కార్యకలాపాలు ఎలావుంటాయి...? వీటిని ఎలా నివారించాలి అని అందులో వుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూకిటీ డిజి శిఖా గోయల్, మహారాష్ట్రకు చెం దిన అదనపు డిజి బ్రిజేష్ సింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ శేఖర్ రెడ్డి, నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్షిక సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ 2024 ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో సిటీ కొత్వాల్ ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ తదితరులు

# అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

## ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన టిజిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** కార్తీకపౌర్ణమి సందర్భంగా అరుణాచలేశ్వరుని గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులకు టీ ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. ఈ ప్యాకేజీలో కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామితో పాటు వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించే అవకాశాన్ని సైతం సంస్థ కల్పిస్తోంది. తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ నుంచి ఆరుణాచలానికి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ నెల 15న కార్తీక పౌర్ణమి కాగా, 13 నుంచి ఆయా ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయల్దేరతాయి. కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం తరువాత కార్తీక పౌర్ణమి పర్వదినం నాడు అరుణాచలానికి చేరుకుంటాయి. అరుణాచల గిరి ప్రదక్షిణ ప్యాకేజీని టీజీఎస్‌ఆర్టీసీబస్.ఇన్ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్లలో సంప్రదించవచ్చని టీజీఎస్‌ఆర్టీసీ బుధవారం వెల్లడించింది.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

# విద్యావేత్త విజయ్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

## ప్రజా సంఘాల జెఎసి డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సామాజిక బాధ్యత కలిగిన ప్రజాపక్ష విద్యా వేత్త ఆరేపల్లి విజయ్‌కుమార్‌పై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే బేషరతుగా ఎత్తివేయాలని, ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ పీపుల్స్ జెఎసి కన్వీనర్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, పివొడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు వి.సంధ్య, జెఎసి కో-కన్వీనర్లు అంబటి నాగయ్య, కన్నెగంటి రవి తదితరులు మాట్లా డుతూ నిర్మల్ జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడిగా విజయ్‌కుమార్ పనిచేస్తూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, జెఎసి ఛైర్మన్‌గా ప్రజా ఉద్యమాలకు సంఘీభావం తెలుపుతున్నందుకు విద్యాశాఖా ధికారులు ఈ నెల 2న విధుల నుంచి సస్పెండ్ చేయడం అన్యా యమని, వారు తీవ్రంగా ఖండించారు. ఆయనను అనుమతి లేకుండా నిర్మల్ నుంచి బయటకు వెళ్ళటానికి అనుమతి లేదంటూ పెట్టిన ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విస్సా కిరణ్‌కుమార్, బి.కోండల్‌రెడ్డి, కరుణాకర్ దేశాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ గురుకులంలో 12 మంది విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురైన సంఘటనలు కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీటిని గుర్తించిన గురుకుల సిబ్బంది హుటాహుటిన వారిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. కాగా రాష్ట్రంలోని భువనగిరి జిల్లా గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ప్రశాంత్ (13) అనే విద్యార్థి మరణించడం సంచలనం అయింది. అలాగే ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో అక్టోబరు 31వ తేదీ దీపావళి రోజున ఫుడ్ పాయిజన్ జరిగింది. మొదట 30 మంది విద్యార్థినులు తదుపరి మరో రెండు రోజుల్లో ఇంకో 30 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతలకు గురయ్యారు. స్థానిక ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించారు. అయితే వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. ఓ విద్యార్థినికి వెంటిలేటర్‌పై వైద్యం అందిస్తున్నారు.

# సూపర్ హ్యాట్రిక్ వరల్డ్‌రికార్డ్‌తో శ్రీచైతన్య మరో మైలురాయి

## 20 రాష్ట్రాల నుండి 10,000 మంది విద్యార్థులు

## 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠనం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** భారతదేశంలో ప్రముఖ విద్యాసంస్థలుగా పేరు ప్రఖ్యాతి పొందిన శ్రీచైతన్య విద్యాసంస్థలు మరో మైలురాయిని అధిగమించాయి. నవంబర్ 6న ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో 20 రాష్ట్రాల నుండి పదివేల మంది శ్రీచైతన్య విద్యార్థులు పాల్గొని 3 గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులు 3 నుంచి 10 సంవత్సరాలలోపు చిన్నారులే కావడం విశేషం. ఈ ఈవెంట్‌కు గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగా నిలిచి ప్రతిభ కనపరిచిన చిన్నారులకు అభినందనలు తెలియజేసి



ప్రశంశా పత్రాలు అందజేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ పథకాన్ని ప్రధానం చేశారు. ఈ సంరర్భంగా శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుత ఘట్టటమని చిన్నారుల ప్రతిభను కొనియాడారు. 2018లో, రెండున్నర నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల 100 మంంది విద్యార్థులు 100 దేశాల మ్యాప్‌లను పఠించి, భౌగోళిక అవగాహనలో సాధించిన అద్భుతమైన ఫీట్ గురించి, 2022లో, 601 మంది విద్యార్థులు 118 అంశాలను పఠించి, 10 రాష్ట్రాలలో పరమాణు చిహ్నాలతో కూడిన ఆవర్తన పట్టికను ప్రదర్శించిన విద్యార్థుల గురించి, 2023లో, 2,033 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 1 నుండి 100 వరకు గుణకార పట్టికలను పఠించిన నాటి ప్రపంచ రికార్డులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇది కేవలం 100 రోజుల్లో మా అధ్యాపకులు ఇచ్చిన అంకితభావంతో కూడిన శిక్షణకు నిదర్శనమని అన్నారు. ఈ ఏడాది సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ శ్రీచైతన్యయ విద్యార్థులు సాధించినందుకు మేము గర్వవపడుతున్నాము. ఇది మన విద్యా వ్యవస్థకు నూతన ఉత్సాహాన్ని, ప్రేరణను అందిస్తుందని ఈ సందర్బంగా తెలియజేసారు. 39 సంవత్సరాలకు పైగా జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలలో విజయాలను సొంతం చేసుకోవడంలో శ్రీచైతన్యయ స్కూల్ స్థాయి నుండే సమగ్ర శిక్షణ పద్ధతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు ఆధునిక వనరులు విద్యా రంగంలో ఎన్నో మైలురాళ్లలను అదిగమించేలా చేశాయన్నారు. అంతేకాకుండా ఒలింపియాడ్స్, అత్యుత్తమ శిక్షణ ఇస్తూ మెయిన్, అడ్వాన్స్ పరీ క్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్‌లను సాధించి తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొని జాతి గర్వించే విశ్వవిజేతలను అందిస్తోంది శ్రీచైతన్య అన్నారు. ఈ సూపర్‌హ్యాట్రిక్ వరల్డ్‌రికార్డ్ మా విద్యాసంస్థ ప్రతిభ, కృషికి గుర్తింపు అన్నారు.

# రాహుల్ కులంతో బిజెపికి ఏం పని?

## మతతత్వ రాజకీయాలు చేయడమే ఆ పార్టీ వైఖరి

## అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

## గాంధీభవన్‌లో 130 విన్నపాలు స్వీకరించిన మంత్రి



**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ కులంతో బిజెపికి ఏం పని కుల పత్రంలో బిజెపి రాహుల్ ఇంటికి వెళ్ళండని తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన ప్రజలు విన్నపాలు సమర్పించారు. కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించే అవకాశం ఉండటంతో ఆమె జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు ఫోన్ లు చేస్తూ ప్రజల సమస్యలను వివరిస్తూ వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని కొండ సురేఖ సదరు అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, అటవీ భూముల సమస్యలు, ఆరోగ్య సమస్యలు, భూ సమస్యలు, ఉద్యోగ, ఉపాధి సమస్యలపై వినతులు అధికంగా ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గతంలో మంత్రు లకు కూడా ముఖ్య మంత్రి వద్ద అపాయింట్ మెంట్ కూడా ఉండేది కాదు అన్నారు. ఇప్పుడు ప్రతి వ్యక్తికి ముఖ్యమంత్రి మంత్రులు అందు బాటులో ఉంటు న్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకు వెళ్ళాలని ఆమె కోరారు. నేను ఈరోజు కార్యకర్తల సమస్యలు పరిష్కరించడానికి వచ్చాను..పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌మంచి సంప్రదాయానికి నాంది పలికారు..ఇది కొనసాగాలి..ప్రపంచంలోనే ఎక్కడ లేదు అని ఆమె అన్నారు. ఇండియా లోనే కులవివక్ష ఉంది అని రాహుల్ గాంధీ అన్నారని ఆమె తెలిపారు.

కుల వివక్షని పోగొట్టడానికే కులగణన సర్వే చేస్తున్నామని సురేఖ అన్నారు. కులగణన తో దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా నిలబడుతుంది ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ కులంతో బీజేపీ కి ఎం పని అని ఆమె నిలదీశారు. సమాజంను విభజనచేయడమే బిజెపి తత్వం అని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ కులం తెలియాలంటే దేశం లో కుల గణన చెయ్యండికుల పత్రం తో బీజేపీ రాహుల్ గాంధీ ఇంటికి వెళ్ళండి అని సలహా ఇచ్చారు..అప్పుడు ఆయనే చెప్తాడు అని ఆమె అన్నారు. మతతత్వ రాజకీయాలు చేయడమే బీజేపీ పని కొన్నికులాలకు మాత్రమే న్యాయం చేయాలనే దృక్పథం వారిదని సమాజంలోని అన్ని కులాలను ఆర్థికంగా బలోపేతం చేసి కులరహిత సమాజం నిర్మించాలనే సిద్దాంతం కాంగ్రెస్‌దని ఆమె చెప్పారు.

మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో 130 విన్నపాలు స్వీకరించారు. వివిధ మంత్రులకు సంబంధించిన 63విన్నపాలను వారికి వెంటనే ఎండార్స్ చేశారు. 37 ఇతర అంశాలు 30 ఆరుగ్యారెంటీలకు సంబం ధించినవి వినతులు వచ్చాయి.

# రాహుల్‌ది ఏ కులం, ఏ మతం?

## రాజకీయ లబ్ధి కోసం కులగణన

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన రాజకీయ లబ్ధి కోసమే చేపడుతున్నాని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తాము కులగణనకు వ్యతిరేకం కాదన్నారు. కుల గణనపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా? అన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన 21 హామీలు నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు ఇస్తామని చెప్పిన మీరు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. న్యాయస్థానం పేరు చెప్పి బీసీ రిజర్వేషన్ పెంచకుండా తప్పించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని అన్నారు. 42 శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బిసిలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బిసి సామాజిక వర్గం మిమ్మల్ని క్షమించదన్నారు. మంత్రి పదవుల్లో ఎంతమంది బిసిలు మంత్రులుగా ఉన్నారు? ముఖ్యమంత్రి చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని, మైనార్టీ వర్గానికి నాలుగు శాతం ఇచ్చి, బిసి సామాజిక వర్గానికి అన్యాయం చేశారన్నారు. మైనార్టీలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేసే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అన్నారు. మైనార్టీకి ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల బిసి లకు అన్యాయం జరుగుతోందన్నారు. బిసిలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, మైనారిటీలపై ఉన్నా రిజర్వేషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

# విగ్రహాల విధ్వంసంతో ప్రభుత్వంపై కుట్రలు : కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్



**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** విగ్రహాల విధ్వంసంతో రాష్ట్రప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్ని స్తున్నాయి ఆయన ఆవేదన చెందారు. తెలంగాణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు..విగ్రహాల రక్షణ కు పోలీసులు చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంపై చర్చ జరగకుండా జరుగుతున్న కుట్ర ఇది అని ఆయనఅభివర్ణించారు.రాహుల్‌గాంధీ ది బ్రాహ్మణ కులం, హిందూ మతం అని బీజేపీ నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. అణగారిన వర్గాల లెక్కలు తీసి కులరహిత సమాజం నిర్మాణం కోసం ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి, విమర్శలు దేనికి చేయడం అని ఆయన నిలదీశారు.

# గురుకులాల మూసివేతకు రేవంత్ యత్నం


గురుకుల కొడింగ్ పాఠశాలను సందర్శించిన డా.ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, బిఆర్‌ఎస్ నాయకులు.

## దళిత, పేదవర్గాలకు ఉన్నతవిద్యను దూరం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమా?

## గురుకుల విద్యార్థులకు కొడింగ్ విద్య అందని ద్రాక్షే

## కేవలం ఆరుగురు ఉపాధ్యాయులతో 546 మందికి విద్యాబోధన ఎలా?

## బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**మొయినాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దళిత పేద వర్గాలకు విద్యను దూరం చేయడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారని, పేదవర్గాలకు విద్యను దూరం చేయడమే కాంగ్రెస్ లక్ష్యామా? అని బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు, బుధవారం ఆయన మొయినాబాద్ మండలంలోని గురు కుల కొడింగ్ పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు గత వారం రోజుల నుండి ధర్నాలు, నిరసనలు చేస్తూ తన వద్దకు వచ్చి గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఘోరాలు వివరించడంతో పాఠశాలను సందర్శించాన న్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, గురుకుల పాఠశాలలో చదివే నిరుపేదలకు, విద్యను దూ రం చేయాలని చూస్తున్నారని, బిఆర్‌ఎస్ పార్టీపై ఉన్న కోపంతో విద్యార్థులకు కనీస వసతులు దూరంచేస్తూ, గురుకులాల్లో విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు, బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఏ నాడు ఇలా జరగలేదన్నారు. గతంలో కేసిఆర్ ఇచ్చినటువంటి బడ్జెట్‌తో గురుకులాలను ఎంతో అద్భుతంగా నడిపించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంబంధిత అధికారులు ఏ ఒక్కరూ గురుకుల పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేవన్నారు. 546 మందికి కేవలం 6 మంది ఉపాధ్యాయులతో ఎలా భోదన చేస్తున్నారో ఈ ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. రాష్ట్రవాప్తంగా కొడింగ్ కోసం ఎంచుకోబడిన విద్యార్థులకు ఎయిర్ కండిషన్ క్లాసురుములో పెట్టాలి కాని కనీస వసతులు లేకుండా ఉన్నామన్నారు.


విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కన్నీటి గాథ ఒక్కసారి ప్రభుత్వ చూడాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అన్నంతరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు దేవమోల్ల అంజనేయులు, బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యాక్షుడు జేవంత్, మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ డప్పురాజు, మండల యువ నాయకులు, శాబాద్ ప్రవీణ్, పరమేష్, సునీల్, సంజీవ్, డేవిడ్, పుల్లగళ్ల సురేష్ తధితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసిలకే సీట్లు కేటాయించాలి

## కేటాయించని పార్టీలను బొంద పెడతాం: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే సీట్లు కేటాయించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు సీట్లు కేటాయించకుండా తీవ్రంగా అన్యాయం చేశాయని, అర్థబలం, అంగబలం ఉన్న అగ్రకులాల వారికే కేటాయించాయని ఆరోపించారు.

కనీసం ఎమ్మెల్సీ ఎన్నికల్లోనైనా బిసిలకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సి.రాజేందర్ అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. బిసిలు కూడా ఆర్థికంగా బలంగా ఉన్నారని, బిసి ఉపాధ్యా యులు, విద్యా ర్థుల నుంచి తీవ్రంగా వత్తిడి వస్తున్నదని, ప్రజా స్వామ్యంలో అన్ని కులా లకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలని, బిసిలను రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యం త్రాలుగా చూస్తు న్నాయే తప్పా, రాజకీయ ప్రాతి నిధ్యం కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయని, సీట్లు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. బిసిలకు ఏ రాజకీయ పార్టీ సీట్లు కేటాయిస్తే ఆ పార్టీ అభ్యర్థిని తాము గెలిపించుకుని తీరుతామని, సీట్లు కేటాయించని పార్టీలను బొందపెడతామని ఆయన హెచ్చరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినప్పటికి రాజకీయ పార్టీలు బిసిలకు రాజ్యాధికారంలో వాటా కల్పించలేదని, రాజకీయ, ఉద్యోగ రంగాలలో చాలా అన్యాయం జరిగిందన్నారు. చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ప్రత్యేకంగా కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను కేటాయించాలని, ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, నాయకులు అనంతయ్య, రాజ్‌కుమార్, బాలయ్య, రాందేవ్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కోర్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య

# రెండు రాష్ట్రాల నీటి వాటాలపై కాదు.. ఆపరేషన్ ప్రోటోకాల్‌పైనే సాక్షిని

## కెఆర్‌ఎంబి ముందు క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఎకె గోయల్


**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** పోలవరం నిర్మాణం పూర్తైయి గోదావరి జలాలు ఉపయోగించుకొంటే కృష్ణాడెల్టాలకు వచ్చే 80టిఎంసిల నీటిని నాగార్జునసాగర్ ఎగువన వినియోగించుకొనేందుకు ఉమ్మడి రాష్ట్రంలోనే నిర్ణయం జరగిందని కెఆర్‌ఎంబి ముందు క్రాస్ ఎగ్జామినేషన్‌లో అనిల్‌కుమార్ గోయల్ వాగ్మూలం ఇచ్చారు. బుధవారం కెఆర్‌ఎంబి ముందు ఆంధ్రప్రదేశ్ సాక్షిగా హాజరైన అనిల్‌కుమార్ గోయల్‌ను సీనియర్ అడ్వెకేట్ ఉమాపతి క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఎకెగోయల్ ఈ సందర్భంగా ఆయన సమాధానం ఇసూనత ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అనుసరించి కృష్ణా నదిజలాల వివాదాల ట్రిబ్యునల్ 1,కెడబ్ల్యుడిటి -2 మార్గనిర్ధేశాలను అనుసరించి సాక్షిగా డాక్యుమెంట్ దాఖలు చేశానని ఆయన తెలిపారు. విభజన చట్టంకు పూర్వం ఎప్పుడు కూడా బెసిన్‌వారిగా నీటి పంపకాలు జరగలేదని ఆయన తెలిపారు.

కెడబ్ల్యుడిటి-1కెడబ్ల్యుడిటి-2 కొన్ని ప్రాజెక్టులు రక్షించబడ్డాయని ఆయన తెలిపారు. కెడబ్ల్యుడిటి -1 అనుసరించి ఎన్‌బ్లాక్ అలాట్‌మెంట్ సుప్రీంకోర్టుచేసినపుడు తాను తిరస్కరించానని తెలిపారు. ప్రాజెక్టులవారిగా కేటాయింపుల్లో ఇరు రాష్ట్రాలకు ఆపరేషన్ ప్రోటోకాల్ ఆధారంగా నీటికేటాయింపులు ఉందని ఇప్పటికీ ఏమార్పులు జరగలేదని ఆయన తెలిపారు. 2015 ప్రాజెక్టువారిగా కాకుండా 50:50 నీటినిపంపిణీచేయాలని మాత్రమే తెలంగాణకోరుతున్నదని ఆయన తెలిపారు. నీటి కేటాయింపులు నా సాక్ష్యం కాదని ఆపరేషన్ ప్రోటోకాల్ మాత్రమే అని ఆయన తెలిపారు.

జూరాల నుంచి 342టిఎంసిల నికరజాలలు వస్తాయని 75శాతం డిపెండబెల్ వాటర్ శ్రీశైలం జలాశయం నుంచి ఇతర బేసిన్‌లకు వెళ్లుతాయని అది పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో చేసిన నిర్ణయంగా ఆయన క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఆంధ్రప్రదేశ్ తరుపున సాక్షిగా హాజరై తెలిపారు.

7-11pg10.qxd:7-11pg10.qxd 01/01/01 7:30 AM Page 1





## టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్ 20 నుండి కోహ్లీ ఔట్

**ఢిల్లీ:** ఐసీసీఐ టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్-20 నుండి స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ నిష్క్రమించాడు. ఇప్పటి వరకూ ఉన్న ర్యాంకింగ్స్‌లో తాజాగా విడుదల చేసిన జాబితాలో 8 స్థానాలకు దిగజారిన అతడు ప్రస్తుతం 22వ స్థానానికి పరిమితమయ్యాడు. ఇదే సమయంలో టాప్-10లోకి టీమిండియా మరో స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ దూసుకొచ్చాడు. గతంలో ఉన్నవాటి కంటే 5 స్థానాలు ఎగబాకి 6వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా 2 స్థానాలు దిగజారి 26వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ మాత్రం ఒక స్థానం కోల్పోయి 4వ పొజిషన్‌లో ఉన్నాడు. యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్ ఈ ర్యాంకింగ్స్‌లో 4 స్థానాలను మెరుగుపరచుకుని 16వ పొజిషన్‌కు చేరుకున్నాడు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ ప్లేయర్లు టాప్-10 పొజిషన్‌లో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం దిగజారి 5వ స్థానానికి పడిపోగా, రవీంద్ర జడేజా 2 స్థానాలు మెరుగుపరచుకుని 6వ స్థానంలోను, జస్‌ప్రీత్ బుమ్రా 3వ స్థానంలో కొనసాగుతున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ మాత్రం 7 స్థానాలు మెరుగుపరచుకుని 46వ స్థానానికి చేరుకున్నాడు.



ఆట

## వరల్డ్ టైటిల్ మన్‌దీప్ కైవసం

**ఢిల్లీ:** భారత్ ప్రొఫెషనల్ బాక్సర్ మన్‌దీప్ జాంగ్రా అంతర్జాతీయ బాక్సింగ్ వేదికపై అపూర్వ విజయం సాధించాడు. ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య (డబ్ల్యూయబీఎఫ్) సూపర్ ఫెదర్ వెయిట్‌లో మన్‌దీప్ ప్రపంచ ఛాంపియన్‌గా ఆవిర్భవించాడు. కేమన్ ఐలాండ్స్‌లో జరిగిన ఈ ఈవెంట్ టైటిల్ పోరులో బ్రిటన్ బాక్సర్ కొనొర్ మెకింటోష్‌ను మన్‌దీప్ కంగుతినిపించాడు. 31 ఏళ్ల ఈ హరియాణా స్టార్ పంచ్ పవర్ ముందు బ్రిటన్ ప్రత్యర్థి నిలువలేకపోయాడు. ఆరంభ రౌండ్ నుండి ప్రత్యర్థిపై ముష్టిఘాతాలు కురిపించిన భారత్ బాక్సర్ మొత్తం 10 రౌండ్ల పాటు మెకింటోష్‌కు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగాడు. రౌండ్ రౌండ్‌కు తన పంచ్‌కు పదును పెరిగిపోవడంతో ప్రత్యర్థికి ఎటూ పాలుపోలేదు. అమెచ్యూర్ సర్క్యూట్స్‌లో 12 సార్లు రింగ్‌లోకి దిగితే కేవలం ఒకే ఒక్కసారి ఓడిన మన్‌దీప్ 11 సార్లు ఘన విజయం సాధించాడు. కాగా 2014 గ్లాస్కో కామన్వెల్త్ క్రీడల్లో జాంగ్రా రజత పతకం గెలిచాడు. మాజీ ఒలింపిక్ రజత పతక విజేత రాయ్ జోన్స్ జూనియర్ మన్‌దీప్‌ను ఛాంపియన్‌గా మలిచాడు.

# గంభీర్ X రోహిత్

## కోచ్, కెప్టెన్ మధ్య వార్

## భిన్నాభిప్రాయాలతో ఓటమి పరంపర

### రెండుగా చీలిన టీమిండియా



**ఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కెప్టెన్ రోహిత్ శర్మకు మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇద్దరూ వేర్వేరే అభిప్రాయాలతో ముందుకు వెళ్లడంతో దాని ప్రభావం జట్టుపై తీవ్రంగా చూపుతోంది. ఫలితంగా టీమిం డి యాలోని ఆటగాళ్లు రెండు వర్గాలుగా చీలిపోయినట్లు చర్చ జరుగుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు ఈ విధమైన పరిణామాలు చోటు చేసుకోవడంతో దాని ప్రభావం జట్టుపై చూపే ఛాన్స్ ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కు చేరాలంటే భారత్ జట్టు ఆస్ట్రేలియాను తప్పని సరి పరిస్థితుల్లో 4 మ్యాచ్‌ల్లో ఓడించాల్సి ఉంటుంది. ఇందు కోసం టీమిండియా కోచ్, కెప్టెన్లు ఒకే మాటపై ఉండటం అత్యంత ముఖ్యం. బలమైన జట్టుగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాను, పైగా తన స్వదేశంలో జరిగే మ్యాచ్‌లోను టీమిండియా ఓడించడం అంత సులభం కాదు. ఆస్ట్రేలియాను ఓడించడం భారత్ జట్టుకు కఠిన పరీక్షేఅవుతుంది. ప్రతీ పరుగులోనూ, షాట్‌లోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే గంభీర్, రోహిత్‌ల మధ్య ఏర్పడిన మనస్పర్థలు జట్టును గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఘోర పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ఓటమి తర్వాత ఇప్పుడు భారత్ జట్టుపై అనేక ప్రశ్నలు తలెత్తు తున్నాయి. జట్టు ఎంపిక నుండి కోచ్, కెప్టెన్ల వ్యూహం వరకూ లోపాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పుడు ఈ ఓటమికి సంబంధిం చి ఓ నివేదికలో కొత్త వాదన వినిపిస్తోంది. దీని ప్రకారం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతం గంభీర్ మధ్య చెడినట్లు తెలుస్తోంది. వీరి అభిప్రాయాల్లో చాలా తేడా ఉంది. రోహిత్ శర్మ ఏదో భిన్నంగా ఆలోచిస్తాడు. గంభీర్ వేరే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు ప్లేయర్ల మధ్య చర్చ జరుగుతోంది. వాస్తవానికి గంభీర్ కోచ్ అయినప్పటి నుండి భారత్ జట్టు ఎన్నో ఘోర పరాజయాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత్ జట్టు పరాజయం పాలైంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌పై ఘోర పరాజయాన్ని చవిచూసింది. స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో తొలిసారిగా 3-0 తేడాతో టీమిండియా వైట్‌వాష్ అయింది. గంభీర్ కోచింగ్‌లో టీమిండియా ఎన్నో అవమానకరమైన పరాజయాలను ఎదుర్కోవాల్సిన వస్తోందనే అభిప్రాయం జట్టు సభ్యుల్లో సైతం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్ జట్టు ఆస్ట్రేలియాతో తదుపరి టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ సిరీస్‌కు ముందు తెరపైకి గంభీర్, రోహిత్‌ల మధ్య విభేధాలు బయటపడటం విశేషం. రోహిత్, గంభీర్ హోమ్ టెస్టు మ్యాచ్‌లకు వివిధ రకాల పిచ్‌లను కోరుకుంటున్నారు. గంభీర్ ర్యాంక్ టర్నర్ పిచ్ కావాలని అంటున్నాడు. ఇది కాకుండా జట్టు ఎంపిక విషయంలో కూడా భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. డిఫెన్సివ్‌గా ఆడాలని గంభీర్. అటాకింగ్ క్రికెట్ ఆడాలని రోహిత్ వేర్వేరు ఆలోచనలతో ఉన్నారు. రావడంతో దాని ప్రభావం జట్టుపై చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.



### మహిళల వన్డే ర్యాంకుల్లో..

## టాప్ 10లోకి హర్మన్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా ప్లేయర్లు అదరగొట్టారు. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ టాప్ 10లోకి దూసుకెళ్లింది. ఈ మేరకు ఐసీసీ మహిళల వన్డే ర్యాంకులను విడుదల చేసింది. భారత్ క్రికెటర్లతో పాటు, న్యూజిలాండ్ ప్లేయర్లు తమ స్థానాలు, పాయింట్లను మెరుగుపర్చుకున్నారు. టీమిండియా కెప్టెన్ హర్మన్ 654 పాయింట్లతో మూడు స్థానాలు ఎగబాకి పాయింట్ల పట్టికలో 9వ ర్యాంక్‌కు దూసుకెళ్లింది. న్యూజిలాండ్‌పై వన్డే శతకం బాదిన స్మృతి మంధాన ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం మంధాన 728 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. గతంలో పోలిస్తే 703 పాయింట్ల నుండి 728 పాయింట్కుఉ చేరింది. దీంతో టాప్-3 ర్యాంకుకు చేరువగా వచ్చింది. లారా వాల్వార్డ్ట్ 756 పాయింట్లు, నాట్ స్కివెర్ బ్రంట్ 760 పాయింట్లు, చమరి ఆటపట్టు 733 పాయింట్లుతో మూడు స్థానాల్లోన నిలిచారు. ఆల్ రౌండర్ దీప్తి శర్మ 538 పాయింట్లతో భారత్ తరపున టాప్-20లో నిలిచిన మూడో ప్లేయర్ కావడం విశేషం. ప్రస్తుతం ఆమె ఒక ర్యాంక్‌ను మెరుగు పర్చుకుని 19వ ప్లేస్‌లో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో దీప్తి శర్మ 2వ ర్యాంక్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం 703 పాయింట్లు సాధించినా ర్యాంక్ విషయంలో మాత్రం మార్పు లేదు. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ 770 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉంది. భారత్ యువ బౌలర్ ప్రియా మిశ్ర ఏకంగా 77 స్థానాలను మెరుగుపర్చుకోవడం విశేషం. ఫలితంగా మొదటి సారి టాప్-100 ర్యాంకుల్లోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 271 పాయింట్లతో 83వ స్థానాన్ని దక్కించుకుంది. రేణుకా సింగ్ 424 పాయింట్లతో నాలుగు స్థానాలకు ఎగబాకి 32వ ర్యాంకు చేరింది. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ ఒక్క ప్లేయరే భారత్ నుండి టాప్-10లో నిలిచింది. దీప్తి 378 పాయింట్లతో 4వ స్థానంలో కొనసాగుతోంది. ఈ విభాగంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ మరిజ్నె కాప్ 404 పాయింట్లతో మొదటి స్థానాంలో ఉంది. అలాగే ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్‌లో 25 పాయింట్లతో భారత్ 3వ స్థానంలో నిలిచింది. 21 పాయింట్ల నుండి 20 పాయింట్లకు పడిపోయిన న్యూజిలాండ్ 6వ స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ 28 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాయి.

## మలేసియాతో పోరుకు.. భారత్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

**ఢిల్లీ:** మలేషియా జట్టుతో హైదరాబాద్ వేదికగా జరిగే ఫిఫా ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ టోర్నమెంట్ కోసం అచల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) జట్టును ప్రకటించింది. 26 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 18వ తేదీన మలేషియాతో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. గత జనవరి నుండి మోకాలి గాయంతో బాధపడుతున్న డిఫెండర్ సందేశ్ జింగాన్ తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నాడు.

ఈ భారత్ ఫుట్‌బాల్ జట్టులో గోల్ కీపర్లుగా అమ్రీందర్ సింగ్, గురుప్రీత్ సింగ్ సంధు, విశాల్ కైత్, డిఫెండర్లుగా ఆకాశ్ సంగ్వాన్, అన్వర్ అలీ, ఆశిష్ రాయ్, చింగ్లెన్సనా సింగ్ కోన్షమ్, హ్మింగ్థన్మానియా రాల్టే, మెహతాబ్ సింగ్, రాహుల్ భేకే, రోషన్ సింగ్ నౌరెమ్, సందేశ్ జింగాన్, మిడ్‌ఫీల్డర్లుగా అనిరుధ్ థాపా, బ్రాండన్ ఫెర్నాండెజ్, జీక్సన్ సింగ్ తౌనోజామ్, జతిన్ ఎంఎస్, లాలెంగ్మానియా రాల్టే, లిస్టన్ కొలాకో, సురేష్ సింగ్ వాంగ్జామ్, విబిన్ మోహనన్‌న్, ఫార్వర్డ్‌లుగా ఎడ్మండ్ లాల్రిండికా, ఇర్ఫాన్ యాదవ్, ఫరూఖ్ చౌదరి, లాలియన్ జులా చాంగ్టే, మన్వీర్ సింగ్, విక్రమ్ పర్తాప్ సింగ్ ఉన్నారు.



## మహిళల గ్రాండ్‌లో హంపి ఓటమి

**ఢిల్లీ:** ఫిడే మహిళల గ్రాండ్ ప్రీ రెండో అంచె ఆ రో రౌండ్లో భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఓటమి పాలైంది. కజికిస్థాన్‌లోని షైంకెంట్‌లో జరిగిన ఈ రౌండ్‌లో తెల్ల పావులతో బరిలోకి దిగిన హంపిని గ్రీస్‌కు చెందిన స్టావ్‌రౌలా సోలకిడౌ 41వ ఎత్తులో ఓటమిపాల్చేసింది. మరో భారత్ జీఎం దివ్యాదేశ్‌ముఖ్ తన గేమ్‌ను డ్రా చేసుకుంది. ఈ పోటీల్లో ఓటమి లేకుండా దూసుకెళుతున్న రష్యా జీఎం అలెక్సాండ్రా గోరియాచ్కినా ఆరో రౌండ్లో జర్మనీకి చెందిన ఎలిజబెత్‌పై నెగ్గి మొత్తం 5 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతోంది.

## వాణిజ్యం


# స్టాక్ సూచీలకు అమెరికా ఎన్నికల జోష్

**ముంబై, నవంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం దాదాపు ఖరారైన వేళ, అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ 24,500 పాయింట్లకు కాస్త దూరంలో నిలిచింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులోనే రూ.8 లక్షల కోట్లు పెరిగి రూ.452 లక్షల కోట్లకు పెరిగింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ పైచేయి సాధించడంతో ముఖ్యంగా ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ఐటి సూచి దాదాపు 4శాతం మేర లాభపడింది. మరోవైపు ట్రంప్ వస్తే చైనాపై సుంకాల మోత మోగుతుందన్న కారణంలో హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. చివరికిసెన్సెక్స్ 901.50 పాయింట్లు పెరిగి 80,378.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 270.75 పాయింట్లు పెరిగి 24,484 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.30గా ఉంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## మార్కెట్‌కు స్కోడా 'కైలాక్'

**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశీయ విఫణిలో అత్యంత ప్రజాదరణ పొందిన చెక్ రిపబ్లిక్ కార్ల తయారీ సంస్థ స్కోడా మరో కాంపాక్ట్ ఎస్‌యువిని కైలాక్ పేరుతో లాంచ్ చేసింది. ప్రత్యేకంగా భారతీయ వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.7.89 లక్షలతో ప్రారంభమవుతుంది. ఈ కారు కోసం 2024 డిసెంబర్ 2 నుంచి బుకింగ్స్ స్వీకరించబడం ప్రారంభమవుతుంది. ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఇతర స్కోడా కార్ల కంటే కైలాక్ కొంత భిన్నంగా ఉండడం చూడవచ్చు. 17 ఇంచెస్ అల్లాయ్ వీల్స్ పొందిన ఈ ఎస్‌యువి డ్యూయల్ డిజిటల్ స్క్రీన్‌లు, పవర్డ్ సీట్, లెథెరెట్ అప్హోల్స్టరీ, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, యాంబియంట్ లైటింగ్, సిక్స్-స్పీకర్ కాంటన్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ పొందుతుంది. స్కోడా కైలాక్ 1.0 లీటర్ టిఎస్‌ఐ పెట్రోల్ ఇంజిన్ పొందుతుంది. ఇది 114 బిహెచ్‌పి పవర్,




178 ఎన్ఎం టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ మాన్యువల్, లేదా ఆటోమాటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్స్ పొందుతుంది. ఈ కొత్త కారు మార్కెట్లో హ్యుందాయ్ వెన్యూ, కియా సోనెట్, మహీంద్రా ఎక్స్‌యువి 3 ఎక్స్‌ఒ, మారుతి ఫ్రాంక్స్, బ్రెజ్జా, టయోటా టైసర్ వంటి వాటిని ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుంది.

## పసిడిపై యుఎస్ ఎన్నికల ఎఫెక్ట్

**ముంబై, నవంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోంది. ఈక్విటీ మార్కెట్ల నుంచి గోల్డ్, బాండ్స్, క్రిప్టో కరెన్సీల వరకు ఉంది. ప్రస్తుతం హోరాహోరీగా సాగుతున్న ఎన్నికల సమరంలో ట్రంప్ విజయానికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్న వేళ పసిడి ధరలు సైతం స్వల్ప పెరుగుదలను చూశాయి. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లు సైతం లాభాలతో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1000 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7365, ముంబైలో రూ.7365, ఢిల్లీలో రూ.7380, కోల్‌కత్తాలో రూ.7365, బెంగళూరులో రూ.7365, కేరళలో రూ.7365, వడోదరలో రూ.7370, అహ్మదాబాదులో రూ.7370, జైపూరులో రూ.7380, కోయంబత్తూరులో రూ.7365, మంగళూరులో రూ.7365, నాశిక్‌లో రూ.7368, మైసూరులో రూ.7365, అయోధ్యలో రూ.7380, బళ్లారిలో రూ.7365, గురుగ్రాములో రూ.7380, నోయిడాలో రూ.7380 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములతో పోల్చితే నేడు 1100 రూపాయల పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో పెరిగిన గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.8035, ముంబైలో రూ.8035, ఢిల్లీలో రూ.8050, కోల్‌కత్తాలో రూ.8035, బెంగళూరులో రూ.8035, కేరళలో రూ.8035, వడోదరలో రూ.8040, అహ్మదాబాదులో రూ.8040, జైపూరులో రూ.8050, కోయంబత్తూరులో రూ.8035, మంగళూరులో రూ.8035, నాశిక్ లో రూ.8038, మైసూరులో రూ.8035, అయోధ్యలో రూ.8050, బళ్లారిలో రూ.8035, గురుగ్రాములో రూ.8050, నోయిడాలో రూ.8050గా ఉన్నాయి. ఏపీతెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖలో గ్రాము ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.7365గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.8035 వద్ద కొనసాగింది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి బుధవారం రూ.1,05,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.



## లక్ష కోట్ల కంపెనీగా 'వారీ ఎనర్జీస్'

**ముంబై, నవంబరు 6:** సోలార్ ప్యానెళ్ల తయారీ సంస్థ 'వారీ ఎనర్జీస్' షేర్లు సరికొత్త గరిష్టాలకు చేరింది. గతవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన షేర్లు బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో దూసుకెళ్తున్నాయి. దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయిన వారంలోనే 49శాతం షేర్లు రాణించాయి. దీంతో లక్ష కోట్ల కంపెనీగా వారీ ఎనర్జీస్ అవతరించింది. వారీ ఎనర్జీస్ పబ్లిక్ఇష్యూ (ఐపిఒ) అక్టోబర్ 28న దాదాపు 70శాతం ప్రీమియంతో లిస్టయింది. కంపెనీ ఇష్యూ ధర రూ.1,503 కాగా, బిఎస్ఇలో 69.66శాతం ప్రీమియంతో రూ.2,550 వద్ద నమోదైంది. ఎన్ఎస్ఇలోనూ 66.33శాతం లాభంతో రూ.2500 వద్ద నమోదైంది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 67,866 కోట్లకు చేరింది. మార్కెట్ లిస్టింగ్ తర్వాత నుంచి ఏడు ట్రేడింగ్ సెషన్లలో కంపెనీ షేర్లు వరుసగా పుంజుకుంది. దీంతో ఇప్పటి వరకు వారీ ఎనర్జీ స్ షేర్లు




49.72శాతం లాభపడ్డాయి. బుధవారం మొత్తం 7.53 లక్షలషేర్లు చేతులు మారాయి. దీని విలువ రూ.271.59 కోట్లు. బిఎస్ఇలో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,03,779.62 కోట్లకు చేరింది.

## ట్రంప్ గెలుపు.. ఆన్‌సైట్ టెక్కీల పరిస్థితి ఏమిటి!

**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా ఎన్నికల ఫలితాల్లో ట్రంప్ ప్రభంజనం కొనసాగుతున్న వేళ.. భారతీయ ఐటీ పరిశ్రమ భవిష్యత్తు ఎలా ఉండనుందనే ప్రశ్నలు చాలా మందిలో ఉన్నాయి. దీనికి తోడు టెక్ జాబ్ కొట్టాలి అమెరికాలో గ్రీన్ కార్డ్ పట్టాలి అని ఆశల్లో ఉన్న భారతీయ ఐటీ నిపుణుల పరిస్థితిపై కూడా అనేక అనుమానాలు వినిపిస్తున్నాయి. ట్రంప్ గెలుపు దాదాపుగా ఫిక్స్ అయిన వేళ భారతీయ స్టాక్ మార్కెట్లలోని లిస్టెడ్ ఐటీ కంపెనీల షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఎగబడుతున్నారు. ట్రంప్ రాకతో అమెరికా ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకోవటం వల్ల చాలాకాలంగా మందగించిన ఐటీ పరిశ్రమ వ్యాపారం వేగంగా పెరుగుతుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఫలితాలపై మాట్లాడుతూ అమెరికాలో తిరిగి స్వర్ణయుగం తన పరిపాలనలో వస్తుందని చెప్పారు. మేక్ అమెరికా గ్రేట్ అగెయిన్ అంటూ నినదించారు. అయితే ట్రంప్ ఎన్నికతో భారతీయ ఐటీ సంస్థలు భారీ ప్రభావాన్ని చూడనున్నాయని విశ్లేషకులు ఇప్పటికే వెల్లడించారు. హెచ్1బి వీసా పాలసీల నుండి అవుట్‌సోర్సింగ్ నిబంధనల వరకు భారతీయ టెక్ దిగ్గజాలను ప్రభావితం చేసే అనేక నిర్ణయాలను రానున్న రోజుల్లో కనిపించనున్నాయి. ప్రతిభావంతులైన వర్కర్లు, భారతీయ ఐటీ సంస్థలపై ఊహించిన స్థాయిలో ప్రభావం కనిపించకపోవచ్చని కొందరుభావిస్తున్నారు. వాస్తవానికి ట్రంప్ అమెరికన్లకు స్థానిక ఉద్యోగాలను అందిస్తారని చాలా మంది భావిస్తున్నారు. ఇప్పుడు అందరి చూపు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, ఐటీ వంటి రంగాల్లో పనిచేయటానికి వచ్చే విదేశీ వ్యక్తులకు అందించే హెచ్1బి వీసాలపైనే ఉంది. ఐటీ దిగ్గజాలైన టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్ సంస్థలు తమ అమెరికన్ క్లయింట్ల అయితే దీనిపై ఇటీవలి కాలంలో అధ్యక్ష



అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు భారతీయ ఐటీ నిపుణులపై ప్రభావం గురించి ఆందోళనలను రేకెత్తించాయి. నిపుణులు దీనిపై ఏమంటున్నారనే విషయాన్ని పరిశీలిస్తే.. ట్రంప్ గెలిచిన తర్వాత కూడా హెచ్1 బీ వీసాల విషయంలో పెద్దగా ఎలాంటి మార్పులు చేయకపోవచ్చని భావిస్తున్నట్లు యూఎస్ ఆధారిత కొట్చెన్‌లో ఎల్ఎల్‌పీ తెలిపింది.

## సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ చైర్మన్‌గా ఇండిగో కో-ఫౌండర్

**ముంబై, నవంబరు 6:** ఇండిగో కో-ఫౌండర్ 'రాకేష్ గంగ్వాల్' అమెరికాలోని ప్రధాన విమానాశ్రయాల్లో ఒకటైన సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ చైర్మన్‌గా నియమితులయ్యారు. జులైలో బోర్డులో మెంబర్ షిప్‌గా చేసిన గంగ్వాల్, ఇటీవల 108 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలుచేశారు. కొత్త బోర్డుకమిటీ అధ్యక్షుల పేర్లతో పాటుగా గంగ్వాల్ స్వతంత్ర బోర్డు చైర్మన్‌గా వ్యవహరిస్తారని ప్రకటించింది. సౌత్‌వెస్ట్ ఎయిర్ లైన్స్ తిరిగి బలమైన ఆర్థిక పనితీరును మార్గనిర్దేశం చేసేందుకు ప్రెసిడెంట్, సిఇఒ బాబ్ జోర్డాన్ సహకారం కూడా ఉంటుందని గంగ్వాల్ పేర్కొన్నారు. సెప్టెంబరు 30, అక్టోబరు ప్రారంభంలో గంగ్వాల్ 3.6 మిలియన్ షేర్లను సౌత్‌వెస్ట్‌లో కొనుగోలు చేశారు. ఒక్కో షేరుకు 29 డాలర్ల నుంచి 30 డాలర్ల మధ్యలో ఉన్నాయి. మొత్తం పెట్టుబడి 108 మిలియన్ డాలర్లు. గంగ్వాల్ వరల్డ్‌స్పాన్ టెక్నాలజీస్‌కు చైర్మన్ అండ్ సిఇఒగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈయన ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి. 2022లో స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీని స్థాపించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14